Telugu classics : Popular Edition Series

వాల్మీకి చరిత్రము



Blank Page

I
G.V.Pol0177
H:8.7
W:5.6.

Telugu classics - Popular Edition Series

వాఙ్మయ చరిత్రము

రవ్వు నాధ నాయుడు

పరిష్కర్త
బి. రామరాజు



ప్రచురణ :

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనము - హైదరాబాదు—4

II

ప్రథమ ముద్రణ:

ప్రతులు 4000

వెల

రు. 1-00

ముద్రణ:

టియన్ ఆర్ ప్రెస్

హైదరాబాద్.

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు శ్రీ యం. ఆర్ అప్పారావుగారు చేసిన సూచన ననుసరించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, తెలుగుభాషలోని ప్రాచీన సాహిత్యము అందరికి అందుబాటులో నుండునట్లుగా ముద్రించి ప్రకటించవలెనని నిశ్చయించినది. తెలుగుభాషలోని పూర్వ గ్రంథ సముదాయము యీనాడు పాఠకునికి సక్రమముగా సరసమైన ధరకు లభ్యమగుటలేదు. ఈ లోటును తీర్చి ప్రాచీన గ్రంథ సంచయమును విడి విడిగా ప్రకటించుటకు సాహిత్య అకాడమీ, ఒక ప్రణాళికను సిద్ధము చేసినది. ఈ ప్రణాళిక ప్రకారము యీ కార్యక్రమము మూడు తరగతులుగా విభజించనైనది. మొదటిది ప్రాచీన ప్రబంధాల ప్రకటన, రెండవది మహాభారతము, భాగవతము, హరివంశము, భాస్కరరామాయణము, బసవ పురాణము, భోజ రాజీయములను సంగ్రహించి ప్రకటించుట; మూడవది భారత భాగవతాల నుండియు నాచన సోమన, కంకంటి పాపరాజు, కూచిమంచి తిమ్మకవి రచనలనుండియు భాగాలను ఏర్చికూర్చి ప్రకటించుట. మొదటి తరగతిలో 27 ప్రబంధాలను 27 సంపుటాలుగా, రెండవ తరగతిలోని గ్రంథములను 15 సంపుటాలుగా, మూడవ తరగతిలోని గ్రంథాలను 8 సంపుటాలుగా మొత్తం 50 సంపుటాలను ప్రకటించు కార్యక్రమము స్వీకరించవలెనని అకాడమీ తీర్మానించినది.

ఈ ప్రణాళిక ప్రకారము ప్రతి సంపుటము $\frac{1}{8}$ డెమ్మీసైజులో క్యాలికో బైండుతో 200 పేజీల గ్రంథముగా నుండవలెనని నిర్ణయించనైనది. ప్రతి గ్రంథములో గ్రంథకర్తనుగూర్చి, గ్రంథ ప్రాశస్త్యమునుగూర్చి వివరించు సుమారు 40 పేజీల పీఠికను చేర్చవలెనని నిశ్చయించనైనది. ప్రతి సంపుటము వెల ఒక రూపాయి మాత్రమే. ఈ విధముగా యీ సంపుటాలన్నిటిని సుమారు

5 సంవత్సరముల కాలములో ముద్రించి ప్రకటించవలెనని అకాడమీ కార్యవర్గము తీర్మానించినది.

మేము కోరినంతనే ఈ సంపుటము సిద్ధముచేయు భాధ్యతను స్వీకరించి, నిర్ణయించిన గడువులోపల ప్రాతప్రతిని కార్యాలయానికి అందజేసిన డాక్టర్ బి. రామరాజుగారికి అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

పైన పేర్కొనిన 50 సంపుటాల ప్రాతప్రతులను సిద్ధముచేసి ముద్రించుటకు అవసరమైన డబ్బును పూర్తిగా అకాడమీకి యిచ్చుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానము గావించి యిందులో కొంతడబ్బును విడుదలకూడ చేసినవి. ఇందుకు అకాడమీ పక్షాన కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు ధన్యవాదాలు. అనుకొనిన వ్యవధిలో సంపుటాలను సిద్ధముచేసి, ఆంధ్రపాఠక లోకానికి అందజేయుట జరుగగలదని విశ్వసించుచున్నాము.

హైదరాబాదు
1-1-1968

దేవులపల్లి రామానుజరావు.

V

విషయసూచిక

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతాస్తుతి	1
పూర్వకవి స్తుతి	2
కుకవి నిరాసనము	3
స్వప్న ప్రబోధము	4
బదరీవన వర్ణనము	7
నారదాగమనము	9
కథా ప్రారంభము	11
సప్తర్షుల ఆగమనము	17

ద్వితీయాశ్వాసము

సప్తర్షితీర్థ సందర్శనము	31
గ్రీష్మ వర్ణనము	47
బోయపల్లె వర్ణనము	51
కిరాతుడు ఋషులను బాధించుట	53
ఋషులు కిరాతునుగ్రహించుట	55
కిరాత కుటుంబ సంవాదము	56
శ్రీరామ మంత్రోపదేశము	57
కిరాతుని తపము	58
కిరాత తాపసిని యాతని కుటుంబము తపము నుండి మరల్చ యత్నించుట	59

తృతీయాశ్వాసము

ఇంద్ర వర్ణనము	69
రంభ ఇంద్రునికి ఊర్వశి గర్వము చెప్పుట	71
ఊర్వశి ఆగమనము	73

ఊర్వశి రంభనధిక్షేపించుట	74
సంగీత నాట్య విద్యా ప్రస్తావము	78
ఇంద్రు నియోగము	82
రంభోర్వసుల ప్రయాణము	84
సోమయాజుల వర్ణనము	85
రంభోర్వసుల వైభవము	86
సురాపగా వర్ణనము	87
సాయం వర్ణనము	90
సూర్యోదయ వర్ణనము	91
వసంత వర్ణనము	93
పుష్పావచయము	94
రంభోర్వసుల నాట్యము	97
వీణా వాదనము	99
రంభోర్వసుల తిరోగమనము	101
సప్తర్షుల పునరాగమనము	102
కిరాత తాపసి వాల్మీకి యగుట	104
శ్రీరామచంద్ర సాక్షాత్కారము	105
శ్రీరామచంద్రస్తుతి	107

సంపాదకీయము

దాక్షిణాత్య ఆంధ్రవాఙ్మయచరిత్రలో రఘునాథనాయకుడు స్వర్ణయుగం సృష్టించిన రసికప్రభువు. తంజావూరు పాలించిన నాయకరాజుల్లో రఘునాథుడు నాయకమణి. తాత పినచెవ్వప్పనాయకుడు (1550-1580) తండ్రి అచ్యుతప్పనాయకుల (1580-1600) తరువాత రఘునాథనాయకుడు (1600-1631) తంజావూరు నాయకరాజ్యం దుర్నిరీక్ష్యతేజంతో ఏలినాడు. మధుర తంజావూరు తెలుగునాయకరాజ్యాలు రెండుకూడ విజయనగరమహాసామ్రాజ్యానికి సామంతరాజ్యాలు. మధురలో తెలుగునాయకుల నిలిపినది శ్రీకృష్ణదేవరాయసార్వభౌములు. తంజావూరులో తెలుగునాయకులనిలిపినది ఆసార్వభౌముని సవతితమ్ముడు అచ్యుతదేవరాయలు. అచ్యుతదేవరాయల దేవేరి తిరుమలాంబ. ఆమె సోదరి మూర్తిమాంబ. మూర్తిమాంబను చేపట్టినది పినచెవ్వప్పనాయకుడు. ఈ వైవాహికసంబంధమే తంజావూరురాజ్యానికి పినచెవ్వప్పను ఏలిక చేసినది. అచ్యుతరాయలయెడ ఈదంపతులకున్న కృతజ్ఞతకు చిహ్నం తమ కుమారునికి అచ్యుతప్ప అని పేరు పెట్టుకోవటం. అచ్యుతప్పభార్య ఇంకొక మూర్తిమాంబ. వీరి సంతానమే దక్షిణాదిన ఆకాశమంత పందిరల్లి అమృతపు చెలిమెలు తోడి తెలుగుసంస్కృతి తెలుగు కవిత్వం నాట్యం సంగీతం అనే తీగలు ప్రాకించి పూలుపూయించి కమ్మని వాసనలు కలకాలం గుబాళింపజేసిన మన రఘునాథభూపాలుడు. సాహితీ సమరాంగణసార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలకు తంజావూరు రఘునాథభూపాలునికి పోలికలు చాలా ఉన్నాయి. కదనవిజయాలలో కవిపండితపోషణలో, సరససాహితీసృష్టిలో, సంగీతవిద్యాప్రావీణ్యంలో, దుష్టశిక్షణలో, శిష్టరక్షణలో, విశిష్టాద్వైతమతాభినివేశంలో ప్రశస్తమైన పరమతసహనంలో, గుడులు గోపురాలు కట్టించటంలో, మడులు

మాన్యాలు ఇవ్వటంలో శ్రీకృష్ణ దేవరాయలకు రఘునాథనాయకునికి సామ్యం మెండు. ఆ సమ్రాట్టు భువనవిజయం ఎంత వాసికెక్కిందో ఈ సామంతుని ఇందిరామందిరం అంత రాసిక్యం పండించుకున్నది. ఆ మహాసామ్రాజ్యానికి మహామంత్రి తిమ్మరుసు శ్రీరామరక్ష. ఈ సామంత మండలానికి మంత్రిమాణిక్యం సమస్తశాస్త్రపారంగతుడు గోవిందదీక్షితుడు కనుదెప్ప.

తాతగారైన చినచెవ్వప్పనాయకుడు వానప్రస్థాశ్రమంలో ఉండగా బహుశః 1580 ప్రాంతాల్లో రఘునాథనాయకుడు పుట్టినాడు. దినదిన ప్రవర్ధమానుడై చదువుసాములో ఆరితేరినాడు. భుజబలంతో బుద్ధివైభవంతో పితామహునికి పిన్ననాటనే ప్రీతిపాత్రుడైనాడు. తండ్రిగారితో పాటు రాజ్యభారం పంచుకున్నాడు. ఒకప్పుడు రాయసామ్రాజ్యం మీదికి గోలకొండ తళ్ళు వచ్చినవి. 1595 ప్రాంతాల్లో గోలకొండవారు పెనుగొండను ముట్టడించినారు. విజయనగరప్రభువు ఇమ్మడి వెంకటపతిరాయలు తంజావూరు అచ్యుతప్పను సాయం రమ్మన్నాడు. అచ్యుతప్ప కొడుకు కోరమీసం మగటిమి గుర్తించినవాడు కనుక పీరతాంబూలం ఇచ్చి సన్నైన్యంగా పంపించినాడు. కుమారరఘునాథుడు పెండ్లికి తరలిపోయినట్లు పెనుగొండ యుద్ధరంగానికి వెళ్ళినాడు. ఆతని ఖడ్గవిస్ఫులింగాల అగ్నిలో శత్రుసైన్యాలు శలభాలైనవి. విజయనగరప్రభువు ఇమ్మడి వెంకటపతిరాయలు కుమారరఘునాథునిపై ప్రశంసలూ బహుమానాలు కురిపించినాడు. రఘునాథుడు అంతటితో తిరిగి రాలేదు. రాయసామ్రాజ్యవిద్రోహులైన మురసనాడు నాయకులను ముప్పుతిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్ళు త్రాగించినాడు. రాయసామ్రాజ్యానికి మరొక విద్రోహి చెంజి కృష్ణప్పనాయకుడు. అతడిదివరకే రాయల కారాగృహంలో బద్ధుడై ఉన్నాడు. ఆతని అంతఃపురస్త్రీలు రఘునాథనాయకుని పతిభిక్ష కై ప్రార్థించినారు. వెంకటపతిరాయలు తనకిచ్చిన చనువును పురస్కరించుకొని రఘునాథనాయకుడు చెంజి కృష్ణప్పను విడిచిపెట్టువల

సిందిగా అభ్యర్థించినాడు. రాయలు రఘునాథుని కోర్కెను మన్నించి నాడు. బంధముక్తుడైన కృష్ణప్ప కృతజ్ఞతాసూచకంగా తన కూతురు లక్ష్మమ్మను రఘునాథనాయకునికిచ్చి పెండ్లి చేసినాడు. విజయలక్ష్మితో పాటు గృహలక్ష్మిని చేపట్టి వస్తున్న కొడుకును చూచి తండ్రి నిండు చంద్రుణ్ణి చూచిన సముద్రుడైనాడు. ఎదురేగి గొప్ప స్వాగతం ఏర్పాటు చేసినాడు.

అర్హులైన పుత్రులకు అవనీభారం అప్పగించి మునివృత్తిని స్వీకరించే పూర్వరాజన్యుల ఉత్తమాదర్శాన్ని పాటించి అచ్యుతప్పనాయకుడు సమస్తరాజ్యభారం చేతికి ఎదిగివచ్చిన కుమారునికి అప్పగించి తాను ఆముష్మికానికై పాటుపడసాగినాడు. తాతతండ్రులనాటి మహామంత్రి స్వామిభక్తుడు మహామేధావి గోవిందదీక్షితుల మంత్రిత్వమూ పెను గొండయుద్ధంలో రఘునాథుడు తాను రుళిపించిన కత్తిపెరుపులూ పదేండ్లదాకా శత్రువులెవ్వరూ తంజావురం వైపు కన్నెత్తి చూడకుండ చేసినవి. ఐతే 1611 లో మధుర ముద్దువీరప్పనాయకుడు తంజావురం మీదికి కయ్యానికి కాలుదువ్వినాడు. రఘునాథునికి రెండు చేతులు నాల్గు భుజాలైనవి. మధురను ముట్టడించి ముద్దువీరప్పను ఓడించి తన గండపెండారంలో ఆతని బొమ్మ చెక్కించుకున్నాడు.

అటుతరువాత కొలదికాలానికే రఘునాథనాయకుని భుజబలం బుద్ధివైభవం పరీక్షించే సంఘటనలు మరికొన్ని జరిగినవి. సింహళం లోని జాఫ్నాను (నేపాళం) పాలించే సంకలిరాకుమారుణ్ణి పోర్చుగీసు వారు రాజ్యభ్రష్టుణ్ణి చేసినారు. ఆతడు సకుటుంబంగా వచ్చి రఘునాథ నాయకుని శరణుజొచ్చినాడు. పోర్చుగీసువారికి చెంబివారికి మిత్రుడైన చోళగుడనే చోరనాయకుడు, భైరవోపాసకుడు దేవికోటను పాలిస్తూ మహాఘోరాలు చేస్తుండేవాడు. పరస్త్రీలను చెరపట్టటం, అమాయికులను క్రూరంగా హింసించటం వానికి వేడుకలు వినోదాలు. రఘునాథనాయకుడు అపారసైన్యంతో నౌకాబలంతో తరలిపోయి ముందుగా దేవికోటను

ముట్టడించి చోళుని బంధించి సాధితసముద్రాంతరద్వీపుడై నాడు. అటు తరువాత జాఫ్నామీదికి దండెత్తిపోయి పోర్చుగీజువారిని ఓడించి సంకిలి రాకుమారునికి పట్టాభిషేకంచేసి నేపాళభూపాలస్థాపనాచార్యుడై నాడు. ఇంతలో విజయనగరసామ్రాజ్యంలో గొప్ప అంతర్యుద్ధం ప్రారంభమైంది. 1614లో రెండవ వెంకటపతిరాయలు చనిపోతూ తన అన్న కుమారుడైన శ్రీరంగరాయలను రాజ్యాధిపతిగా నిర్ణయించినాడు. కాని వెంకటపతిరాయల మామగారైన గొబ్బూరి జగ్గరాజు ఆ నిర్ణయానికి విరుద్ధంగా బావుటా ఎత్తినాడు. శ్రీరంగరాయలను ఆతని కుటుంబాన్ని సంహరించినాడు. వెలుగోటి యాచమనాయని సాయంతో శ్రీరంగరాయల కొడుకు రామదేవరాయలు ఒక్కడు మాత్రం ఆ సంఘాతమరణంనుండి బ్రతికిబయటపడ్డాడు. సామ్రాజ్యంలోని సామంతులందరూ రెండుపక్షాలుగా చీలిపోయినారు. కొందరు జగ్గరాజు పక్షం మరికొందరు రామదేవరాయల పక్షం. వెలుగోటి యాచమనాయడు రఘునాథనాయకుని సాయం కోరినాడు. తంజాపురం మొదటినుండి కూడా రాయసామ్రాజ్యానికి విధేయమై కన్నాకుగా కలిసి వస్తున్నది. యాచమనాయడు రామదేవరాయలను తీసుకొని తంజాపురం చేరుకున్నాడు. క్రీ. శ. 1616లో జగ్గరాజు తనకు తోడుగా మాకరాజును చెంజినాయకులను వారివారి సేనలతో తరలించుకొని తంజాపురం మీదికి ఎత్తివచ్చినాడు. యాచమనాయకుడు రఘునాథనాయకుడు నంద్యాల కందనవోలు ప్రభువులంతాఏకమై జగ్గరాజు సైన్యాన్ని తోపూరువద్ద ఎదిరించినాడు. ఆ సంకులసమరంలో రఘునాథనాయకుడు వీరవిహారం చేసి విజయలక్ష్మిని వరించినాడు. రామదేవరాయలను విజయనగరసామ్రాజ్యాధిపతిగా పట్టాభిషేకం చేసి స్వామిభక్తి చాటుకొని కర్ణాటకరాజపూజనీయధౌరంధర్యుడైనాడు. ఈవిధంగా తననుకాని తన ఏలికలైన రాయసామ్రాజ్యాధిపతులను కాని కన్నెత్తి ఎదిరించేవారు లేకుండా చేసినతరువాత కావేరిలో కత్తిని కడిగి కలం అందుకున్నాడు రఘునాథనాయకుడు.

రఘునాథనాయకునికి చిన్నప్పటినుండే సంగీతం సాహిత్యం నాట్యం మొదలైన లలితకళల్లో అభినివేశం ఎక్కువ. తంజావూరు ఆనాడు సమస్తకళలకు కేంద్రం. కవులు పండితులు గాయకులు నట్టువలు శిల్పులు భరతశాస్త్రపారీణులు మొదలైనవారందరికీ తంజావూరు ప్రాపకం కల్పించింది. రఘునాథుని ఆస్థానం కళామతల్లికి విహార భూమిగా మారింది. ప్రధానమంత్రి గోవిందదీక్షితుడు గొప్ప రాజకీయ దురంధరుడేకాక పదవాక్యప్రమాణపారావారపారీణుడు, అద్వైతవిద్యాచార్యుడు, షడ్దర్శనీపారగుడు, అనేకక్రతుయాజి. ఆయన సంగీతసుధానిధి, సాహిత్యసుధ, సుందరకాండవ్యాఖ్య, మొదలైన పెక్కు కృతులు రచించిన మహామనీషి ఆయన పెద్దకొడుకు యజ్ఞనారాయణదీక్షితుడు రఘునాథనాయకుని శిష్యుడై సాహిత్యరత్నాకరం, అలంకారరత్నాకరం, రఘునాథభూపవిజయం, రఘునాథవిలాసాది గ్రంథాలు రచించినాడు. గోవిందదీక్షితులవారి రెండవకొడుకు వెంకటమఖి సాహిత్యసామ్రాజ్య, వార్తికాభరణ, చతుర్దండిప్రకాశికాదికర్త. రత్నఖేట శ్రీనివాసుల తనయుడు రాజచూడామణిదీక్షితుడు కావ్యదర్పణం, తంత్రశిఖామణి, శంకరాభ్యుదయం, కమలినీకలహంసికా, రుక్మిణీకల్యాణం, ఆనందరాఘవం, భారతచంపూ, కంసవధ, వృత్తరత్నావళీ, రత్నఖేటవిజయం, చిత్రమంజరీ, రామకథా, మంజుభాషిణీ, యుద్ధకాండచంపూ, శృంగారసర్వస్వం, అలంకారచూడామణి మొదలైన పెక్కుకృతులు నిర్మించినాడు. కృష్ణాధ్వరి, నైషధపారిజాతం, కౌముదీకందర్పనాటకం, తాళచింతామణి, శృంగారసంజీవనీ, రఘునాథభూపాలీయాదులు రఘునాథునికే అంకిత మిచ్చినాడు. ఆ రసికప్రభువు ప్రియురాలు మధురవాణి సంస్కృతాంధ్రభాషాకవయిత్రి, సంగీత నాట్యశాస్త్ర పారంగతురాలు, నైషధం, కుమారసంభవం, మొదలైన మౌలికకృతులతోపాటు రఘునాథనాయకుని తెలుగుకృతిని రామాయణసారతిలకం అనే పేరుతో సంస్కృతీకరించినది. రఘునాథనాయకుని భార్యల్లో ఒకరైన రామభద్రాంబ అష్టభాషాకవయిత్రి, సంగీతకళాకుశల. ఆమె తన భర్తగారి చరిత్రను రఘు

నాథాభ్యుదయం అనే పేరుతో గొప్ప చారిత్రకకావ్యం వ్రాసినది. ఆమె వైదుష్యాన్ని ఆమె గురువు చెంగల్వ కాళకవి తన రాజగోపాలవిలాసంలో చాలా గొప్పగా పొగడినాడు. ఇంకా చంద్రరేఖ,కృష్ణాబి,రంగాజమొదలైన విదుషీమణులుకూడ రఘునాథుని ఆస్థానంలోనివారే. ఈ ముగ్గురు విదుషీమణులు రఘునాథనాయకుని కుమారుడు విజయరాఘవ నాయకుని ఆసానికి అలంకారాలైనారు. దాక్షిణాత్య ఆంధ్రసాహిత్యాకాశంలో చుక్కల్లో చంద్రునివంటివాడు చేమకూర వెంకటరాజు. రఘునాథనాయకునికి కూర్చువాడై మంత్రియై ఆస్థానకవియై తాను రచించిన సారంగధరచరిత్ర, విజయవిలాసం కావ్యాలను ఆ ప్రభువుకే అంకితం చేసి తెలుగుభాష మనిసంతకాలం అతని కీర్తిచంద్రికలు దశదిశలా వ్యాపించేటట్లు చేసినాడు. ఇంకా కవిచౌడప్ప, ప్రసిద్ధ పదకర్త క్షేత్రయ్య కూడా రఘునాథనాయకుని మన్నన లందుకున్నవారే.

ఇందరు కవిపండితులు కళాకారుల మధ్య రఘునాథనాయకుడు భువనమోహనంగా వెలిగేవాడు. అతని సంగీతసాహిత్యానాట్యవైదుష్యం చాలా గొప్పది. సంగీతసుధ అనే సంగీతశాస్త్రగ్రంథం వ్రాయటమేకాక జయంతసేనమనే క్రొత్తరాగాన్ని రామానందమనే క్రొత్తతాళాన్ని తన పేరుతో రఘునాథమేళ 'అనే మేళాంతరాన్ని సృష్టించిన ప్రతిభాశాలి ఆతడు. సంస్కృతంలో భారతకథాసంగ్రహం రామాయణకథాసారం వ్రాసినాడు. రఘునాథనాయకునికి సంస్కృతంకంటె తెలుగుమీదనే ఎక్కువ మక్కువ. తెలుగులో ఆతడు చాలా కృతులు రచించినాడు. చిన్నప్పుడే అశువుగా పారిజాతాపహరణప్రబంధం చెప్పి తండ్రిగారైన అచ్యుతప్పనాయకునిచే స్వర్ణాభిషేకగౌరవం పొందినాడు. తండ్రిగారి ప్రశస్తిని అచ్యుతాభ్యుదయమనే ద్విపదకావ్యంగా తీర్చిదిద్దినాడు. తెలుగులో అభ్యుదయకావ్యాలకు ఇదే శ్రీకారం చుట్టిందని పెద్దల నిర్ణయం. ఇంకా గజేంద్రమోక్షం, రుక్మిణీకృష్ణవివాహం అనే యక్షగానాలు, జానకీపరిణయం అనే చాటుకావ్యం కూడ వ్రాసినాడు. ఐతే దురదృష్టవశాత్తు

ఈ కృతులేవీ ఈనాడు లభించటం లేదు. ఆతని కృతుల్లో ఈనాడు మనకు దక్కినవి మూడే. అందులో మొదటిది నలచరిత్ర ఎనిమిదాశ్వాసాల ద్విపదకావ్యం. 1928-29 ప్రాంతాల్లో చెలికాని లచ్చారావుగారి ఆంధ్రభాషోల్లాసిని అనే సారస్వత మాసపత్రికలో అచ్చైనదట. రెండవది రామాయణం. ఇదికూడా మనకు సమగ్రంగా దక్కలేదు బాలకాండలో మొదటి మూడాశ్వాసాలు నాలుగో ఆశ్వాసంలో 26 పద్యాలుగల గ్రంథం కాకినాడ ఆంధ్రసాహిత్యపరిషత్తువారు 1937లో ప్రచురించినారు. మధురవాణి సంస్కృతీకరించిన రామాయణసారతిలకానికి ఈతెలుగురామాయణం మాతృక కావని పెద్దల అభిప్రాయం. మూడవది ప్రస్తుతం మీ చేతుల్లో ఉన్న వాల్మీకి చరిత్ర. 1928లో శృంగారగ్రంథమాలలో ప్రచురితమైన శృంగారసావిత్రి కూడ రఘునాథభూపాలవిరచితమని గంటి సూర్యనారాయణశాస్త్రిగారి అభిప్రాయం. నేలటూరివారు నిడుదవోలువారు ఇది రఘునాథనాయకునిది కాదేమో అని శంకించినారు.

రఘునాథనాయకుడు గొప్ప శ్రీరామభక్తుడు. రామనేతు శ్రీరంగ విజయరాఘవపుర కుంభకోణాది దివ్యస్థలప్రతిష్ఠాపిత రామభద్ర సర్వజన సంభావితు డాతడు. మన కీనాడు లభిస్తున్న ఆతని మూడు కృతులుకూడ శ్రీరామచంద్రప్రభువుకే అంకితమైనవి. తానొక రామాయణం వ్రాయటమే కాక శ్రీమద్రామాయణం రచించిన ఆదికవి వాల్మీకిచరిత్రం కూడ తెలుగువారికి అందించినా డారామభక్తుడు. ఆతని రామభక్తి అంత దొడ్డది. ఒక మహాకవి చరిత్రను ఇతివృత్తంగా తీసికొని తెలుగులో కావ్యం వ్రాసిన కీర్తి మొదటిసారిగా రఘునాథభూపాలునికే దక్కింది.

పూర్వం మనదేశం పాలకులు చాలామంది ఆడితప్పనివారే. అటువంటివారిలో రఘుథనాయకుడు ఒకడు. కవిత్వం ఎట్లుండవలెనో రఘునాథనాయకుడు తన కృతుల్లో ఈవిధంగా చెప్పినాడు.

పలుక గవలె నవరసములు
గులుకం బద్యములు చెవులకున్ హృద్యముగా
కళుకక యటుగాకున్నం
బలుకక యుండుటయె మేలు బహుమానముగన్.

(రామా. 1_16)

సందర్భము నవరసని
ష్యంది యగుచు గవుల చెవుల జవులు దవుల నిం
పొందిన దగుగా కూరక
యందదుకులు గూర్చు కవిత యందంబగునే.

(రామా. 1_17)

మాటికి రసపరిపాటికి
మేటికవులు మెచ్చి మేలుమేలన గూర్తుం
దేటగ రామాయణకథ
మాటలపొందికలు గుమగుమ బిసాళింపన్.

(రామా. 1_18)

చెప్పవలె గప్పురంబులు
కుప్పలుగా బోసినట్లు కుంకుమ పైపై
గుప్పినక్రియ విరిపొట్లము
విప్పినగతి ఘుమ్మనం గవిత్వము సభలన్.

(వాల్మీకి. 1_15)

చెవులకు జవులై చల్లగ
గవులకు దవులై సమస్తకావ్యకళాబం
ధువులై రససింధువులై
యవురా యన గవిత లవని నలర గవలదా.

(వాల్మీకి. 1_16)

రఘునాథనాయకుడు కవిత్వం ఎట్లుండవలెనని చెప్పినాడో తాను గూడ అట్లాగే వ్రాసిన దిట్ట.

ఈ వాల్మీకిచరిత్రకు ఆధారం సంస్కృత ధర్మఖండమట. అందు లోని చిన్నకథను తీసికొని రఘునాథనాయకుడు వలసిన వర్ణనలతో కల్ప

నలతో పెంచి మూడాశ్వాసాలు ప్రబంధంగా దిద్దితీర్చినాడు. ఇందులోని కథ సంగ్రహంగా ఇది.

ఒకనాడు నారదుడు శౌనకాదిఋషు లున్న బదరీవనానికి వస్తాడు. వారు విష్ణుకథలు వినిపించవలసిందిగా నారదుణ్ణి కోరుతారు. నారదుడు ఆపని తన సఖుడైన పర్వతుని కప్పగించి తాను వైకుంఠానికి పోతాడు. పర్వతుడు శౌనకాదులకు ఈ విధంగా కథ వినిపిస్తాడు.

ఒకప్పుడు సప్తర్షులు శ్వేతద్వీపంలో శ్రీమహావిష్ణువును సేవించుకొని ద్వీపాలు పర్వతాలు కడచి తామ్రపర్ణి చేరుకుంటారు. అక్కడ గజతీర్థం చూసి సేతువుకు పోతారు. ధనుష్కోటిలో స్నానంచేసి రామలింగేశ్వరుని సేవించి మధురకు వస్తారు. అక్కడ సోమసుందరుని దర్శించి క్రమంగా శ్రీరంగం, తంజావూరు, మన్నారుగుడి, కుంభకోణం, శ్రీముష్ణం, చిదంబరం, తిరుపతి, శ్రీశైలం, సేవిస్తారు. వింధ్య దాటి వారాణసికి పోవలెనని సంకల్పించుకుంటారు. ఇంతలోగా గ్రీష్మం వస్తుంది. ఆ గ్రీష్మంలోనే ప్రయాణం సాగించి తమసాతీరానికి వస్తారు అక్కడ మధ్యాటవిలో బోయపల్లె ప్రాంతంలో ఒక కిరాతుడు వారిని అడ్డగించి నానాహింసలు పెడుతాడు. ఋషులు ఆ కిరాతుని కరుణించి తత్త్వబోధ చేసి మనుసార్వభౌమమైన రామమంత్రం ప్రతిలోమంగా ఉపదేశించి హిమవన్నగానికై వారి దారినవారు పోతారు.

కిరాతునిలో గొప్ప పరివర్తనం కలుగుతుంది. అతడు మహా దీక్షగా మంత్రం జపించి తపస్సు చేస్తుంటాడు. తపస్సునుండి మరల్చటానికి ఆతని ఆలుబిడ్డలు చుట్టపక్కాలు చాలా ప్రయత్నం చేసి విఫలులౌతారు. ఆతని తపస్సు భంగం చేయటానికి ఇంద్రుడు రంభోర్వసులను పంపిస్తాడు. వారుకూడా విఫలమనోరథలై తిరిగిపోతారు. కిరాతుని తపస్సు అభంగధ్యాననిష్ఠతో సాగుతుంది. ఆతని మీద పుట్టలు చెట్లు పెరిగిపోతవి. ఆ చుట్టుప్రక్కలా ఒక గొప్ప ఋష్యాశ్రమ వాతావరణం

ఏర్పడుతుంది. ఇంతలోగా హిమవన్నగం చూచి సప్తర్షులు తిరిగి తమసాతీరానికి వస్తారు. పూర్వం కిరాతుడు తమను హింసించినచోట గొప్ప మార్పును చూస్తారు. ఈ మార్పు ఏమిటా అని వారులోలో చిన్తుండగా ఆకాశవాణి అక్కడనే ఉన్న వల్మీకంలో తపస్సు చేస్తు న్నట్లు వినిపిస్తుంది. బుషులరాకను గుర్తించిన తాపసి వల్మీకం చించు కొని బయటికి వచ్చి ఆ మునులను సేవిస్తాడు. మునులు రామనామ ప్రభావాన్ని కొనియాడి వెళ్ళిపోతారు. వల్మీకంలోనుండి వచ్చినవాడు కనుక ఆ కిరాత తాపసి వాల్మీకి ఔతాడు. ఆతని తపస్సుకు చిత్త శుద్ధికి మెచ్చి రామభద్రుడు ప్రత్యక్షమై తన చరిత్రం రచింపవలసిందిగా ఆదేశిస్తాడు. వాల్మీకి మహర్షి జగన్మంగళప్రదమైన రామాయణాన్ని రచిస్తాడు. ఇది పర్వతుడు శౌనకాదులకు చెప్పిన కథ. వాల్మీకిచేత తన చరిత్ర వ్రాయించుకున్న శ్రీరామచంద్రుడే రఘునాథనాయకుని స్వప్నంలో సాక్షాత్కరించి ఆదికవి చరిత్రకూడ వ్రాయించినాడు. రామ భద్రుని ఆజ్ఞను పాలించిన రఘునాథనాయకుడు ధన్యుడు. ఆతని కృతిని కాపాడుకొన్న తెలుగువాళ్ళు ధన్యులు.

వాల్మీకిచరిత్ర మౌలికంగా చాలా చిన్నది. అందులో వివిధ క్షేత్రవర్ణనం, ఋతువర్ణనం, స్వదేశ వర్ణనం, ఆటవికవర్ణనం, రంభో ర్వసుల స్పర్ధ లాధారంగా సంగీతనాట్యకళల వర్ణనం, తపోవనవర్ణనం, శ్రీరామచంద్రవర్ణనం మొదలైనవి యథోచితంగా చేర్చి రఘునాథ నాయకుడు తన కవితాపాటవాన్ని గాంధర్వనాట్యకళాకౌశలాన్ని ప్రద ర్శించినాడు.

చేమకూర వెంకటరాజు రఘునాథభూపాలునిగూర్చి తన విజయ విలాసంలో

రసికమాత్రుండె యంతఃపురప్రదీన
సారసారస్వతాధారచారికా ళు

కవనకృతముఖకకళాకలనహృష్ట
బుధజనాస్థాని రఘునాథభూమిజాని.

(1-27)

మాటలనేర్పులా సరసమార్గములా కొలువుండు రీతులా
పాటలగంధులా కళలభాగ్యములా బహుదానలీలలా
నాటకశాలలా యొకటనన్వల దెన్నిటఁజూడ నన్నిటన్
మేటియుఁ గీర్తిలోలుఁడుఁజుమీ రఘునాథనృపాలుఁ డిమ్మహిన్

(1-28)

తా రసపుష్టిమైఁ బ్రతిపదంబున జాతియు వార్తయున్ జమ
త్కారము నర్థగౌరవముఁ గల్గు ననేకకృతుల్ ప్రసన్నగం
భీరగతిన్ రచించి మహి మించినచో నిఁక శక్తు లెవ్వర
య్యా రఘునాథభూపరసికాగ్రణికిన్ జెవి సోఁక జెప్పఁగన్.

(1-31)

అని కొనియాడిన మాటలు పరమసత్యం. రసపోషణంలో, కథాకథనంలో, ధారాశుద్ధిలో, జాతి వార్తా చమత్కారకల్పనలో, అర్థ గౌరవంలో, వర్ణనావైదగ్ధ్యంలో శబ్దాలంకారఘటనంలో, అచ్చ తెనుగు మాటల కూర్పులో, శాస్త్రచర్చలో, స్వభావపరిశీలనంలో రఘునాథ నాయకునిది అందెవేసిన చేయి. వాల్మీకిచరిత్రమంతటా ఉన్న పై గుణాల లక్ష్యాలను ఉదహరించడం పిష్టపేషణమే ఔతుంది.

ఎండకాలపు పగళ్ళను వర్ణిస్తూ

బడి చనుదెంచు చాయ ధరఁ బాంథుల తాపము తీర నక్కడ
క్కడఁ దరుజాలమూలములఁ గ్రమ్మచు నిల్వఁగ దాని గ్రుచ్చుకో
వడిఁ గరపాళి యెత్తి దినవల్లభుఁ డల్లన సాఁగె నాఁగ న
య్యెడ నతిదీర్ఘభావము వహించె నహంబు లహో మహోగ్రతన్.

(II-3)

(II-74)

(II-122)

క. సతు లెవ్వరు సుతు లెవ్వరు [illegible]
హితు లెవ్వా రెటివఱది [illegible]
జతగూడిన కోష్ఠంబుల [illegible]
గతి నించుక [illegible]
(II-147)

మొదలైన పద్యాలు ఆతని ప్రసన్న శైలికి ధారాశుద్ధికి ఉదాహరణలు.

రంభోర్వశులు ఇంద్రుని ఆదేశం ప్రకారంగా వాల్మీకి తపో భంగం చేయటానికి [illegible] స్వర్గభోగా [illegible] వర్ణనం కావచ్చు ఇది.

[illegible]
క్కుడు తమిఁ బాయలేమి వడిఁ గూడగ రండిక వాజపేయ[illegible]
క్కడి షయనంబు వచ్చె మనకర్మము లీగతి నుండ నేటికిన్
జడి నెడు పౌండరీకులని సారెకుఁ బల్కుచు నెండ కల్కుచున్.
(III-83)

క. [illegible]
[illegible]జెలు మాటికిని గాళ్ళఁ బెనఁగొనఁ గడుపుల్
గుంజెలు వెట్టఁగ వేలుపు
లంజెలఁ గూడంగఁ జని [illegible]
(III-84)

సీ. రత్నకంబళ మతిరాత్రులు [illegible]
సర్వతోముఖ [illegible]
తాళవృంతంబు మాపాలిది [illegible]
జగడంబు లాడక చనుఁడు కడకు

కప్పురంపు బెబ్బె మీ కట్టడ యేఱుగరా
సత్రయాజుల కీంత చలముగాదె
ముత్యాలచౌకట్లమూట మా మోపాట
తెలియదే వాజపేయులకు నెప్పుడు

గీ. నాడె క్రతువులు రామార్పణముగఁ జేయ
కునికి పీపాటు వాటిల్లె మనల కనుచు
పొరిదిఁ జనుదెంచు యజ్వలఁ జూచి నవ్వి
యవ్విబుధకామినులు వారి నవిచి యచట.

(III-35)

పై పద్యాల వెనువెంట ఉన్న పద్యాలలో (III - 87, 88) రఘునాథనాయకుడు వర్ణించిన సామగ్రి తంజావూరు నట్టువల లోగిళ్ళ వైభవం మనకు కనులకు కట్టిస్తుంది. రంభోర్వసుల సంగీతనాట్యపు పోటీలు రఘునాథరాయలకు ఆ కళల్లో ఉన్న పాండిత్యాన్ని నాటి రూపా జీవల పాటవాన్ని పట్టిస్తవి.

కావ్యప్రారంభంలో రఘునాథరాయలు ఆంజనేయుణ్ణి ఇట్లా వర్ణించినాడు.

ఉ. ఎక్కడ రామకీర్తన మొకించుకయే వినవైన వేడ్కఁ దా
నక్కడ నిల్చి రంజిలి కృతాంజలియై ప్రమదాశ్రుపూరముల్
పిక్కటిలంగ మైఁ బులకబృందము జాదుకొనంగఁ బాడుచున్
జొక్కుచు నాడు నయ్యనిలసూను ప్రభానతభానుఁ గొల్చెదన్.

(I-3)

ఈ పద్యం

"యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్"

అనే ప్రాచీన శ్లోకానికి అనువాదం.

రఘునాథనాయకుడు చేసిన శ్రీరంగేశ్వరుని వర్ణనం (II-32) నంకుసాల నృసింహకవి కవికర్ణరసాయనంలోని ఈక్రిందిపద్యాన్ని తలపిస్తుంది.

సీ. అపవర్గకాంక్షనే నాకొన్నవారికిఁ
దంగేటిజున్ను శ్రీరంగశాయి
నిర్వాణదారిద్ర్య నిర్విణ్ణుఁడగువాని
ముంగిటిసేవధి రంగశాయి
సంసారమలవిమోచనము నాకాంక్షించు
పంగువుపై గంగ రంగశాయి
పరమార్థలాభతత్పరుఁడైనవానికి
ముంగొంగు పసిఁడి శ్రీరంగశాయి
బెదర కాఁకటి యమృతంబుఁ బిదికికొనఁగ
శృంగములు లేని మొదవు శ్రీరంగశాయి
కోరువారల కోర్కి లీఁగోరి వచ్చు
జంగ మామరతరువు శ్రీరంగశాయి.

(I-91)

వాల్మీకి చరిత్రంలోని (II - 153) పద్యం మురారి సమానఘటనను తలంపుకు తెస్తుంది.

ఈవాల్మీకిచరిత్రం మొటటిసారి 1919లో అముద్రితాంధ్రగ్రంథ సర్వస్వం తృతీయగ్రంథంగా శ్రీ చెలికానిలచ్చారావుగారి సంపాదకత్వాన చిత్రాడలో అచ్చైనది. రెండవసారి 1940లో ఆంధ్రవిజ్ఞానసమితి వారి పక్షాన శ్రీ నిమ్మదవోలు వెంకటరావుగారి విపులమైన ఉపోద్ఘాతంతో విజయనగరంలో అచ్చైనది. నాటినుండి నేటివరకు మరల అచ్చుకాలేదు. పూర్వముద్రణప్రతులు ఈనాడు ఎంతో గాలిస్తే కాని లభించవు. దీనికి ఈనాటికి ఆంధ్రప్రదేశ సాహిత్యఅకాడమీవారి పుణ్యాన పునర్ముద్రణభాగ్యం కలిగింది. వాల్మీకిచరిత్రానికి మద్రాసు

ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారంలో ఒక లిఖితప్రతి (R. 1313) ఉన్నది. దాని పుత్రిక తిరుపతి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారానికి తరలివచ్చినది. పూర్వముద్రణలు రెంటినీ ఈలిఖితప్రతినీ సంప్రదించి నేను దీన్ని ఈ విధంగా సిద్ధం చేసినాను. నేను కార్యాంతరం మీద తిరుపతికి పోయినప్పుడు కొన్ని పాఠాలు వ్రాసి తెచ్చుకున్నాను. తక్కిన పాఠాలన్నీ సమకూర్చిన మిత్రులు శ్రీ కాశిదాసు సూర్యనారాయణగారు. వారికి ఎంతో కృతజ్ఞుడను.

ఆయా పాఠాంతరాలు పరిశీలించి నా బుద్ధికి ఉచితమని తోచిన వానిని గ్రంథంలో చేర్చి తక్కినవాటిని అధోజ్ఞాపికల్లో ఇచ్చినాను. వాటి గుర్తులు ఇవి.

అ = అముద్రితాంధ్రగ్రంథ సర్వస్వంవారి 1919 ముద్రణం పాఠాలు.
ఆ = ఆంధ్ర విజ్ఞానసమితి 1940 ముద్రణం పాఠాలు.
తా = తాళపత్రప్రతి పుత్రిక పాఠాలు.

పూర్వ ముద్రణల్లో లేనివి లిఖితప్రతి ఆధారంగా గ్రంథంలో చేర్చిన భాగాలను కుండలీకరణాల్లో సూచించినాను. గణయతిప్రాసాది భంగాలు ఉన్నచోట్ల నాకు తెలియనిచోట్ల ప్రశ్నార్థకాలు ఉంచినాను. లిఖితప్రతిని సంప్రదించటం వలన కొన్ని చక్కని పాఠాలతోపాటు పూర్వముద్రణల్లో లేని అధికపద్యాలు కూడా లభించినవి.

ప్రథమాశ్వాసంలోని 65వ పద్యం, 84వ పండకంలోని చివరి భాగం చాలావరకు,

ద్వితీయాశ్వాసంలోని 83వ పద్యం

తృతీయాశ్వాసంలోని 12వ పద్యం, చిట్టచివరి 116వ అసంపూర్ణ పద్యం పూర్వముద్రణల్లో లేవు.

లిఖితప్రతిని సంప్రదించటంవలన చాలా మంచిపాఠాలు లభించినవి. సహృదయులు శ్రద్ధతో గమనించ ప్రార్థన. పాఠాలు ఎంపిక చేయటంలో నా అజ్ఞానంవలన గ్రంథభాగంలో చేరవలసినవి అధోజ్ఞాపికలోను, అధోజ్ఞాపికలో చేరవలసినవి గ్రంథ భాగంలో ఏమైనా చేరి ఉండవచ్చును. కాని పడినపాటు వృథా పోకుండా పాఠాలన్నీ క్రిందనో మీదనో ఎక్కడనో ఒకచోట మాత్రం చేర్చినాను. పండితులు సహృదయవిమర్శకులు పరిశోధకులు ఎవరికి నచ్చినవి వారు ఏరుకోవచ్చును. నేను ఎంపికచేసిన పాఠాల సామంజస్యం చూపటానికి కొన్ని మాత్రమే ఉదాహరణలు.

I ప్రథమాశ్వాసం :—

1. పూర్వముద్రణల్లో రెండవపద్యం సీసపు ఎత్తుగీతి ప్రారంభంలో "తలఁపున" అని కలదు. దీనివలన అన్వయం సరిగా కుదురదు. "తలఁపుచు" అనే లిఖితప్రతిపాఠమే సరియైనది.

2. సరస్వతిని ప్రార్థించే 7వ పద్యం రెండవపాదంలో "అల్ల దించి" అనే పూర్వముద్రణపాఠం అర్థపుష్టిని కూర్చుతుంది.

3. సరస్వతీప్రార్థనలోనే 8వ పద్యం రెండవపాదంలోని 'వాణీకృతి' అనే పూర్వపాఠంకంటె "వర్ణాకృతి" అనే క్రొత్తపాఠం మేల్తరం.

4. కాళిదాసును నుతించే 9వ పద్యం మూడవపాదంలోని 'కట్టిడి' పూర్వపాఠంకంటె "అట్టిడ" అనేక్రొత్తపాఠం రఘునాథభూపాలునికి కవికులగురువుమీద ఉన్న గౌరవాన్ని బాగా సూచిస్తుంది.

5. శౌనకాదులను వర్ణించే 40వ పద్యంలో రెండుసారులు "మునులు" అని పూర్వముద్రణలు. రెండవసారి 'ఘనులు' అనే క్రొత్తపాఠం మెరుగు.

II ద్వితీయాశ్వాసం

6. నేతువును వర్ణించే 14వ పద్యంలో పూర్వముద్రణపాఠాలు "సంతతి" "సరేంద్ర" అనే వాటికంటె "సంతత" "మునీంద్ర" అనే క్రొత్తపాఠాలు చాలా సమంజసం.

7. పైదాని తదుపాతి 15వ పద్యం మొదటిపాదంలోని "గారవించి" అనే పూర్వపాఠంకంటె "కొగిలింప" అనే క్రొత్తపాఠం అర్థపౌష్కల్యాన్ని సమకూర్చింది.

8. రంగధామని వర్ణించే 27వ పద్యంలోని "పాశోద్దండజనకు" పూర్వపాఠం సరియైనది కాదు. "ప్రసవకోదండజనకు" అనే క్రొత్తపాఠమే సరియైనది.

9. 43వ పద్యంలోని "యభ్రసభ" అనే పూర్వముద్రణల పాఠం సరియైనదికాదు. 'పభ్రసభ' అనే క్రొత్తపాఠమే సరియైనది.

10. పై పొరపాటే 47వ వచనంలో "భద్రసభాపతి" అని పూర్వపాఠం. అది "పద్రసభాపతి".

11. ఉమాధవుని వర్ణించే 48వ సీసం ఎత్తుగీతి రెండవపాదంలోని "గదిసి" పూర్వముద్రణపాఠంలో బలం లేదు. "కటిని" అనే క్రొత్తపాఠం గుత్తంగా కట్టిన గెంటెమునకు ఊత నిస్తుంది.

12. శ్రీపర్వతాన్ని వర్ణించే 61వ సీసపద్యం ఎత్తుగీతిలోని "మణిశబ్ద" పూర్వపాఠానికి అర్థంలేదు. 'మణిబద్ధ' అనే క్రొత్తపాఠం అర్థవంతం.

13. 66వ పద్యంలోని "వరాంతికనుతి" పూర్వముద్రణల పాఠంకంటె "వైదాంతికనుతి" చక్కనిపాఠం.

14. 84వ సీసపద్యం ఎత్తుగీతిలో "ఎలసినట్లు" అనే పూర్వపాఠం వలన యతిభంగం కలిగింది. "ఎససినట్లు" వలన యతి సరి పోయింది.

15. 92వ పద్యం "అనుచున్" అనే పూర్వముద్రణపాఠంలో అంత మైతే తరువాతి పద్యాలతో అన్వయం కుదురదు. "అచటన్" అనే క్రొత్తపాఠంలో మరిరెండు పద్యాలతరువాతలంకె కుదురు తుంది.

16. 93వ పద్యంలోని "వాంతికి" "నొండరిగెడు" పాఠాలకంటె "వాతికి" "ఉండగిలెడు" క్రొత్తపాఠాలవలన అర్థపుష్టి వచ్చింది.

17. కిరాతతాపసిని వర్ణించే 126 పద్యం ఎత్తుగీతి చివరిపాదం ప్రారంభంలోని "తపము" పూర్వపాఠం అర్థవంతం కాదు. "జపము" సరియైన పాఠం.

18. కిరాతుల ఆహారం వర్ణించే 136 పద్యం రెండవపాదంలోని "గునుకు గుములేయుటయున్" అనేపూర్వపాఠానికి అర్థంలేదు. 'గనుకఁ గుడుములు సేయున్' అనే క్రొత్తపాఠం చక్కటి ఆహారము.

19. కిరాతతాపసిని పెక్కిరించే 140వ పద్యం మూడవపాదంలోని "గూడి" పూర్వపాఠానికి అర్థంలేదు. అది 'కూటి'.

20. 147వ పద్యంలో 'పతిచెడ్డ' తప్పు. 'బతిచెడ్డ' ఒప్పు.

III తృతీయాశ్వాసము

21. వాల్మీకి తపోగ్నిని వర్ణించే 5వ పద్యం ప్రారంభంలో "ఉగ మున నంబయంచు" అంటే అర్థం లేదు. క్రొత్తపాఠం "యుగవిగమం బటంచు" అర్థవంతం.

22. 23వ పద్యం ప్రారంభంలో పూర్వపాఠం 'అన్న' అనే సంబుద్ధి అనుచితం. అది "నిన్న".

23. 24వ పద్యం చివరిపాదంలో 'యెన్నుకొని' పూర్వపాఠం సరి యైనది కాదు. "అన్నుకొని" అనే క్రొత్తపాఠం మంచిది.

24. 45వ పద్యం పూర్వముద్రణపాఠం "తగులుదట్టికి" అర్థంలేదు. అది "తగటుదట్టి".

25. 48వ పద్యం పూర్వముద్రణపాఠం ప్రకారం చివరిపాదమంతా తప్పే.

26. 65వ పద్యం మూడవపాదంలోనిపూర్వముద్రణపాఠం "దరువుల హారువుల్ల" అర్థంలేనిది. "దరువులు హరువు లెల్ల" అనే క్రొత్తపాఠం సరియైనది.

27. 82వ పద్యం చివరిపాదం 'సాలియలు' పూర్వపాఠానికి అర్థం లేదు. "సాలువులు" సరియైన పాఠం.

28. రంభోర్వసుల వెంట ఎగిలివచ్చే సోమయాజులను వెక్కిరించే 85వ పద్యం ఎత్తుగీతి రెండవపాదంలో 'మేపాటు' పూర్వ ముద్రణపాఠం అర్థం లేనిది. "ఈపాటు" సరియైన పాఠం.

29. 89వ సీసపద్యం రెండవపాదంలో "నీరంబునను జెలి" అనే పూర్వపాఠం సరియైనదికాదు. "బీరంబునను నేల" అనే క్రొత్త పాఠం మంచిది.

30. 97వ సీసపద్యం మొదటిపాదంలోని ఉపమానాల్లో పూర్వపాఠం "శరభముల్" మంచిగా లేదు. "శఫరముల్" అనే క్రొత్తపాఠం ఉచితం.

ఈవిధంగా ఎన్నైనా మంచిపాఠాలు చూపించవచ్చును. పూర్వ ముద్రణల్లోని తప్పులు ఎత్తిచూపటంవలన ఆ పరిష్కర్తల పాండి

త్యాన్ని విమర్శించే దుస్సాహసానికి నేను ఒడిగట్టటం లేదు. మార్గదర్శకులైన ఆ మహానుభావులు నాటికి వారికి లభించిన ప్రతుల ఆధారంగా ఆ కావ్యం అందించినారు. లిఖితప్రతిని సంప్రదించటం వలన ఎన్నో చక్కనిపాఠాలు దొరికినవని కాన్న ఉదాహరించినానే కాని ఇందులో నా గొప్పతనం ఏమీ లేదు. అకాడమివారి ఈ ప్రచురణలో పూర్వముద్రణాలకంటె ఏమైనా సుగుణం ఉంటే అది లిఖితప్రతి వలన కలిగినది. తప్పులేమైనా దొరలితే అవి నా పొరపాటువలన అని విమర్శకులు గ్రహించవలసిందిగా కోరుతున్నాను. నేను సాహసించి చేసింది ఒకటే కూర్పు. అది యిది. తృతీయాశ్వాసం 146వ పద్యం ఎత్తుగీతి.

"అంతరములయందు దంతి సింహ శరభశార్దూల సింహంబు
లిరవుకొనియె"

అని పూర్వముద్రణల్లోనూ; లిఖితప్రతిలోను ఉన్నా రెండవ "సింహంబు"గా "సంఘంబు"గా మార్చినాను.

రఘునాథనాయకుని ఆస్థానవైభవం ఆ రసికప్రభువు మన్ననలందుకున్న కవులచరిత్ర మొదలైన వాని వివరాలు ఆకరాలు కావలసినవారు శ్రీ మాడభూషి కృష్ణమాచార్యులవారి సంస్కృతవాఙ్మయ చరిత్ర, శ్రీ నిడదవోలు వెంకటరావుగారి ప్రాచీనదేశీయాంధ్రవాఙ్మయము, శ్రీ వేలటూరి వెంకటరమణయ్యగారి మధుర తంజావూరు నాయకరాజులనాటి ఆంధ్రవాఙ్మయచరిత్ర, శ్రీ చాగంటి శేషయ్యగారి ఆంధ్రకవితరంగిణి పంద్రెండవ సంపుటం, శ్రీమతి కొచ్చర్లకోట సత్యవతిగారి తంజావూరాంధ్రసాహిత్యచరిత్ర, శ్రీ ఆదిభట్లగారి సమగ్రఆంధ్ర సాహిత్యం పదవ సంపుటం చూడవచ్చు. నేను సూచించేది మాత్రం,

"శ్రీకరమై తగు నివ్వా
ల్మీకి చరిత్రంబు భక్తి మెఱయంగ నెపుడున్

జేకొని చదివిన వినినన్
జేకురు నందఁబ కభీష్టచిరశోభనముల్".

తెలుగు కవితామత్తల్లికి దక్షిణాదిలో పూలపందిళ్ళు వేసిన రసిక ప్రభువు రఘునాథనాయకుని కలానికీ, తెలుగువారి మగటిమి సింహాళంలో కత్తిమెరుపులు మెరిపించిన ఆవీరుని ఖడ్గానికి నతులు కూర్చే భాగ్యం నాకు కల్పించిన ఆంధ్రప్రదేశసాహిత్యఅకాడమీవారికి కృతజ్ఞతలు.

— బి. రామరాజు

1

వాల్మీకి చరిత్రము

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతాస్తుతి

క. శ్రీవైదేహీ యురోజపూర్ణకలశశ్యామంబులం బల్లవ
శ్రీవిన్యాసము జూపు హస్తములచే బ్రేమం 1బ్రకాశంబుగా
శ్రీవిద్యల్ నతకోటి కిచ్చు నల రాజీవాక్షు డిక్ష్వాకు వం
శావిర్భూతమహోర్వరత్నము మదీయాభీష్టముల్ సేయుతన్. 1

వీ. కమలగర్భాండభాండము లఖండజ్యోతి
నెనయు బంగరు బొమ్మరింప్లు గాఁగ
నిరేడు లోకంబు లెడనెడఁ జెన్నారు
పన్నారు దొంతుల బాగు గాఁగ
ప్రహ్మాదినర్వగీర్వాణసంఘము లెల్ల
నాడించు బొమ్మలణాఁడ గాఁగ
పార్వతీభారతీప్రముఖాదిశక్తులు
2ప్రియమించు చెలిమిక త్తియలు గాఁగ

గీ. 3దలఁపుచు జనకు నింట సుదారమహిమ
బాలలీలఁ సలిపె నే భామ యట్టి
రత్నగర్భ యనుంగు గారాపుఁబట్టి
మమ్మఁ జేపట్టి 4శుభలీల మనుచుఁగాత. 2

ఉ. ఎక్కడ రామకీర్తన మొకించుకయే వినసైన వేడ్కఁ దా
నక్కడ 5నిల్చి రంజిలి కృతాంజలియై ప్రమ దాశ్రుపూరముల్
పిక్కటిలంగ మైఁ బులకబృందము జాదుకొనంగఁ బాడుచున్
జొక్కుచు నాడు నయ్యనిలసూను 6ప్రభానతభానుఁ గొల్చెదన్. 3

---

1 ప్రకాశంబుగా - ఆ. 2 ప్రియమిచ్చు _ ఆ. 3 దలఁపున _ ఆ. 4 సుఖ
లీల _ ఆ. 5 వచ్చి _ ఆ. 6 ప్రభానుతి - తా.

ఉ. మోదకహ స్త హ స్తిముఖ మూషకవాహన యేకదంత లం
బోదర త ప్తకాంచనసముజ్జ్వలవిగ్రహ బాలచంద్రతే
ఖాదృతమౌళి యంచుఁ దను నచ్చపుభ క్తిఁ దలంచు వారలన్
మోదముమీఱఁ బ్రోచు గణముఖ్యుని విఘ్నపతిం దలంచెదన్. 4

చ. హరిణవిలోచనా గిరిజ [1]యాడుదమోయని మోవిపండెమున్
గిరిజకు నిచ్చి యచ్చెలియ కేల్దెమలించుచుఁ జంద్రజూట నీ
వరయఁగ నెంత జూటవని [2]యట్టన పన్నిదమీయ నీసునన్
సరసములాడు శంకరుఁడు శబ్దవిశేషము లిచ్చుఁ గావుతన్. 5

పూర్వకవిస్తుతి

చ. పరిణయవేళ నాథుని కపర్దముపైఁ దెలిమించు [3]ము త్తెముల్
కరముల నించినించి యొడికంబు దగం దలఁబ్రాలు వోసి యా
హరుమెయి జాఱుచో [4]నవి సురాపగ సిగ్గున డిగ్గెనంచు లో
బరిహసనం బొనర్చు నల పార్వతి మాకు శుభంబు లీవుతన్. 6

ఉ. పంచినలీల రాగము ప్రపంచితమై చెలఁగన్ విపంచి వా
యించి తను స్నగించి యెలయించిన ప్రేయసి [5]నల్కడించి మో
దించి ప్రవీణవౌదని నుతించి కవుంగిట నుంచి ప్రేమ యూ
రించి వరించి మించిన విరించి మముం గరుణించి బ్రోవుతన్. 7

క. రాణించు నెపుడు నంత
ర్వాణి మనోబ్జముల వివిధ[6]వర్ణాకృతి న
వ్వీణాపు స్తకపాణిని
వాణిని ద్రుహిణముఖరంగవాణిని దలఁతున్. 8

క. ఆదికవుల వాల్మీకుల
వేదవ్యాసులఁ దలంచి వివిధాగమసం
వేదిత [7]నట్టిఁడయగు కవి
తాదక్షవిలాసుఁ గాళిదాసు నుతింతున్. 9

---

1 యాడుదమేయని _ తా. 2 యల్లన పన్నిదమీ ముదంబునన్ _ ఆ. 3 మొత్తముల్ _ తా. 4 నలి - ఆ. 5 నల్లదించి _ ఆ 6 వాణీకృతినా _ ఆ 7 గట్టిఁడియగు _ ఆ.

క. భామహనీయుల రుద్రట
భామహభవభూతిబాణభాసముఖకవి
గ్రామణులం గవితాజ్ఞ
భోమణులం దలఁచి మ్రొక్కి పూజింతు మదిన్. 10

ఉ. లక్షణలక్ష్యకోటి పదిలంబుగ మేటికవుల్ నుతింప శో -
దక్షమసంస్కృతాంధ్రకవితా[1]మహిమన్ వహికెక్కి శబ్దవే
చక్షణి మించు-[2]నన్నని విశారదుఁడై తగు తిక్కయజ్వ ఫా
లేక్షణభక్తిశీలుఁడగు [3]నెఱ్ఱనప్రెగ్గడనుం దలంచెదన్. 11

శా. సందర్భంబు నవార్థగర్భమగుచుం [4]జాటుక్రియన్ మించగా
జిందుల్ ద్రొక్కుచు నిండి యంతట రసశ్రీ మెచ్చుగొల్పంగ నా
నందాంభోధి తరంగముల్ వలెఁ బ్రబంధంబుల్ భువి న్నిల్పి [5]దా
నం దెల్లంబుగఁ గీర్తిగాంచి మను శ్రీనాథుఁ డుదిం గొల్చెదన్. 12

కుకవినిరాసము

చ. తేనుఁగు తెఱంగు సంస్కృతము తీరును గాని యపప్రయోగముల్
పెనచిన కబ్బముల్ సభలఁ బెదరికంబుగఁ దెచ్చి పెట్టలన్
వినుమన వారు నేరుపున వింతలువింటిమి నేఁడటంచు న
వ్వినన నుతియించు నెంచు కుకవిప్రకరంబుల మెచ్చ [6]నర్హమే? 13

గీ. యతియుఁ బ్రాసంబుఁ దప్పనియంతమాత్ర
[7]మునకుఁ దము దామె మది మెచ్చికొనెడివారిఁ
బాటిసేతురె? రసపరిపాటిఁ దేట
మాటలఁ గవిత్వము [8]రచించు మేటికవులు. 14

క. [9]చెప్పఁగవలెఁ గప్పురములు
కుప్పలుగాఁ బోసినట్లు కుంకుమ పైపైఁ
గుప్పినక్రియ విరిపొట్లము
విప్పినగతి ఘుమ్మనం గవిత్వము సభలన్. 15

---

1 పదవిన్ – ఆ. 2 నన్నన – తా. 3 నెఱ్ఱయప్రెగ్గడనే-ఆ. 4 జారుక్రియల్ – తా.
5 దానుం - ఆ 6 నర్హమౌ - ఆ. 7 మునకె తన్మును దామెచ్చికొనెడువానిఁ – ఆ.
8 ఘటించు – ఆ. 9 చెప్పవలెఁ గప్పురంబులు – ఆ.

క. చెపులకుఁ జవులే చలఁగఁ
గపులకుఁ దవులో సమస్త కావ్యకళాబం
ధపులే రససింధువులే
యవురాయనఁ గవితలఁని నలరన్ వలదా ? 16

వ. అని యిష్టదేవతాభివాదనంబును బురాతనాధునాతన సుకవిగుణాను మోదనంబును గుకవి దురహంక్రతిభేదనంబును సదసత్కవిత్వతత్త్వానువాదనంబును గావించి యే నొక్క కావ్యంబు *(నవ్యోద్యమ) నవ్యార్థ చమత్కార భవ్యంబును సకలవిద్వత్కవిశ్రావ్యంబునుంగాఁ జేయ నూహించియున్నచో నొక్కనాఁడు. 17

స్వప్న ప్రబోధము

సీ. మొఱపుపచ్చనిదట్టి యొఱపుగాఁ గటిఁ గట్టి
యపరంజి పిడి పిడియంబుఁ జిక్కఁ
గట్టి విల్లొకచేతఁ బట్టి వేఱొకచేతఁ
[1]గోరి మంచి లకోరి కోలఁ బూని
రాణించు గొప్ప సుప్పాణి యొంటులఁ దాల్చి
తరమైన బలుకెంపు తాళి వైచి
మణి కిరీటము డంబు మఱపించు నొకవింత
లాగియో [2]లాగి కుళ్ళాయి వెట్టి

గీ. యొక్క చక్కని జవరాలు నొక్క పిన్న
వయసు రాకొమరుఁడు నిరువంకఁ గొలువ
వెడఁదకన్నులవాఁ డొక పుడమి యేఁడు
నేఁడు నినుఁ బ్రోతునని చాల నిలిచె ప్రేమ. 18

క. నిలిచిన నేనును నంగము
పులకించుచునుండ నాత్మఁ బొంగుచు నతనిం
[3]గలలోననె కనుగొని నా
కులదైవంబైన యల [4]రఘుపతియు యంచున్. 19

---

* తాళపత్రమున లేదు. 1 గోలిమించి - ఆ. 2 లోని - ఆ. 3 గలలోనన - ఆ.
4 రఘునతియె - ఆ.

గీ. మేను పులకింపఁగాఁ బ్రణమిల్లి నిలిచి
యున్న ననుఁ జూచి యప్పురుషో త్తముండు
మందహాసాంచితముఖారవిందుఁ డగుచు
వత్స! రమ్మని వత్సలత్వమునఁ బలికె. 20

ఉ. నీ కవితావిలాసము గణింప సుధారసధారకంటె నిం
పై కనుపించు దానఁ గృతిఁ బ్రైనను మిక్కిలి సొంపు నింపదే
నాకథఁ దొల్లి యర్థరచనారుచి మించఁగఁ జెప్పి తట్టి వా
ల్మీకిచరిత్రమున్ నొడువు [1]మెచ్చుగ నీవిపు డచ్యుతాత్మజా. 21

క. పావనరమణీయంబగు
నా వాల్మీకుల చరిత్ర మది [2]కృతి సేయన్
నీవి మెఱయు నీ పుణ్య
[3]ప్రావీణ్యము లచ్యులేంద్రు రఘునాథనృపా! 22

వ. అని యానతిచ్చి చన మే
ల్కొని యే నెంతటి యనంతకరుణాఢ్యుఁడవే
యని యా రఘువల్లభునిన్
వినుతించి ప్రభాతవేళ వేడుక మెఱయన్. 23

వ. కొలువుకూటంబున కేతెంచి* (కవి) బుధోత్తములకుం జెప్పిన
[4]వారును నిది శోభనస్వప్నం బపారకరుణాసముద్రుండగు రామ
భద్రుండు నీ నిజభక్తికి మెచ్చి కృతిసేయుమని యానతిచ్చెం గావున
నీ కవితావిశేషంబు సకలలోకప్రసిద్ధంబగు నని సంతసించి పలికిన
నేను నవ్వాల్మీకిచరిత్రంబు సేయ సమకట్టి తత్ప్రసాదలబ్ధంబగు
కవిత్వంబు [5]తదధీనంబ కాఁజేయుట యుచితంబని విచారించి యా
దేవతాసార్వభౌమునకును 24

---

1 మెచ్చఁగ_తా. 2 కృప_ఆ. 3 ప్రావీణ్యమ యచ్యుతేంద్ర * పూర్వము ప్రణమున లేదు. 4 వారు_ఆ. 5 తదధీనంబుగాఁజేయుట_ఆ.

షష్ట్యంతములు

క. బర్హిణకంఠచ్ఛాయా
గర్హ్ణ చణకాయునకు జగద్దేయునకున్
బర్హ్ముఖమకుటీఘటి
తార్హ్ణచరణునకు ఘనకృపాభరణునకున్. 25

క. రక్షోవక్షోఽస్1గ్రస
2కుక్షింభరినిశితసాయకునకున్ మిథిలా
ధ్యక్షసుతానాయకునకు
ద్రక్షస్తుతనామునకు దయా3ధామునకున్. 26

క. భీషణఘోషణజలనిధి
శోషణశరధారునకు నసూయామాయా
ద్వేషణభాషణఖరఖర
మూషణపేషణపటిష్ఠదోస్సారునకున్. 27

క. వైదేహీమిత్రునకున్
సాదితశత్రునకు 4సప్తసాలీయుగప
ద్భేదన పటుశరునకు హర
కోదండవిఖండనా వికుంఠకరునకున్. 28

క. మార్తాండవంశపావన
మూర్తికి నవహారచంద్రమో హీరలస
త్కీర్తికి మౌని మనోంత
ర్వ్యాప్తికి రఘువీరునకును రఘువీరునకున్. 29

వ. సమర్పితంబుగా నాయెనర్పంబూనిన వాల్మీకిచరిత్రంబను
ప్రబంధరత్నంబునకుం 5గథాక్రమం బెట్టిదనిన, 30

---

1 గ్ధర_తా. 2 కుక్షింభర_ఆ. 3 రామునకున్-తా. 4 సప్తసాలమహీరుద్భేదన_ఆ.
5. గథాసూత్రం-ఆ.

బదరీవన వర్ణనము

క. శ్రీవరచరణాంభోజ
జో[1]విలసితమగుచు నలరు సుకృతినికర సం
జీవనము పావనము బద
రీవనము విముక్తిసుందరీయౌవనమై. 31

మ. నరుఁడుందానును గ్రీడ సల్పు నెపుడున్ నారాయణుం డవ్వనిన్
వరమౌనివ్రజ యాగభాగముల నాస్వాదింపుచున్ మంత్రవా
క్పరిపూతాహుతి[2]ధూమగంధముల నాఘ్రాణింపుచుం శ్రోతభా
సురదిగ్రామగసామగానములు వించున్ నిత్యసంతుష్టుడై. 32

సీ. ఒక్కనాఁడైనను జక్కగాఁ గను విచ్చి
బెళుకుఁ జూపులఁ జూచు ప్రేమ లేక
వేడుకకైనను వెకలినవ్వులు మీఱ
నటనఁ జూపట్టఁ [3]బల్కుటలు లేక
యుబుసు పోకకునైన నుల్లంబు చల్లగాఁ
[4]జందనం బలఁదెడు పొందు లేక
నెలకైనఁ గొంత యూఁకలి దీఱఁ గలమాన్న
కబళ మొక్కటి జిహ్వ [5]కమియలేక

గీ. నలఁగి యెండల నెండి వానలను దడిసి
మోహమను త్రోవ యెఱుఁగక దేహమాత్ర
ధారులై నటి యచ్చటి తపసు లెపుడు
వలవఁ జేయుదు రల ముక్తిలలనఁ గోరి. 33

చ. [6]శమధనులైన యమ్మునుల శాసన మెట్టిదొకాని కానలం
దమతమ యిచ్చఁ బిచ్చికలు [7]నచ్చి వెసం జను హోమధేను[8]సం
ఘములను [9]గోపబాలకులకెవడి నేరిమివాల వాలదం
డముల నదల్చి తెచ్చు మగుడంబులు లచ్చట [10]నిచ్చ మచ్చికన్. 34

---

1 వాసిత-ఆ. 2 హోమ-తా. 3 బల్కుటయు-ఆ. 4 గందంబలందెడు-ఆ.
5 గమువలేక-తా. 6 శమదములైన-ఆ. 7 ద్రచ్చి-ఆ. 8 సంఘములకు-ఆ.
9 గోపబాలికెల-తా. 10 నిచ్చి-ఆ.

ఉ. బాలరసాలసాల ముఖ పాదప రాజికిఁ బూని మౌనిరా
డ్బాలిక లందు సైకతఘటంబులచే సలిలంబు వోయఁగాఁ
గాలువ దీర్చుఁ దిన్నగ నఖంబుల మన్నులు గీరిగీరి యా
వాలములందు నెక్కుఁగఁ బ్లవంగమసంఘము లేమిచెప్పగన్. 35

మ. తుహినాహార్యగుహాగృహామరసరిత్పూరంబు లుద్యత్ఫిం
ద హత క్రోడ[1]విషాణ ఘోణభవముక్తాపాలికల్ దెచ్చి త
న్మహి నిండింపఁగ మౌనికన్యకలు ప్రేమన్ రేఁగుఁబండ్లేఱుచున్
రహిమైఁ గూడఁగ నేఁటి తా రొడుల నిండన్ నింతు రెంతేతమిన్. 36

గీ. గజము లుటజాంగణంబులఁ గరములఁ గొని
దినము నివ్వరి[2]యెన్నులు దెచ్చివైవ
నవి కపులు గోళ్ల నొలిచి బియ్యంబు సేయు
మునుల హవిరన్నవేళకు ననువుగాఁగ. 37

తే. గంభీరహృదయములలో
[3]నంభస్సులు ముంచి యిచ్చ హస్తంబులచేఁ
గుంభీంద్రమ్ములు మునికుల
కుంభిగమన లొసఁగు [4]నీరుకుండల నిండన్. 38

ఉ. నారాయణుండు సాక్షా
త్కారంబున నతిథివోలెఁ గ్రతుభాగంబుల్
కోరికిఁ గయికొనునఁట యేఁట
నారయఁ దన్మునిభాగ్య మలవియె పొగడన్. 39

గీ. అవ్వనంబున శౌనకాద్యఖిలమునులు
[5]ఘనులు పుణ్యావివర్తాం[6]ఘనులు గూడి
హరికథామృతలహరి నందంద చాల
నోలలాడుచునుండెడు వేళలందు. 40

---

1 విభిన్న-ఆ. 2 యన్నులు_ఆ. 3 నంభంబులు_తా. 4 నిసుక_తా. 5 మునులఁ - ఆ.
6 ఘనులఁ _ ఆ.

నారదాగమనము

సీ. నారాయణుని దివ్యనామావళులు వల్కఁ
మహితఁ దా మూఁపున రహి వహింపఁ
బవడంపు నునుగెంపుఁ బగటు కెంజెడగుఁపు
జిగి యాకసపుఁ జెట్టుఁ జిగురుగొలుపఁ
గేల్దమ్మిఁ బొడము మౌక్తికపట్టియన నవ
స్ఫటికాక్షసరము సంభ్రమము చూపఁ
బ్రతిదినస్నానసంగతమైన గంగాంబు
పాండిమం బనఁ దనుప్రభ సెలంగ

గీ. విష్ణుభక్తులె ఘనులు భావింప ననుచు
బిరుదు పూనెనొ యనఁ గుంచె కరము నందు
నమరఁగా నంత నంతరిక్షమున వచ్చె
నారదుఁడు తత్త్వబోధ[1]ధీనారదుండు. 41

క. వచ్చిన నమ్మును లెల్లను
హెచ్చిన తమితోడ నతని కెదురేఁగి వెసం
దెచ్చి యతి కర్ఘ్యపాద్యము
లిచ్చి యుచితపీఠి నుంచ నెలమి నతండున్. 42

సీ. కౌనకా సుఖమె, విశ్వామిత్ర లెస్సలా,
కణ్వ మంచిదియె, భార్గవ శుభంబె,
[2]శుక పరిణామమే, సుతప సంతోషంబె,
చ్యవన సేమమె, పరాశర శివంబె,
కపిల మంగళమే, మార్కండేయ కుశలమే,
వత్స సౌఖ్యమె, [3]కౌత్స యుత్సవంబె,
మాండవ్య భవ్యమే, మైత్రేయ భద్రంబె,
సుబల మేలె, వసిష్ఠ శోభనంబె,

---

1 విశారదుండు – ఆ. 2 సుతపరిణామంబె–ఆ. 3 కాత్స్య – ఆ.

గీ. క్రతు భరద్వాజ గౌతమ కశ్య పాత్రి
కలశసంభవ కౌండిన్య గర్గ మంద
పాల, జాబాలి, రోమశ ప్రముఖులార
[1]మీర లానందముగ నున్నవారె యిచట ? 43

క. అనుచుం గుశలప్రశ్నం
బొనరించిన మౌను లెల్ల నుల్లము లలరన్
వినుతు లొనరించి సురముని
కని రిట్టులు వినయము న్నయంబును బెరయన్. 44

క. నారద బ్రహ్మజ్ఞానవి
శారద శారదపయోదసన్నిభదేహా
సారదయా నిజతేజో
దూరదశితదురితభయ చతుర్ముఖతనయా ! 45

క. బహుశబ్రహ్మాండంబుల
బహిరంతర్గతములగు ప్రపంచంబులయం
దహరహము విశృంఖలగతి
మహిమం జరింపుదువుగాదె మహితవిచారా ! 46

క. కావున నీ విశ్వమునం
దీ వెఱుఁగని కథలు లేవు ఋషికులతిలకా
భావించి చెవులు చల్లఁగ
శ్రీవిష్ణుస్మరణకథ వచింపుము మాకున్. 47

చ. అని యిటు లా మునిప్రవరు లందఱు మోదము నిక్క నొక్కతీ
రున మురభుస్మరస్మరణరూపకథా[2]శ్రవణానుసక్తులై
వినుతి యొనర్ప నాతఁ డతివిస్మయ విస్మయమానవక్త్రుఁడై
వనజదళాక్షు భక్తజనవత్సలు నెమ్మదిలోఁ దలంపుచున్. 48

---

1 ఘోర – ఆ. 2 శ్రవణానుషంగులై – ఆ.

చ. పులకలు మేన జాదుకొన, బొంగుచు మాటికి హర్షబాష్పముల్
జలజల జింద,గా హరి తలంపున, జిందులు ద్రొక్క, గొంతసే
పలయిక వోలె మైమఱచి యంతట, గన్నులు విచ్చి [1]చూచి మౌ
ను [2]లడిగినట్టి యర్థము [3]మనోహరమౌటకు నిచ్చ మెచ్చుచున్. 49

క. మునులార మీర లొనరిం
చిన యీ ప్రశ్నము పురాణసిద్ధము శుద్ధం
బనఘ మమోఘంబు శుభం
బనితరజనసులభ మైతిహాసిక మరయన్. 50

వ. అని పలికి తత్సమీపంబున *(నున్న) పర్వతుం జూపి యితండు మత్సఖుం డితనికి విష్ణుకథా రహస్యంబు *(లన్ని) కరతలామలకంబుగా దెలియు వినుండు. నేనిదే రమావల్లభు సేవకుం బోయి వచ్చెద నని వారల వీడుకొని నారదుం [4]డరిగె. అనంతరంబ శౌనకాదు లత్యంతహర్షంబున నప్పర్వతమహర్షిం [5]బూజించి నారాయణస్మరణమహిమానుభావంబు వివరింపుమని యడుగుటయు నప్పర్వతుం డిట్లని చెప్పందొడంగె. 51

కథా ప్రారంభము

గీ. మౌనులార నారాయణస్మరణమహిమ
హిమకరకళాధరుం డొకయించుకంత
యెఱుగునని [6]విందు మరియును నెఱుగలేరు
బ్రహ్మదిక్పాలసురమునిప్రవరు లెందు 52

గీ. పరమమునులార శ్రీహరిస్మరణరూప
కథ యన,గ నామకీర్తనకథయ నామ
కీర్తనము సేయ,జేయ, దన్మూర్తి [7]మెల్ల
యుల్లమున, జూడ,జూడ రంజిల్లు, గాన. 53

ఉ. శ్రీహరినామకీర్తన మశేషభవప్రభవాతిమోహసం
దోహవికర్తనంబని శ్రుతుల్ మొఱవెట్ట,గ వించు వెండి సం
దేహము పోక మూఢులగతిం బెడ,బాతురు కర్మవార్ధులం
దోహరిసాహరిన్ మునిగి యొల్లరు దీని ప్రచింత యేమనన్. 54

---

1 చూచె – ఆ. 2 లడిగినట్ల – ఆ. 3 మనోగత–ఆ. * పూర్వముద్రణమున లేదు.
4 డరిగిన యనంతరంబ – ఆ. 5 జూచి – ఆ. 6 వింటినదియును – తా. 7 యెల్ల.

లయగ్రాహి. క్షేమము శ్రుతిప్రకరసీమము సమస్తగుణ
ధామము నిశాటకులభీమము మునీంద్ర
ప్రేమము మహాముని లలామము తమోభరవి
రామము నతాళికరహేమము [1]సుతీక్ష
సేమము [2]మఖాభినవసామము విశిష్టతర
[3]హోమము కృతప్రమదభూమము శుభార్థో
ద్దామము లసద్గతికి దీమము శివాద్భుతవి
నామము [4]రమాధిపతి నామము దలంపన్. 55

క. ఈ హరినామరహస్యం
బూహింపగ నర్థవాదయుక్తులచే సం
దేహించు విష్ణుమార
ద్రోహులకుం దెలుపగవలదు పరాకైనన్. 56

క. పరనిందకుల కసూయా
పరులకు శ్రుతివిహితకర్మ[5]పరిహారులకున్
హరిచరణభక్తిరహితాం
తరంగులకు నిది వచింపదగ దంద్రు బుధుల్. 57

క. పాషండుల కాగమపథ
దూషకులకు నాస్తికులకు దుష్కృతమార్గా
న్వేషకులకు నిది చెప్పిన -
దోషము గల దనుచు జెప్పుదురు బుధులెల్లన్. 58

క. ఎవ్వరు విశుద్ధమానసు
లెవ్వరఖిలజీవభావహితమతి మనువా
రెవ్వరు సత్యవ్రతపరు
లవ్వరపుణ్యులకు దీని నర్థము వినగన్. 59

---

1 సదర్థ – ఆ. 2 ముఖాభినవధూమము – ఆ. 3 హేమము–ఆ. 4 రమాధిపుని–తా.
5. పరివాదులకున్ – తా. 6 పర–ఆ.

వ. మునులార మీర లందఱు గోవిందచరణారవిందవందనపరాయణులు * (నిరతకృతిశ్రుతిపరాయణులు) నతినిశితధీకుఠారధారాఖండిత * (దురిత) గ్రంథులు నూర్ధ్వమంథులు సాత్త్వికులుం దాత్త్వికులుం గావున మీకు నీ హరినామ కీర్తన మహత్త్వం బే నెఱింగిన మాత్రంబు వివరించెద. నేతత్ప్రకాశంబె నయొక్క యితిహాసంబు గలదు. సావధానమతులై వినుండనియిట్లని చెప్పందొడంగె. 60

సీ. [1]సిరికిఁ బుట్టినయిల్లు చింతామణికి గని
యంబుజాక్షునకు శయ్యాగృహంబు
కల్పకవనవాటికలకు నావాలంబు
పాకారిముఖులకుఁ బాకభూమి
కామధేనువులకు [2]గౌష్ఠిన మంబుధ
[3]నివహంబులకునుఁ బానీయశాల
విశ్వంభరాదేవి వెలపట్టుపుట్టంబు
నెలతాల్పువేల్పున కలరుఁ దోఁట

గీ. సలిలపతి దొక్కసము నదీసతుల కెల్ల
నర్మసీమంబు గిరులకు వర్మ [4]మనిల
తాండవితపాండుడిండీరఖండధాళ
ధళ్యసాంద్రంబు పాలసంద్రంబు మించు. 61

క. ధళధళన మించు నందుం
గలితసుధాఫేన[5]ఖండకాండంబులు శ్రీ
లలనామణి యాటలకై
యెలమి నునుచు వెండి దొమ్మరిండు లనంగన్. 62

శా. ఏయే చోటుల నిచ్చయౌ నచటనే యీ నాదు మైపాన్పు[6]నన్
శ్రీయోషాపతి యుండుఁ గాక యనుచున్ శేషాహి దా నంతటన్
గాయవ్యూహము వన్నెనోయనఁగ శంఖశ్రేణి పాణింధము
చ్ఛాయాచ్ఛాయత[7]లీల నందలరుఁ జంచల్లోలకల్లోలముల్. 63

---

1 శ్రీకి_ఆ. 2 గౌష్ఠీవ_ఆ. 3 నివహంబునకును_ఆ. 4 మనల_ఆ. 5 పిండఖం డంబులు_ఆ. * పూర్వముద్రణమున లేదు. 6 పై_ఆ. 7 రీతి_ఆ.

ఉ. వ్రాలి జలంబు[1] గ్రోలు ఘనవారిదపంక్తులలోఁ దళుక్కునం
గ్రోలు మెఱుంగుఁ దీగియలు గన్గొన నొప్పుచునుండు నందు నె
క్కాలము వీచిగర్భములఁ గ్రమ్మఱ గ్రమ్మఱఁ బుట్టు నప్సర
స్త్రీలన నెల్లచో నన ధరీణధురీణవిలాసమూర్తులై. 64

క. ఆవర్తచక్రములలో
నావర్తన మొందు నందు నంబుగజంబుల్
భావింప వివిధమంథ
గ్రావభ్రమవిభ్రమప్రకారము దోఁచన్. 65

చ. ఘనబడబాగ్నికీలములఁ గ్రాఁగి యభంగతరంగకైతవం
బున వెస నింగి వెన్నొరయఁ బొంగి చెలంగుఁ బయఃప్రపూరముల్
దినదినమున్ సమాగతనదీజలయుక్తి నడంగు నందు కా
క నిమిష మట్టులున్నను జగంబుల నొక్కట నాక్రమింపవే? 66

ఉ. పన్నగశాయి నాభిసిత పంకరుహోపరిభాగపీఠి[2]పై
నున్న చతుర్ముఖుండుబలె నుండుదమంచుఁ దలంచి యందు దా
రున్నతఫేనకూటముల నోహరిసాహరి నెక్కి[3] త్రెళ్ళు ప్ర
చ్ఛన్నపయోధరార్భకుల సారె నగున్ వరుణావరోధముల్. 67

క. ఆపాలకడలి నడుమం
దీపించుం జగదఖండ దీపముఁ దేజో
రూపంబు నగుచు శ్వేత
ద్వీపము నానావిధోపధిదురాపంబై. 68

క. జ్వలదౌర్వానల శిఖలం
గలశపయోరాశి గ్రాఁగఁగా నట నడుమం
దలముగఁ [4]గట్టిన మీఁగడ
వలెఁ దెల్ల నిదీవి లీవిఁ బరఁగుచు నుండున్. 69

---

1 గ్రోలి_తా. 2 మై_ఆ. 3 తేలుచుం, జిన్న_ఆ 4 బట్టిన_ఆ
* ఈపద్యము పూర్వముద్రణములందు లేదు.

సీ. తరిగొండచే ద్రచ్ఛితజీ దేలి యొక్కఁది
క్కునఁ జేరు నవనీతకూట మనఁగ
మథనపరిశ్రాంతిమైఁ జుట్టవెట్టిన
వాసుకిఘనభోగవలయ మనఁగ
దరఁగల నానాటఁ దఱుచుగా నొక్కెడఁ
[2]దొట్టిన ముత్తెంపుఁ దెట్టు వనఁగ
జలనిధిరాజు వక్షస్స్థలంబునఁ జాలఁ
బస మీఱు వజ్రంపుఁ బతక మనఁగ

గీ. నీరనిధికన్యకామణి నీడ చూడ
నచట నిల్పిన నిద్దంపు టద్ద మనఁగ
[3]ధవళధవళప్రభాధగద్ధగితమగుచుఁ
దేజరిలుచుండుఁ దగుఠీవిఁ దెల్లదీవి. 70

ఉ. ఆ తెలిదీవి ఠీవి మెఱయన్ రయ మొప్పఁ దరంగమాలికా
నీతములైన ముత్తెములు నిచ్చలుఁ బైపయి నాడు ముక్తికం
జాతదశాయతాక్షి ఘనసంభ్రమ మొప్ప ముముక్షు[4]కోటిపైఁ
జేతనబ్రాలు వోయుగతి శీతసమీరసమీరితంబులై. 71

వ. అందు 72

సీ. శ్రీభూమినీళావిచిత్రపావన్యాస
ధన్యాసమానసౌధ వ్రజంబు
స[5]ప్త సామస్వరోచ్చారణజ్ఞ మనోజ్ఞ
కీరశారీశాలికేలివనము
రథ్యాసధాస్రతోరణబద్ధకల్పక
ప్రసవజాలసుగంధబంధురంబు
రవిసుధాంశూపాధిరహితనితోజ్జ్వ్వల
నైజతేజోభరభ్రాజితంబు

---

1 జేరి—తా. 2 దెట్టిన-ఆ 3 ధవళకాంతిప్రలిప్తదిగ్భకమగుచుఁ—ఆ. 4 మౌళిపైఁ—ఆ.
5 సమ—ఆ.

గీ. చటులకరచక్రచండప్రచండశక్ర
కుముదకుముదాక్షగణపతిప్రముఖబాహు
దండపాలిత మణిగణ దండరుచిర
గోపురము మీఱుచుండు వైకుంఠపురము. 73

క. శ్రీరమణ నాభి కుహరస
రోరుహ[1] మధుగంధలహరి గ్రోలి చరించున్
సారెకు నచ్చట శిశిరస
మీరము లఖిలైకసుఖము మీఱుగ నెపుడున్. 74

సీ. శ్రీవత్సకౌస్తుభశ్రీలఁ బూననివారు
గుడుసుఁ గైదువలు సేకొననివారు
ఘనఘనాఘననిభాంగముల మించనివారు
పసిఁడి దుప్పటులఁ జొప్పడనివారు
జలజ సంచక శారములధరింపనివారు
బిగి నడుగుల మిన్నేఱు నిడనివారుఁ
గమనీయభుజచతుష్కంబుఁ దాల్పనివారుఁ
బులుఁగు గొల్లని నెక్కి పోనివారు

గీ. వెడఁద కన్నులఁ గృప యుట్టిపడఁగ నెపుడు
భక్తసంతతిఁ బ్రోవఁ బాల్పడనివారుఁ
లేరు వెదకిన నప్పురి సారసాక్ష
సారసారూప్యములు గన్నవార కాని. 75

క. అందు ముకుందుఁడు మణిమయ
మందిరమున నుండుఁ గోటిమన్మథశోభా
కందళిత రూపరేఖా
సుందరుఁడై రమయుఁ దాను సుఖతరలీలన్. 76

---

1 సద్గంధలహరి రోసి_ఆ.

సప్తర్షుల ఆగమనము

క. శ్రీతరుణీపతిఁ జూడఁగ
నా తెలదీవికిని దీర్ఘయాత్రాపరులై
యేతెంచిరి[1] సప్తర్షులు
నాతతహర్షులయి కొంత నట యొకవేళన్. 77

క. ఏతెంచి యచటి మహిమలు
చేతోమోదంబు లుల్లసిలఁ గనుఁగొనుచున్
నూతనమణిఘృణిజాత
ప్రోతంబగు హరి హజారముం జొచ్చి తగన్. 78

మ. సరసీజాసనవాసవాదిసుమనస్సంఘంబు సన్మానులున్
సౌరిదిన్[2]నిల్చిన చావడు ల్గడచి మెచ్చుల్ వచ్చు గంధర్వకి
న్నరగానంబుల తానమానముల నానందంబు నొందించుచున్
దిరమౌ నొక్క విలాసమందిరము గాన్పింపంగ వీక్షించుచున్. 79

క. లోపలఁ జనిచని హరినీ
లోపల కురువిందకందళోజ్జ్వల కనకా
లోప లసద్రచనాజా
లోపలలితమైన యొక్క యున్నతవేదిన్. 80

సీ. కౌస్తుభమణి గన్న కనకపు బొమ్మనా
వనధికన్యక యురంబునఁ జెలంగ
విమలాదికాంతలు వెన్కఁ గంకణనిక్వ
ణము మించ వింజామరములు వీవ
నిల్చయు నీళయుఁ బాదనళినముల్ గుబ్బచ
న్బటుపులఁ జేర్చి యందముగ నొత్తఁ
దెలిదమ్మిరేకుల తేటఁ [3]జాటఁగఁ జాలు
[4]వాలుగన్నులు కృప నేలుచుండ

1 సత్పురుషులు_ఆ. 2 మీఱెడు_ఆ. 3 జూపఁగజాలు_ఆ.
4 వాలుగన్నులఁగృప వ్రేలుచుండ_ఆ.

గీ. మాటికిని శేషనిశ్వాసమారుతములఁ
గుందనపుఁ జేలచెఱఁగు లంకంచ [1]గదల
మృదులతరభోగభాగంబు మీఁదఁ బవ్వ
ళించి చిఱునవ్వు చెక్కుల నించువాఁ. 81

సీ. మకరతశ్యామకోమలవిగ్రహమువాని
మకరకుండలదీప్తిమహిమవాని
మకరాంకకోటినిన్మధుర[2]రూపమువాని
మకరాకకోమలస్మంబువాని
మకరధిచ్చక్రధీమకరాంబుజమువాఁ
మకరార్కదుస్సహమహమువాని
మకరందనిష్యందమానితోష్ఠంబవాని
మకరాదిఁబాయు నాపమువాని

గీ. మకరతోరణరుచిహారనికరసంగ్ర
మకరభుజమధ్యగృహరమాపరిహితముఖ హి
[4]మకరవికసద్భగుత్పల ప్రకృతివాని
నింధిరాపతిఁ జూచి యూనంప మొంచె. 82

గీ. మేనులంతయుఁ బులకింప మౌను లపుడు
వినయభయభక్తిసంభ్రమాన్వితమనస్కు
లగుచు దండప్రణామంబు లాచరించి
నించి యిట్లని పొగడి రన్నిలవరు. 83

దండకము :- శ్రీ భామినీ మాని నీకాసనాభోగ [5]భోగాతిభాస్వచ్ఛజామధ్య
[6]మధ్యందినార్కార్చి రాధ్యా ధికాఽధ్యేలప్రభాజాల జాలంధరోడ్యాణ
బంధానుసంధాన సంభేదనానంది కర్మంది హృన్మంది రోద్యన్నిధిధ్యాపనా వాసనా
మూలకందా నమవ్యక్త పాశీముకుంపా ముకుంపా సదానంద గోవింద బృందా
రకశ్రేణి మాణిక్యకోటీరకోటీరుచిస్నిగ్ధముగ్ధాంఘ్రి పంకేరుహోద్భాసమానా

---

1 కదలఁ_ఆ. 2 దేహము_తా. 3 వేయి-ఆ. 4 మకరస దృగుద్భటద్విలత్ఫ్రతివాని_ఆ.
5 భాగాతి_ఆ. 6 మధ్యందినార్కార్బుదాధిక్య_తా.

సమానాధి[1] కావస్థితింబాయు నీమాయ చందంబు డెందంబునన్ యోగిబృం
దంబు గానంగ[2]లేరన్నచో నున్న చోద్యంబు లింకేటికిన్ బుజ్జవం బొప్పగా
బొజ్జలో నొక్క, పజ్జన్ జగజ్జాలమున్ మాటి యొక్కొక్కమా[3]టీవు మున్నీ
టిలో(జిన్నిపాపండవై యుండియున్ వెంటియున్ హేమగర్భాండ
భాండంబు లొండొండ నీ రోమకూపంబులన్ దండతండంబులై కందు
కంబుల్వలె న్నింటియాడన్ విరాడ్రూపమున్ [4]జూపియున్ జోటివై వారి
కాశింద్రయాచోరకుంజీరియున్ మేటితామేటివై మూపునన్ మందరగ్రావమున్
మోచియున్ ఘోణివై కొమ్మునన్ బూని యీ క్షోణిరక్షించి మాయాతి
దక్షున్ హిరణ్యాక్షు శిక్షించియున్ సామి హర్యక్షమై నీ పదాపేక్షమైయున్న
ప్రహ్లాదు నాహ్వానమున్ బాపు దుష్ప్రాపు నానాదురాలాపు [5]మున్మాపుదగ్రాంశు
జాగ్రన్నఖాగ్రమ్ములన్ జించియున్ బొటివై మెటి వై లోచనిం గిటియున్
ఖర్వాకారమున్ బూని దోర్దర్పఖ్యాతి[6]సంవర్గితోద్దండతన్ రాచతండంబునన్
గండ్రగొడ్డంట మయ్యేడుమాఱుల్ వడిన్ జెండియున్ రామరూపంబునన్
భీమచాపంబుచేతన్ దశగ్రీవు నుగ్రాహవక్రీడ నోడించియున్ సీరివై మీటి
వై రక్రియాలంబ ఘోరప్రలంబాదిదైతేయజాలంబు నాలంబునన్ దోలియున్
వృష్ణివంశంబునన్ జిన్ని కృష్ణుండవై నంద గోపాంగనానంద ముప్పొంగ
వ్రేపల్లెలో నెల్లెడన్ గొల్లయిల్లాండ్రయుల్లంబుగొల్లాడియున్ బుద్ధభావంబునన్
దానవీ మానవీరవ్రతాచారమున్ భంగ మొందించియున్ జంద్రసూర్యాగ్ని
వాతాంబుభాదిప్రకారంబులున్ జంగమస్థావరాకారభావంబులున్ దాల్చి
యింతింతనారాక లోకంబునందెల్ల నంతర్బహిఃపూర్ణుడౌ నిన్ను నీ రూపు
వాడంపు దర్కించగా నెట్లు.....వచ్చునో యచ్యుతా నీ యనంతావ
తారంబులన్ దారకబ్రహ్మసిద్ధాంతమున్ శ్రాంతమున్ గోటికందర్ప సౌందర్య
ధుర్యంబు సత్కాంతిమాధుర్యమున్ నిర్వికారంబు వేదాంతసారంబు
సీతాసహాయంబు నీలాంబుదచ్ఛాయమున్ శక్రవేదండశుండాల సద్బాహు
దండాంచితోద్దండకోదండమున్ లేఖలోకద్విషన్మండలీ ండనోచ్చండమున్
చండమార్తాండకోటీ సముద్దామధామంబు శ్రీరామరూపంబునన్)నిల్చి నీ పాద

---

1 కత్వస్థితిం—ఆ. 2 లేరన్న చోద్యంబులింకేటికిన్—ఆ. 3 ఱుబ్బు ఆ. 4 జుట్టియున్—ఆ.
5 ముమ్మాపుదగ్రాయసోగ్రాతి జాగ్రన్నఖా—ఆ. 6 సంవరణో—ఆ.
* ఈ భాగమంతయు పూర్వముద్రణమున లేదు.

సేవల్ ప్రసాధింపుమో దేవతాసార్వభౌమా పవిత్రైకనామా ఘనశ్యామ
శ్రీరామ హస్తైకృతశ్రీ విహస్తేంద్రవైరీ సమస్తే హితార్థప్రదానా నమస్తే
నమస్తే నమస్తే యటంచున్ నుతింపన్. 84

క. అమ్మునుల నుతిరవమ్ముల
నెమ్మన మలరంగ నపుడ నీరజనాభుం
డమ్మణిమయ మందిర మ
ధ్యమ్మున మున్నట్లయుండి యాశ్చర్యముగన్. 85

సీ. బాలాతపము నింగిపై బర్వుగతి గటి
విలుగట్టు వన్నియ వలువ [3]వెలయ
దృక్కోణ కరుణాబ్ధి కెదురెక్కు మకర యు
గళమన మకరకుండలము [4]లలర
గళశంఖ [5]మీను చొక్కపు ముత్తియంబుల
లీల నక్షత్రమాలిక చెలంగ
బాణిపద్మంబుల రాణించు నాళంబు
లనగ గోవిందసాయకము లుండ

గీ. [6]మది వెడలి నిల్చి చంద్రబింబం బనంగ
నురమునందున గౌస్తుభ మొఱపు నెరప
బచ్చరామానికపు జిగి పగటునంగ
నమర వారలమ్రోల ప్రత్యక్షమయ్యె. 86

క. ప్రత్యక్షంబై కనుగొని
ప్రత్యక్షరవిలసదమృతరసయుక్తములౌ
నత్యంత సుమధురోక్తుల
నృత్యన్మణి[7]దశనకాంతి నెఱయం బల్కెన్. 87

---

1 హస్తీకృత – తా. 2 నమస్తే – ఆ. 3 మెఱయు – తా. 4 లమర – తా.
5 మునను – ఆ. 6 మబ్బు – తా. 7 కుండలుండయి దయం బలికెన్ – ఆ.

గీ. పరమపావనమైన మీ పారమార్థి
కస్తుతికి నిచ్చ మెచ్చితి గలశజలధి
యందుఁబలె నేను మీ మానసాంతరమున
నెపుడు వసియింతుఁ జనుఁడు మునీంద్రులార! 88

గీ. అనుచు హరి [1]పల్కఁగావిని మునివతంసు
లద్భుతోత్కృష్ట హర్షాబ్ధియందుఁ దేలి
యింత కరుణాంతరంగుడవే యటంచు
మఱియు మఱియును ప్రొక్కి రమ్మాధవునకు, 89

వ. ఇవ్విధంబున నమ్మహర్షులు [2]సహర్షులగుచు నకారణకరుణాపరాయణుం
డారాయణు సేవించి తన్మూర్తి భావింపుచు నప్పాలకడలి వెడలి తత్పయో
నిధాన సుధాతరంగ[3] ఘటఘటాయితవర్షిణి గగనతరుస్పర్ధి వేలా వనమాలా
ప్రసవజాల[4]లోలంబకప్రాలంబానుబంధిమందరగంధవహడింభ సంభ్రమ[5]కేళీ
పచేళిమ సస్యలోకంబగు శాకద్వీపంబునకు వచ్చి యచ్చట నిశాటనోరుశృంగ
బలభద్ర శతకేసర దేవపాలంబులను పుణ్యశైలంబులు మెట్టి, యందులం జని
యించి ప్రవహించు ననఘయు నాయుర్వయు [6]నపరాజితయుఁ [7]బంచపదియు
సహస్రద్యుతియు నిర్జరద్యుతియు ననుఁ నిమ్నగలఁ దానంబులు గావించి
[8]దధిమండల సముద్దండగండకావశిహిండనోచ్ఛలితఖండ శీకరషండ తాండవ
గగనపుండరీక భ్రాంతిసంబోధియగు దధిమహాంభోధి యుత్తరించి, పంచా
శ్చరీ ప్రపంచిత పంచవదన సాక్షాత్కార నిర్వంచన పంచజనోదంచితం బగు
క్రౌంచద్వీపంబు [9]సమీపించి తదభ్యంతరంబున వర్ధమానోపబర్హణనందోప
నందన సర్వతోభద్రాదిసీమా భూమీధరంబులు దర్శింపుచుఁ దత్పార్శ్వంబుల
నభయయు [10]నమృతౌఘయు నార్యకయుఁ దీర్థవతియు ననుఁ నదుల నాడి
యనంతరంబ నిరంతరాజ్యరసచ్ఛరణ పిచ్ఛిల కుక్షిగతకులక్షితిధరాగ్ర లగ్న
మహీరుహాఫలగ్రహణ మోహాకోహ ముహుర్ముహుశ్చ్యవమానజలమానవ

---

1 పల్కఁటయు—ఆ. 2 సహాసహర్షులగుచు—ఆ. 3 ఘటావికటాయిత—తా.
4 లంబికదంబక—తా. 5 విలాస—ఆ. 6 సరోంతయు—ఆ. 7 బంచవటియు—తా
8 దధిమండ మండలగ్రాస పీచండిల సముద్దండ గండకవాల హిండనోచ్ఛలిత—తా.
9 నకుడిగి—ఆ. 10 నమృతాగయు—ఆ

డింభ సంరంభావలోకన కుతూహలపరిహాసద్వారుణపుర తరుణీవారపూరితో
దయపారంబగు ఘృతాకూపారంబు దాటి, యంబరచుంబికుశస్తంభాగ్ర
జాగ్రత్పతత్రకరపత్ర నిర్భిన్నజలధరగర్భ గళితనిస్తులస్థూల ముక్తాఫలకలిత
నిజాంగ సందోహసందేహకృతానుధావనవనతాగ్రచూడ[1]కగ్ర తరోన్నగ్ర
కంఠస్వరాగ్రేడిత వివిధ పత్రరథజాల కోలాహల కాంతప్రాంత కాంతార
దురాపంబగు కుశద్వీపంబున కేతెంచి, తదంతరంబున మందరగిరికందరా
మందిరుండగు నిందుశేఖరు సేవించి, యాచెంగట్ం జతుశ్శృంగకపిలచిత్ర
కూటద్రవిణాది ధరణీధరంబు లవలోకింపుచు రసకుల్యయు మధుకుల్యయు
మిత్రవిందయు శ్రుతివిందయు వేదగర్భయు ఘృతాచ్యుతయు
మంత్రమూలయు నాదిగాఁగల మహానదులం గ్రుంకి, ముదంబు గదుర
[2]మదిరాస్వాదనోన్మత్త చిత్త పరస్పర స్పర్ధారంభ శుంభదంభోమహిష
నిష్ఠుర శిరోఘట్టనత్రుటిత పరుషపాషాణ కఠిన విషమ విషాణకోణ శకలశ్రేణీ
పాణింధమ సమ సమయ సముత్పత ద్ఘుర్ఘుర జ్ఝర జరత పాతీన పటల చటుల
ప్రభా ధగద్ధగిత దిశావారంబగు సురాపారావారంబు నుల్లంఘించి, పల్యణుం
బొగడుచు శాల్మలీగుల్మ లీన పరిణతఫల విశీర్ణ పలాయమాన స్థూలతరతూల
ఖండ పాండురాభ్ర విభ్రమాపాదిత శరత్సమయోత్సవాలోకన విజయయాత్రా
రంభి తత్రత్య కుంభినీధవ బంధుర దుందుభిస్వన సంబోధిత ద్రోణక్షోణిధర
గుహా కుహరనిద్రాణ కంఠీరవ కంఠరవ [3]స్తంభిత దిక్కుంభి కోపంబగు
శాల్మలీ ద్వీపంబున కవతరించి, యా సరస స్వరస శతశృంగ వామదేవ
కుంద ముకుంద పుష్పవర్షాది మేదినీధరంబులు దర్శింపుచు, నాదండ నుద్దండ
పాపచ్ఛటా చ్ఛేదనంబులు సేయు ననుమతియు సినీవాలియు సర్వతియు రజ
నియు రాకయు నందయు నను తరంగిణుల మునింగి యుప్పొంగి నుతింపుచు,
నిరంతర మధుర మధురసాసారసమృద్ధి వివృద్ధతర భోగ జడధీవ సంపర్క
పనోదన[4]శర్కరాప్రాయాంతరీప సంతతవ్యావర్తనచరజ్జరదజగరనికర భూరి
ఫూత్కార జాతవాతోద్ధూతభూధర వ్రాతకందళితకందుక ఖేలనాచరిత ఖేచరాక్షి
మోదంబగు నిర్ఘోదంబుఁ గడచి నడచి, బంధురస్కంధపటల నటజ్జటా
చ్ఛటాచ్ఛది డిజ్మండలా ఖండితాఖండ [5]తాండవోద్దండ ఖండ

1 కగ్రతరనగ్ర-ఆ. 2 మదిరాస్పదోన్మత్త-ఆ. 3 స్తంభితారికుంభి-ఆ.
4 శర్కరాప్రయాత—ఆ. 5 తాంగవఖండపరశు—ఆ.

పరశురేఖావిడంబన డంబరాభ్రంలిహ షహో లక్షిత హిరణ్మయ
పక్షంబగు పక్షద్వీపంబునకు వచ్చి, యచ్చోట మణికూటవజ్రకూట
జ్యోతిష్మ దింద్రసేన సువర్ణ హిరణ్యప్రీవ మేఘమాలంబులను
సేతుశైలంబులుచూచి, యరుణోదయ నాంగిరసయు, సుప్రభాతయు
సత్యంభరయు ననునదులం దీర్థంబులాడి యవ్వలం [1]గదలి మాద్యత్తిమి
తిమింగిల ధ్రువీగాధ సలిలోపరి పరిఢౌకమాన జరఠ గూఢపాత్రప్రకల్పితాపూర్వ
మధ్యస్థల స్థూలతర తరంగ[2]సంఘ నిర్ణిద్రంబగు లవణసముద్రం బతిక్రమించి
మహామేరు క్షోణిధర దక్షిణతటలక్షిత జంబూవృక్ష గళదసదృక్షఫలప్రవాహ
మరుత్తరంగిణీ పంకాయమానాకలంక జాంబూనదసంపాదితాగణ్యపుణ్యస్వరూ
పంబగు జంబూద్వీపంబు ప్రవేశించి యంత 90

సీ. మలయశైలనితంబవలయచందనలతా
నిలయవైభవము పరించుకొనుచు
మంగళప్రస్థాక్షరంగలగ్నమనోజ్ఞ
శృంగలక్షణము లీక్షించుకొనుచు
నైనాక వివిధప్రసూనాకరానూన
నానా కటక కాననములు గనుచు
హల్లకాచల సరోహల్లకామోద సం
వేల్లితానిలము సేవించుకొనుచు 91

గీ. గుతుక మొప్పంగ మటియుద్రికూటచిత్ర
కూట మణికూట వృషభ[3]కాకుభ మహేంద్ర
వారిధారేంద్రకీల పర్వతము లెల్ల
మెట్టి తత్పుణ్యభూములు చుట్టి చూచి. 91

క. చనిచని కాంచిరి విద్రుమ
వనరాగద్విగుణితాంబువర్ణముచేతం
గన నొవ్పు తామ్రపర్ణిన్
వనధివరవర్ణినిన్ నవశ్రీపర్ణిన్. 92

1 మదలీఢ విగాఢ సలిలోపరి—తా. 2 సంగ—ఆ. 3 కకుభ—తా.

గీ. కాంచి యిది పాండ్యభూపాల కాంచితమగు
కేళిదీర్ఘిక యిది మంచి కెంపురాలు
గలుగుచుండెడు గని యిది కలశభవుడు
నిత్యసంధ్యావిధులు దీర్చు నెలవటంచు. 93

వ. అందు నందఱుఁ దీర్థంబులాడి, 94

క. ఆ తామ్రపర్ణి చెంగట
నాతామ్రప్రచుర కిసలయద్యుతి నవసం
1జాతామ్రవనములను వి
ఖ్యాతంబై మించునట్టి గజతీర్థంబున్. 95

వ. కనుంగొని తత్తటంబున నిల్చి యందఱు నానందంబుతోడ 96

సీ. లాలిత బాలశైవాలజాలచ్ఛాయ
నీలకాయంబు పన్నియఁ బొసంగఁ
బైనిండఁ బర్విన పద్మపరాగముల్
హళఁదితాపిత చాయ ననుకరింప
నగ్రజాగ్రద్వినీలాంబుజాతశ్రేణి
చూచిన లొంటంపు జాడ నమరఁ
బార్శ్వతటోడీన పక్షినావంబుల
మంటాఘణాకార గరిమఁ దనుప

గీ. మారుతోద్ధూత శీకర మండలంబు
ఘన వమధు విభ్రమముఁ దెల్ప నవవ్రతముఁ
2దనరు గజతీర్థపవము సాక్షముగఁ జూపె
నద్భుతంబుగ నీ సరోజాకరంబు. 97

క. అని పొగడుచు నాచెంగట
ననుపమ తపమునఁ జెలంగు నాత్రేయుండన్
మునిఁ గని యాతీర్థాగమ
మనఘూ వివరింపు మనుడు నతఁ డిట్లనియెన్. 98

1 జాతామ్రవరణముల—ఆ. 2 దనరు గజ తీర్థమనుట—ఆ.

చ. కరిణులు గొల్వ నొక్కొకరి గటపు వేడుక దొల్లి భూధరాం
తరమున కందరాటవుల దాపుల మేపులు మేసిమేసి మై
బిరుసుగ నెండవేడిమి దపింపగ దెప్పరమైన [1]దప్పిచే
దిరుగుచు నెందు నీరు గల తెంకులు గానక దీనకంఠమై. 99

క. [2]మన్నిల రేగగ నేనుగు
మన్నిక డడవి బడి యెండమావులు ద్రావం
గన్నఱ బఱచుచు నడియా
స న్నొగులుచు వ్రాలి సోలి [3]జాలింఁడుచున్. 100

ఆ.వె. కొన్ని పెంటి యేనుగులు దాను జోక్రయై
మూక దప్పి డప్పి మోము లెండ
జల్లగాలి జాడ మెల్లన యరసి యా
సరసి [4]దరిసి యింపు బెరసి యంత. 101

క. కడుపులు నిండగ జలముల్
పడి గ్రొలెం దొండములను వారక నరసిన్
బుడబుడ మంచుచు బ్రక్కల
గుడియెడమకు జల్లి కొనుచు గుంభీంద్రంబుల్. 102

క. నింకార జలము ద్రావియు
వెండియువెండియును [5]గడుపు వెలితిగ బైపై
నొండొండ క్రోలి జలరుహ
షండమ్ముల[6]తోడ గ్రీడ సల్పుచునుండన్. 103

క. మకరం బొక్కటి యక్కరి
గిమురింపుచు వాడి కోఱగిబళ బళమల్
పెకలించిన నించుక కద
లకయుండం బట్టి బిట్టు లావడరంగన్. 104

---

1 దప్పికం—ఆ. 2 మన్నుఱు-ఆ. 3 సంపడి—తా. 4 దరిని—ఆ.5 మడువు—తా.
6 చేత—తా.

ఉ. పట్టిన నగ్గజేంద్రమును బాదములఁ బెకలించి చూచి యి
ట్టట్టు చంలింపరా కతిభయంబున మస్తకముం దటంబులన్
గొట్టుచుఁ గూఁతవెట్టుచును గుంభయుగాంతరసీమ హస్తమున్
బెట్టుచు నార్తిహారి హరిఁ బేర్కొని యుచ్చతరస్వనంబునన్. 105

ఉ. ఓహరి యోదయాంబునిధి యోభవబంధరుజాపహా మహా
దాహముచేత నంబువులు ద్రావఁగ నిచ్చటఁ జేరి యీ జల
గ్రాహముచేతఁ జిక్కువడి గాసిలితి న్నను గావవే యసం
దేహముగాఁగ నీవ యిట దిక్కుసుమీ ఖగరాజవాహనా ! 106

క. అని పల్కెడు కరి మొఱఁ దా
వినియెనొ వినలేదొ యింత విస్మయముగ నం
తన దీనభక్తరక్షణ
ఘనుఁడు మురాంతకుఁడనంతకరుణ దలిర్పన్. 107

సీ. తను బిల్చినప్పుడ విని లోనుపడెనంచు
మకరంబు కరి రేకు పడఁజునొక్కొ
విభుఁడు గల్గిన మొఱ వినఁడె లేఁడని చంతి
జడిసి ప్రాణము[3]లేడ విడుచునొక్కొ
యార్తుల రక్షింతునని పల్కుచుండెడు
బిరుదు నేఁటికి లేక జరగునొక్కొ
యుంకించి వైచిన యురవడి[4]నేనియుఁ
జక్రంబు [5]నక్రంబుఁ జఱచదొక్కొ

గీ. యనుచుఁ దార్క్ష్యుండు మది మీటి చనఁగ వాగె
నిటికి యొత్తుచు నచ్యుతుఁ డేఁగుదెంచెఁ
దనదు [6]దర్శనమును సుదర్శనము నపుడు
చక్రపదనక్రముల నొక్కసారెఁ బొదువ. 108

---

1 స్వరంబునన్_తా. 2 డునంతఁగరుణ_తా. 3 లేడ_తా. 4 నెంతయు_తా.
5 వక్రంబు_ఆ. 6 దర్శనమాసుదర్శనము_తా.

క. హరిగరుడుల రుచు లత్తటి
సరిగా నొండొండ తీవచాలుగఁ దగ నం
బరమునఁ గన [1]మెపుడును గం
ధరమణి [2]ధనువులని యాత్మఁ దలఁచిరి వేల్పుల్. 109

క. కరి తలఁచుట మునుపో హరి
కరితలఁ గర మిడుట మునుపొ [3]కాదొనని యొం
డొరులం బలుకుచుఁ దలఁచిరి
యరుదుగ సుర లలికరంజితాంజలు లగుచున్. 110

క. చక్రపదసార్వభౌముని
యాక్రందనరవమునందు నైక్యము నొందెన్
జక్రికరచక్ర [4]విదళిత
నక్రాగ్రరవంబు వెఱఁగునన్ సుర లుండన్. 111

క. హరి హస్తస్పర్శనమునఁ
గరియును గరిభావ మెడలి గంధర్వుండై
సురమార్గంబున నాయం
బురుహాజున్ భక్తరక్షుఁ బొగడుచుఁ జనియెన్. 112

గీ. నాఁటగోలెను గజతీర్థనామ మొదవె
నీ సరోవరమునకు మునీంద్రులార
యిందుఁ గ్రుంకిన జనులకు నిందుధరుని
కంటె మిక్కిలి సంపద గలుగుచుండు. 113

వ. అనిన విని యక్కరివరదుని మహత్త్వంబు చిత్తంబుల హత్తి నృత్తంబు లాడుచుండ. 114

---

1 మెన్నడు—తా. 2 ధనువనుచునాత్మ—తా. 3 కాదగు—ఆ. 4 విదళన్నక్రాగ్ర—తా.

సీ. పండె మిమ్మని లక్ష్మి [1]పంతంబుతోనన
నెద కౌస్తుభ మెడల్చి [2]పదరి వైచి
పడతి పాదములందు బావలు గదియింప
దొడిగియు దొడుగక తొలగ ద్రోచి
కదిసి విష్వక్సేను కైదండ యొడిసియు
గడువేగ మడరంగ గడకు నూకి
బరిమేని గరుడుని నురువడిమై నెక్కి
పదపదమని సారె పన్నె నోకి

గీ. సురలు గని మ్రొక్క నసురులు సురిగి స్రుక్క
జక్రమున నక్రశిరమును జక్కు చేసి
హస్తమున హస్తి [3]మస్తంబు మస్తరించి
వెలయు శ్రీహరి శుభము గావించు మాకు. 115

క. అని పొగడుచు నా తీక్ష్ణం
బున దానములాడి వెడలి మునిశేఖరు ల
వ్వనజాక్షభక్తరక్షణ
ఘనకథలు నుతించుకొనుచు గౌతుక మెసగన్. 116

మ. ఇభతీర్థంబటు దాటి యవ్వల మునుల్ [4]హింస్రత్విషాసాంద్ర చం
ద్రభటాభంగ[5]ఘటానటాయితము లానందంబు [6]నొందింప ద
చ్ఛుభవారిం దనువుల్ దొలంచి [7]యవటన్ సొంపొందు నింద్రోపల
[8]ప్రభలన్ వెల్గెడు బాలకృష్ణు విభవ భ్రాజిష్ణు సేవింపుచున్. 117

క. సీతాపతి దోర్వైభవ
కేతువు దశవదనమథన ఖేలైకకథా
హేతువు తాపసజనజీ
వాతువు సేతువును జూచు వాంఛలు పెలయన్. 118

వ. [9]అవ్వలనం జని రనిన విని యమ్మహర్షు లత్యంతహర్షంబునం [10]దరహ
సితవదనులై యనంతరవృత్తాంతంబు వివరింపుమని యడుగుటయు. 119

---

1 పాల్గునితోడన్న_తా. 2 యదర_ఆ. 3 హస్తంబు_తా. 4 హిరత్విషా_తా.
5 ఘటీ_ఆ. 6 నొందింపగా_ఆ. 7 యవలన్_ఆ. 8 ప్రభుదేవప్రభు_తా.
9 అవ్వలం_తా. 10 దరువాతి వృత్తాంతంబు_ఆ.

మ. భువనాపూర్ణపిచండ చండదనుజాంభోజాతవేదండ దం
డ వినమ్రామృతకుండ కుండలిపఖట్మావై భవాఖండ ఖం
డ విధూత్తంసకకాండ కాండకుహరాండద్దామమార్తాండ తాం
డవితోద్దండశిఖండిమండలవిభా డంబాంబుదోజ్జృంభణా. 120

క. బంహిష్ఠ నిష్ఠురాఘగ
సంహతిసంహృత నిశాటయూటమహీభృ
త్సింహ! సతతోపనిషదుప
1బృంహితమూర్తీ! నతార్తిభేదనకీర్తీ! 121

పంచ చామరము.

ఘనాఘనాభ తారకప్రకాశ భక్తరంజనా
జనావనా భుజాగ్రచక్రజర్జరత్పలాశనా
దినాధినాథయూథతేజ దిక్ప్రసిద్ధశాసనా
సనాతనా సుధామృగేంద్రచంద్రజిద్యశోఘనా. 122

గద్యము.

ఇది శ్రీరామచంద్ర సాంద్ర కరుణాకటాక్షలబ్ధ సిద్ధ సారస్వత విశేష నిరర్గళ[2] వాగ్వైభవశేష, సరససాహిత్య కళాభోజ, సత్యసంభూషిత ముఖాంభోజ, సకల సామ్రాజ్య ధౌరేయ,* (నిత్య విత్తర్దిధారాధేయ) [3]నిరంతరాపాదితాన్నపాత్ర సంతోషిత ప్రతిదివస[4] పంచాశత్సహస్ర భూసుర, బహువారావర్తిత మహాదానవైభవానర్తిత కీర్తిభాసుర, నిజనామాంకిత కనకాంకిత వస్తు సమగ్ర బహుళాగ్రహార భూషిత చోళధరామండల, నిఖిలభోగ విభవ నిర్జితాఖండల, సాధిత సముద్రాంతర ద్వీప, పరనృపాల[5]సంస్తుత ప్రతాప, నేపాళ భూపాలసాపనాచార్య, కర్ణాటరాజ పూజనీయ ధౌరంధర్య, రామసేతు శ్రీరంగ విజయరాఘవపుర కుంభకోణాది దివ్యస్థల ప్రతిష్ఠాపిత రామభద్ర, సర్వజన, సంభావిత గాంభీర్యముద్రావినిర్జిత సముద్ర, సదాశ్రితభరణ దీక్షాదక్ష, దక్షిణ

---

1 బృంహితవేదైకమూర్తి భేదనకీర్తీ. 2 వాగ్వైభవాశేష-ఆ. 3 నిరతావారితాన్న-ఆ.
4 చతుర్వింశతి సహస్ర-తా. 5 సంస్తవ్య-తా.
*పూర్వ ముద్రణమున లేదు.

సింహాసనాధ్యక్ష, రాజాధిరాజ సన్ను తాసాధారణశౌర్య, దిగంత ప్రసిద్ధ తరౌదార్య, సుజ్ఞానజనక, సతత సంసేవిత జనక, పోషిత విద్వత్కవియూథ, భువనశోభితగుణసనాథ, [1]బలవత్పరిపంథి గృహీత సామంత మహీకాంత విమోచన శ్లాఘనీయ బాహాబల, మూర్తిమాంబా గర్భశుక్తిముక్తాఫల, చిన చెవ్వయాచ్యుతనృపాలపుత్ర, సజ్జన స్తోత్రపాత్ర, రూపరేఖావిజిత కుసుమ సాయక, సకలధర్మ సంధాయక, రఘునాథనాయక ప్రణీతంబైన వాల్మీకి చరిత్రంబను మహా ప్రబంధమునందు ప్రథమాశ్వాసము.

---

1 బలపత్పరిగృహీత-ఆ.

వాల్మీకి చరిత్రము

ద్వితీయాశ్వాసము

క. శ్రీకాంతాకుచభద్ర
శ్రీకాంతభుజాంతరాళ శీతలకరుణా
లోకప్లావితనత యత
సీకుసుమ[1]శ్యామధామ శ్రీరఘురామా!

వ. అవధరింపు మప్పర్వతుం డమ్మునుల కిట్లనియె నవ్విధంబున నమ్మునీంద్రు లానందంబున.

సప్తర్షి తీర్థసందర్శనము

క. దక్షిణదిగ్భాగమునఁ బ్ర
దక్షిణగతి నరిగి యరిగి దర్భశయనమున్
వీక్షించి సేతుమూలా
ధ్యక్షున్ శ్రీరాముఁ గొలిచి తద్దయు వేడ్కన్.

చ. చక్రతీర్థంబున స్నానంబు గావించి
జేతాశవారిధి స్నాతులగుచుఁ
బాపవినాశినీప్లావనం బొనరించి
సీతాసరస్సునఁ జెలఁగి యాడి
మంగళతీర్థసంపర్క మానందించి
యమృత[2]వాపికను దేహములు దొలఁచి
లక్ష్మణతీర్థఖేలనమున నలరుచు
రామ[3]తీర్థాంబుపూరములఁ గ్రుంకి

---

1 సమానధామ_ఆ. 2 వాటికను_ఆ. 3 తీర్థంబు-ఆ.

గీ. శంఖచక్రజటాతీర్థజలములందుఁ
దానములు సేసి గంధమాదన[1]వసుంధ
రాధరసుగంధవనమందరసుఖగంధ
వాహములు దేహముల శ్రమవారిఁ గ్రోల. 4

మహాస్రగ్ధర. చని మౌనుల్ కాంచి రంతన్ సరభసవిసరత్సాంద్రవీచీమరీచీ
[2]జనితాకాండాంధకారస్ఫగితదశదిశా[3]చక్రఖద్యోతవిద్యో
తనకృత్పాతీనయూటోత్తరశతరదృగంత ప్రభాఁ [లాతబిభ్య
ద్ఘనభిత్కూర్మాణవేలాంగణవనవిచల...ధ భద్రున్ సముద్రున్. 5

క. క్రొంచి మహీమహిళామణి
కాంచిన్ గల్లోలలోల కాంచనవర్ణ]
కాంచితపాతీనఘటా
చంచలితనములు సారెసారెకుఁ గనుచున్. 6

గీ. వెండియును వారలు హనుమత్కుండమునను
బ్రహ్మకుండంబునను దీర్థరాజమైన
కోటితీర్థంబునను ధనుష్కోటియందుఁ
గ్రుంకు లిడి రామలింగంబుఁ గొలిచి నిలిచి. 7

క. [4]ఆలంకము నంబుధిమ
ధ్యాలంకారప్రకారదాకారమునం
గ్రాలు నల రామసేతువు
నాలోకించుచు మునీంద్రు లతిహర్షమునన్. 8

చ. పరిసర విద్రుమద్రుమవిభాపటలంబుల డంబు నల్దడన్
బొరిఁబొరిఁ గప్ప నొప్పె రఘుపుంగవసేతువు సూడుమో మునీ
శ్వరకులచంద్ర! యీ జలధి [5]వైవలినీతతి మెచ్చుఁ గెంపురా
సరిపెణ మేన నీటు గన జండెపువాటుగ [6]వై చెనోయనన్. 9

---

1 సుగంధ, మందర సుగంధ వనమందమందగంధ, వాహముల దేహముల శ్రమవార్చి
క్రోల—ఆ. 2 జనితోద్గాఢాంధకార—ఆ. 3 చక్రకద్యోతి-ఆ. 4 ఆలంకాపాథోమధ్య
లంకార—ఆ. 5 యిచ్చ—ఆ. 6 సైనగో—ఆ.

క. బిట్టురువడి [1]నీరేను(గు
లిట్టలముగ(బోర వరుణు(డెప్పుడు నడుమన్
గట్టించిన తెట్టన నీ
కట్ట సెల్లంగెడును బారికాంక్షీప్రవరా! 10

క. వారిధి రంగస్థలమున(
జేరి తరంగంబులనెడు జెట్టులు పైపై(
[2]బార(గ నడుమన్ బలు [3]పిరి
సారించిన సరణి సేతుసరణి చెలంగెన్. 11

క. ధరణీ తరుణీమణి కం
బరమగు నీయంబురాశి మధ్యంబున స
బ్బురపు నెఱికయన సేతువు
కర మలరెడు వివిధతరునికరదంతుర మై. 12

క. ఆలోకించితె సేతువు
నాలోకాలోక మహి[4]జయాంకోజ్జ్వలమా
పౌలస్త్యజయస్తంభము
వ్రాలి జలధి(దేలియాడు వగ(గనుపట్టున్. 13

గీ. భోగికులపతి [5]సంతతభూమివలయ
వహనజాతపరిశ్రాంతి వదల నుదధి
పైకి(దేలుచు([6]దన సంధిభార్గ మెడల
నిగుడెనోయన సేతువు దగె [7]మునీంద్ర! 14

ఉ. ఈ వనరాశి మీ(దట శయించిన మాధవు([8]గౌ(గిలింప నిం
పావహిలన్ మహీమహిళ యాదట(జా(చిన హస్తమో యనం
గా విలసిల్లెడున్ గలితకంకణనాదము లించ రాఘవ
క్ష్మావరసేతు వెంతయును గౌతుక మిచ్చుముసీంద్రచంద్రమా! 15

---

1. నూతేను(గు—ఆ. 2 బోరంగనడుమ—ఆ. 3 బరి, వారినగతినొప్పె నేతు బంధముగంటే—తా. 4 ధరాకోంచలమా—ఆ. 5 సంతతి—ఆ. 6 దను—తా. 7 నరేంద్ర—ఆ 8 గౌరవించియింపావహిలన్—ఆ.

క. అని యిటుల వివిధగతులన్
వననిధి ఘన సేతుమహిమ వర్ణింపుచు న
మ్మును లచటు గదలి బహు
పుణ్యనదులు వనములను [1]దాటి యరుగుచునుండన్. 16

మ. కననయ్యెన్ బురరత్న మొక్కటి వియద్గంగాతరంగానుషం
గ[2]నటన్మంపరగంధవాహవిధుతాంగశ్రాంత నృత్యద్ధూ
జనమంజీరఝళఝళస్వనితచంచచ్చంద్రశాలావిలా
స నవేందూపలసౌధయూథరుచిసంచన్నాగ్రదిగ్భాగమై. 17

క. అది గని మధురానగరం
బిదిగో తడవులకుఁ గంటి మీ కృతమాలా
నదిఁ గ్రుంకి సోమసుందరుఁ
బదరక సేవింపవలయుఁ బదపదఁడనుచున్. 18

గీ. అరిగి వారలు హేమపుష్కరిణి చెంతఁ
గాంతతరమైన నీపవనాంతరమునఁ
దనరు కర్పూరసుందరుఁ దదుఃశీత
కిరణశేఖరుఁ గని నమస్కృతులు సేసి. 19

గీ. పంచశరభంగ కర్పూరపాండురంగ
మేదుకోదండ ధృతకరమామిత్రకాండ
నాగవరహార కలధౌతనగవిహార
నీకు మ్రొక్కెద మభవ యనింద్యవిభవ. 20

వ. అని సన్నుతించి వెండియుం జతుష్షష్టిలీలావినోదియగు నా
హాలాస్యనాథుని మహిమ భావించి. 21

---

1 గాన నరయుచునుండన్—ఆ. 2- నద—ఆ.

సీ. మునుల కందఁగరాని మోక్షంబు పక్షికి
దయచేసె నెవ్వాఁడు నయ మెలర్ప
వివిధార్థములుగ ద్రావిడసూత్రములు సల
క్షణముగ నెవ్వాఁడు సంగ్రహించె
జంబుకంబులఁ దురంగంబులుగాఁ జేసి
యమ్మె నెవ్వాఁడు పాండ్యాధిపతికి
శ్రుతినిందకులఁ దామసుల శూలవిద్ధులఁ
గావించె నెవ్వాఁడు ఘనతమెఱయఁ

గీ. దట్టఁ దలఁ బెట్టి పట్టెడు [1]పిట్టొసఁగిన
ముసలియవ్వకునై మన్ను మోచె నెవ్వఁ
డట్టి లింగస్వరూపున కఖిలపతికి
సోమసుందరునకు నీడు జోడు గలరె. 22

వ. అని వర్ణింపుచు నవ్వలం జని చని. 23

శా. అంతం గాంచిరి [2]వారు చూడ్కి కనవద్యప్రౌఢ్య దుద్యానముల్
వింతల్సేయుచు నుండఁగా నుభయకావేర్యంతరీపాంతరా
క్రాంతాశాంత విచిత్రగోపుర ఘనప్రాకారసౌధావళీ
ప్రాంతప్రోతమణీప్రభోజ్జ్వల నభోరంగంబు శ్రీరంగమున్. 24

క. కనుఁగొని కావేరీజల
మునఁ గ్రుంకుచు వేదశృంగమును ప్రణవమయం
బును నగు రంగవిమాన
మ్మునకు నమస్కృతులు సేసి మునికులచంద్రుల్. 25

సీ. మంచి తెమ్మెరచూది నించిన గోధుమ
వన్నె పానుపు మీఁద నున్నవాని
వలకే లలాడగా నిలిపి వామకరంబుఁ
జిబుకతోడపైఁ జాఁచి మెఱయువాని
దృక్కోణ ఘనఘృకాంమృతము మీఱెడు లీల
నెల నవ్వు చెక్కులఁ దొలఁకువానిఁ
దన పాదపద్మముల్ దప్పక సేవించు
నల విభీషణుఁ జూచి యలరువాని

---

1 పిట్టొసంగు – ఆ. 2 వారి – ఆ.

గీ. సరసఁ జాయక జయజయ [1]శబ్దముల న
దించు పంచాయుధముల మన్నించువాని
[2]రంగదగణితమణిభూషణాంగ విభుని
రంగవిభుఁ గాంచి చిత్త ముప్పొంగుచుండ. 26

క. దండము లిడి నిలిచి సము
ద్దండఘనశ్యాము రంగధాముఁ [3]బ్రసవకో
దండజనకు నానాజగ
దండ ధురంధరు నుతించి రంచితఫణితిన్. 27

శా. కావేరీ హృదయాభిరామపులినాకల్పాహితల్పంబునన్
శ్రీవామాక్షియు నీవు లోకములు రక్షింపంగనున్నాఁడవే
యోవిశ్వంభర యోకృపాజలనిధీ యోరంగగేహాంచితా
శ్రీవత్సస్తుతవత్స వత్సలత రంజిల్లన్ మముం బ్రోవవే. 28

వ. అని మఱియు మునిపుంగవు లాభుజంగశయనుం గనుంగొని
యంతరంగంబుల భక్తి యుప్పొంగుచుండ, 29

చ. తలకడఁ బాముఁ, జేర్చుకొని దయ్యము నెయ్యము నమ్మి యేటిలో
నెలవుగ నిల్లు గట్టుకొని నీవిటు లుండఁగ నోర్చుచెట్లు మా
వలనగు మానసాబ్జములఁ వాసము సేయము కొఱంత లేదు నీ
యలమట దీఱెడున్ జిను విహంగమవాహన రంగమోహనా! 30

క. అన వారి ముగ్ధభక్తికి
నసయంబును నలరి రంగహరి నవ్వుచు మీ
మనసులలోనన యున్నాఁ
డను జనుఁ డని పలుక నజ్జటూధరవరులున్. 31

---

1 శబ్దములను, మించు పంచాయుధములను నించువాని-ఆ. 2 రంగతరళిత-ఆ.
3 పాశోద్దండజనకు - ఆ.

సీ. పంకజబంధు బింబస్థాయి త్రైలోక్య
మంగళదాయి శ్రీరంగశాయి
సకలజనానందసంధాయి గరుడతు
రంగమయాయి శ్రీరంగశాయి
సహ్యకన్యా తటాంచల[1]కులాయి ప్రపంచ
రక్షణోపాయి శ్రీరంగశాయి
యఖిలదైవతసంసదతిశాయి యగణిత
బ్రహ్మాండకాయి శ్రీరంగశాయి

గీ. నిఖిలజగదింద్రజాలంబు నెఱపు మాయి
యచ్చులకు నెల్ల మొదల నచ్చైన వ్రాయి
కొలుచువారల పాలిటి తలఁపురాయి
రావణానుజదాయి శ్రీరంగశాయి. 32

గీ. రంగనిలయోపవాసంబు రంగనాథ
చరణపంకేరుహద్వంద్వ సంభజనము
జంద్ర పుష్కరిణీస్నానసంగతియును
గలిగె మనలకు భాగ్యంబుకతన నేఁడు. 33

వ. అని పొగడుచు నవ్వలం గడచి యంత, 34

సీ. ఏవీట నిరవొందు నిందుశేఖరుఁ డెపు
బృహదీశ్వరుండను పెంపుఁ గాంచి
యేపట్టణమునకు నేలికయౌ నృసిం
హస్వామి జనకామితార్థభూమి
యే ప్రోలి కెలన [2]నింపెసలారు నీలమే
ఘశ్యాముఁ డిందిరాకాముకుండు
నేనగరమున నిర్హేతుక దయఁ బ్రోచు
సతకల్పవల్లి యానందవల్లి

---

1 నిలాయి - తా. 2 నిడ్డెలరారు - ఆ.

గీ. యెచట విలసిల్లు[1]దగ సుందరేశ్వరుండు
ప్రాంతకాంతకవేరకన్యాంబు ధన్య
వివిధ సస్యప్రశస్యమై వెలయుచుండు
నట్టి తంజాపురంబున కరిగి వేడ్క. 35

ఉ. అందలి సౌధయూథముల యందము నచ్చటి కేలికావనీ
బృందము చంద మాకెలన బింకపు జూపులకోపు లించగా
నిందుముఖుల్ నటించు వగ లెల్ల గనుంగొని పొంగి యౌర! సౌ
రందరపట్టణంబె యదిరా! మది రాజిలె నంచు నెంచుచున్. 36

మ. [2]చని యమ్మానులు నంత గొంత [3]దవులన్ సాంద్రద్రుమాకీర్ణకా
ననముల్ కొన్నిటి దాటి ప్రాగ్దిశ [4]దిశానాథప్రభారమ్యహా
ర్మ్యనికాయంబుల జూడజూడ [5]గుతుకంబౌ దక్షిణద్వారకం
దనరన్ నిల్చిన మన్ననారు వసుధాధారున్ నిరీక్షింపుచున్. 37

క. సేవించి తదాకృతి మది
భావించి కరాబ్జయుగళి ఫాలస్థలికిన్
రావించి మిగుల సన్నుతి
గావించి ముదశ్రుపూరకలితనయనుఁడై. 38

సీ. పసిబిడ్డడై యుండి బండిరాకాసి కీ
లెడల దన్నిన యాత డితడ కాడె
కాళియభోగరంగస్థలంబునయందు
నృత్త మాడిన యాత డితడ కాడె
గొల్లయిల్లాండ్ర మక్కువలెల్ల గొల్లాడి
యేను గానను నాత డితడ కాడె
గోధనంబుల కెల్ల గొడుగుగా గిరి వ్రేల
నెత్తిపట్టిన యాత డితడ కాడె

---

1 హరి – తా. 2 చని రమ్మానులు – ఆ. 3 తడవుల్ – తా. 4 రమానాథ – అ.
5 కుతుకంబా – ఆ.

గీ. యిచట సంపంగిమొగ్గ తాయెతుల సిగయుఁ
జేత బెత్తంబు మొలను బసిండి పిడియ
మును నమర రాజవేషముఁ బూనియున్న
వాఁడితనిమాయఁ దెలియంగ వశమె యెందు. 39

గీ. అనుచు నారాజగోపాలు నభినుతించి
మించి కమలాపురంబును గాంచి యచట
భోగరాగంబులను జాలఁ బొలుపుమీఱు
త్యాగరాజుల సేవించి హర్ష మెసఁగ. 40

చ. 1అనఘమతుల్ మునీంద్రులను నావల నావఁమానశీతపా
వనపవమానముల్ శ్రమజవారి హరింపఁ గవేరజాతటీ
ఘనవివిధాగ్రహారములు కౌతుకముం బచరింపుచుండఁగాఁ
గని రటఁ గుంభకోణము ధగద్ధగితేందుమణీప్రభూణమున్. 41

వ. కనుంగొని యచ్చట, 42

సీ. చక్రపాణికి నమస్కారంబు గావించి
శార్ఙ్గపాణికిఁ గరాంజలి ఘటించి
కుంభేశ్వరునకు మ్రొక్కులు గూర్చి యల సోమ
నాథున కభివందనములు సేసి
నాగనాథునకుఁ బ్రణామంబు 2గావించి
విశ్వనాథునకును వినతి సలిపి
యవిముక్తశివునకు సాష్టాంగదండంబు
లాచరించి మఱియు నచటఁగలుగు

గీ. దేవతాతతి కెలను భావశుద్ధి
చెలఁగుచుండ నమోవాక మలవరించి
3దభ్రసభఁ జూచు కుతుక మదభ్రలీల
నలర నమ్మౌనిపుంగవు లవల దాఁటి. 43

---

1 అనఘరతుల్_ఆ 2 సవరించి_ఆ 3 యభ్ర_ఆ

క. శ్రీముష్ణముఁ గాంచి తప
శ్రీ మించఁగ నిత్యపుష్కరిణిఁ గ్రుంకి దయా
భూమిన్ శ్వేతవరాహ
స్వామిన్ సేవించి యవలఁ జనిచని యంతన్. 44

ఉ. సాంజలియై పతంజలిమహాముని రంజిలి చూడఁగా దిశల్
మంజులపాదనూపురఝుళంఝుళనధ్వని మ్రోయుచుండఁగాఁ
గెంజడ లాకసం బడరఁ గేవలతాండవ మాడెఁ జిత్తభూ
భంజనుఁ డెందు వేడ్క నల భర్మసభం గని విస్మితాత్ములై. 45

గీ. ఇందుశేఖరు సేవించి యెందు మాకు
భేద మెక్కడి దనుచుఁ గాన్పించులీల
నందు ఘనభోగవిభవంబు లందుచుండఁ
దిల్లగోవిందరాజులఁ దేటభక్తి. 46

వ. కొలిచి మఱియు నా [1]దభ్రసభాపతి [2]విభ్రమంబు లుపలక్షించి. 47

సీ. నొసలిక న్నెనుమంట [3]మసలునో పైకన
నిడుద కెంజెడగుంపు గడలుకొనఁగ
నిల నూఁదు [4]పదమున వలగొన్న నూపురం
బొండొండ శబ్దంబు లుగ్గడింప
భక్తులఁ బిలిచి సంపద లిత్తునను [5]భంగి
ఢమఢమ ధ్వనితోడి ఢక్క మొరయ
మౌళిచందురుఁడు [6]డాకాలియందియఁ దోఁచి
నిర్ద్వంద్వభావంబు [7]నెగడఁజేయ

గీ. హత్తి మై యొప్పు [8]గెంటెంబు గుత్తముగను
[9]గటిని రింగులు వాఱంగఁ గట్టి యసుర
మట్టి నాట్యంబు సల్పు నుమాధవుండు
మాకు విభవంబు లొసఁగుచు మనుచుఁ గాత. 48

---

1 భద్ర–ఆ 2 విభవంబులు పరీక్షించి–ఆ 3 మసలినో–తా 4 పాదము–ఆ
5 రీతి–తా 6 డాకేలికేలియుఁదన–తా 7 నెరయఁ–ఆ 8 కెంటెంబు–తా
9 గదిసి–ఆ

వ. అని సన్నుతింపుచు నిలింపబాలికాకేళికాభవనాయమాన మాణిక్య ఖచిత చకచకిత సౌధయూథప్రభాడంబరంబగు చిదంబరంబుఁ గడచి యంత, 49

క. అరుణాచలవిభుఁ గరుణా
వరుణాలయుఁ గాంచి కాంచివరదునిఁ దేజ
[1]స్ఫురణారుణమణినానా
భరణాంచితు నేకచూతపతిఁ గనుఁగొనుచున్. 50

చ. చనిచని కాంచి రంత హరిచందనభూరుహచారు[2]వాటికా
వని వనితాసహాయసురవైణికతల్లజపాణిపల్లకీ
ఘననినదానుకారి మణికిందరజాలముఁ బంచవర్ణకాం
చనకలవింక[3]చంక్రమ లసద్ధ్వనిశీలము శేషశైలమున్. 51

వ. కనుంగొని యవ్వేంకటమహీధరంబున విశంకటమణితటంబులం దమకు ప్రమోసినగతి దుముకు నాకాశగంగాతరంగిణీ నంగంబులు దొలంచి, యభంగభంగతాండవంబులం బెరయు పాండవతీర్థంబునం దానంబులు గావించి, తటమహీరుహకదంబకప్రసవడంబరంబులం గదంబించు తుంబురు తీర్థంబునం గ్రుంకులిడి మఱియు నఘాపనోదనసమర్థంబులగు ననేకతీర్థంబులాడుచు వచ్చి [4]మజ్జనపరనమజ్జనపుష్కలాయుష్కలా యుష్కారిణీయుఁ, [5]బాపిజనపాపకళంకదుష్కృియాపంకజకరిణీయునగు స్వామిపుష్కరిణిఁ తీర్థంబులాడి, 52

గీ. కువలయంబున నిడియ వైకుంఠ మనుచుఁ
గరముఁ జూపుచు [6]భక్తనికరముఁ బ్రోవ
స్వామిపుష్కరిణీతీరభూమి నలరు
వేంకటాచలనాథు సేవించి నిలిచి. 53

---

1 స్ఫురణారణి_తా. 2 హాటకా_తా. 3 చక్రవిలస_ఆ. 4 మజ్జనపరమజ్జన_ఆ.
5 సంసార కళంకపంకజికరణీయు-తా. 6 భక్తిని గరముప్రోవ_ఆ.

సీ. మణికిరీటంబు సంపద లేమి యనవచ్చు
నమ్మ ముత్తియపు నామమ్ము డంబు
మందహాసంబుల యందంబు హైసరే
సరిలేదు [1]మెడ కంటసరికి నెందు
నుదరబంధము [2]సొంపు లోహోహో [3]యెచ్చుల
మెచ్చువో బంగారు పచ్చడంబు
కటి బసిండి కటారి [4]కాంతి యెంతటి వింత
మంజీరముల మంజిమంబు మేలు

గీ. ఉచితశృంగార మితనికి నొప్పు జూడు
డిట్టి చక్కని తండ్రి యెందేని గలడె
వలతు రీ వేంకటాచలవల్లభునకు
యోగిపురుషులు మదియంద యునిచి చాల. 54

వ. ఇక్కరణి నక్కంజాక్షుని చక్కందనంబునకు మిక్కిలి మొక్కి మటి
యును. 55

లయగ్రాహి : పంకజకరాకుచ వీశంకటతటీరచిత
కుంకుమపటీరరుచి సంకలితవక్షో
లంకరణకౌస్తుభ! శశాంకరవిలోచన! ప్రి
యంకరగుణప్రకర కింకరదమర్త్యా
శంకర నుతానతశివంకర సురాహిత భ
యంకర శరాగతకళంక భువనక్షే
మంకర మునీంద్రగణ సంకధితపావన ని
రంకుశ మహామహిమ! వేంకటగిరీశా! 56

---

1 భళి_తా. 2 నొప్పు-ఆ. 3 మెచ్చుల_తా. 4 నటన_తా.

క. సంకటము లెల్ల దొలఁగె వి
శంకట భవదీయ విత తసతత ఘనఘృణా
కంకటము [1]గలుగ మాకున్
వేంకటగిరినిలయ కాంతివిజితకువలయా. 57

గీ. అనుచు నవ్వేంకటాద్రీశు నభినుతించి
మించి యవ్వలఁ జని మునుల్ గొంచి రంత
[2]నంచితానంత తీర్థ సమర్థన సుమ
హాబలంబగు నట్టి యహోబలంబు. 58

క. కాంచి మునిచంద్రు లచ్చటఁ
జెంచుల దొరయనఁ జెలంగి చెంచెతల కటా
క్షించలముల మరగిన నర
పంచాననుఁ భక్తవరదు భజియించి తగన్. 59

సీ. హరి యిక్కడను సామిహరియై హిరణ్యాక
శిపుజీరె [3]ఖరనఖశిఖరములను
బక్షీంద్రుఁ డిట మనస్సాక్షికంబుగఁ దపం
బొనరించి విష్ణువాహనతఁ జెందె
గంగ నిర్జరులు డిగ్గంగఁజేయఁగ నిందు
భవనాశినీధునీప్రథ వహించె
[4]నబాఖుఁ డిచ్చటఁ గుబ్జామభూజమై
యమృతఫలములు దీనాళి కొసఁగె

గీ. ననుచు నచ్చటి మహిమంబు లభినుతించు
కొనుచు నక్కొండఁ గల తీర్థకుండములను
దానములు సేసి మీఁది నెత్తంబు వెంట
నరిగి యవ్వల నమ్మునుల్ హర్ష మెసఁగ. 60

---

1 గలుగు – తా. 2 అఁచితానంద – ఆ. 3 శిత – తా. 4 కంజాక్షుఁ డిచ్చటఁ గుఁజామ్ర భూజమై – తా.

సీ. తవణీల్లు నెచటఁ గాష్ఠజ్యోతి విద్యోతి
తారణ్యనివహమై యహరహంబు
నొనరు నెచ్చటఁ దృణజ్యోతి ఖద్యోతిత
కీటమై ఘనగుహాగేహములను
గ్రాలు నెచ్చట వాలుకాజ్యోతి సద్యోతి
మోహితశబరసమూహమగుచు
నుండు నెచ్చట శిలాజ్యోతి యుద్యోతిత
శృంగంబులను రత్నభంగి నెపుడు

గీ. నలరు నెచటఁ బరంజ్యోతి యతివిశుద్ధ
తరణి మణి[1]బద్ధ బిలధగద్ధగితభాగ
యోగ సన్నద్ధ బహుసిద్ధ యోగిమతుల
నట్టి శ్రీపర్వతమునకు నరిగి [2]యంత. 61

క. గంగాది తీర్థజలముల
సంగంబులు దొలఁచి మల్లికార్జునునకు నా
రంగగిరిమల్లికార్జున
రంగత్కుసుమములఁ బూజ రచియించి తగన్. 62

మ. కని రంతన్ భ్రమరాంబికన్ హరిమణీకాదంబకాదంబినీ
జనితో భానికురుంబ నంబరచరీచంచత్కరాంభోజ భా
జన వాలవ్యజనానిలాంకురచలాంచత్కుంతలం గాంతలం
ఘనజంఘాలమృగేంద్రవాహన నహిగ్రైవేయశాతోదరిన్. 63

క. కనుఁగొని సాంబశివ స్తవ
మున నమ్మకుటావబద్ధముగ్ధ సుధాంశున్,
వినుతించిన నాత్రిభువన
జనకుండును నద్భుతంబు సంఘటిలంగన్. 64

---

1 శబ్ద_ఆ. 2 రంత_ఆ.

సీ. చుక్కలదొర యొకించుక నిక్క శిరసున
బదినూఱుచుంగుల పాగ జుట్టి
తఱిచు వెన్నెల లీను దళుకు నెమ్మోమునై
దొలుపల్క లీనెడు తొడవు వెట్టి
ముద్దుల జిగి ముమ్మొన పోటు ముట్టును
సరవితో రెండు హస్తములఁ బట్టి
పెళపెళమను చెఱంగుల రంగు లడరెడు
మూఁడు వన్నెల పట్టు మొలను గట్టి

గీ. కేళ్ళుకు ముత్తియపుఁజాయ గిబ్బ నెక్కి
చారుతరహారశృంగారహారియగుచు
ధారుణీధరరాజనందనయుఁ దాను
నమ్మునీంద్రుల ప్రోలఁ బ్రత్యక్షమయ్యె. 65

గీ. ఇట్లు సాక్షాత్కరించి యా ఋషులఁ గాంచి
[1]దాంతిఘనులార మీదు [2]వె దాంతికనుతి
మెచ్చి వచ్చితి [3]నచ్చుగ నిచ్చ హెచ్చు
కోర్కె లెల్లను మీకుఁ జేకూరుఁగాక. 66

గీ. ఇదియకా దెన్న [4]నిచట నన్నెవ్వరేని
యెంతమాత్రంబు నుతియింతు రంతలోన
నేను వారి కభీష్టంబు లిత్తు వేగ
మౌనివరులార యీ గిరి మహిమవలన. 67

వ. అని పలికి భుజంగకంకణుం డాలింగమధ్యంబునం బ్రవేశించె; నంత నక్కాంచనాచల చాపస్వదూపావలోకంబుచే నానందంబునొందుచు* (నభి జ్ఞానవాసనా నిస్తంద్రులగు నమ్మునీంద్రులుం) గుటజ ప్రసూనవాసితంబు లగు నుటజప్రభూణంబుల నేణడింభంబులు సంభ్రమంబున నక్కడక్కడ జాటి పరికొను కామధేనూధన్యధారాసారంబులు చవిగొని త్రుళ్ళగింత

---

* పూర్వ ముద్రణమ్మలందు లేదు.

1 శాంతి – తా. 2 వరాంతికనుతి – ఆ. 3 నిచ్చలు – ఆ. 4 నిచ్చట నెందు నెవరు – తా.

లిడవాని వెంబడిం బరువులిడు మునిబాలికల [5]కేళికలు విలోకించి, తదంగ
ణంబుల మునిగణంబుల పవిత్రధవిత్రంబుల (నెగయు) హోమధూమం
బుల నతిశ్యామాభిరామంబులగు తరుస్తోమంబు లంబుదకదంబంబులని
మనంబులం బ్రేమయూరనాడు మయూరార్భకంబుల లోఁగొను నశ్మగర్భ
రశ్మిచ్ఛటాచ్ఛురితంబులగు భూములం గనుగొనియుం, [6]వనకపత్రస్థానం
బులం గానన శీధుకాననలగు భిల్లపల్లవాధరలు భల్లంబులం ద్రెళ్ళ నేసిన
తమ నిసువులం జూచి సంజీవకరణిం దిరుగఁ బ్రదికించి వానితోఁ
గూడి సంచరించు కాంచనగరుల్లక్షితంబులగు పక్షుల నీక్షించియుఁ
దత్పార్శ్వంబుల నతిశాంతంబులగు [7]శశికాంతశిలాంతరంబుల క్రేవలం
గుంభకప్రభావంబున శిలాంతరబంధులుఁబోలె నిశ్చలత్వంబు నెనసి
భస్మితభసితోద్ధూశితాంగులగు మహాయోగుల బాగులు దర్శించియుం
[9]దత్పర్వత మహత్త్వంబునకు నందంద డెందంబున నానందింపుచు. 68

గీ. వింధ్య భూధరమున బయల్వెడలి యచట
నఖిలలోకైకశర్మద యైనయట్టి
నర్మదను గ్రుంకి మునిశరణ్యంబు లగుచుఁ
బొదలెడు నరణ్యములుఁ బుణ్యనదులుఁ గడచి. 69

సీ. ప్రతివీథి సంచరత్పార్వతీ చరణాంబు
జాతనూపుర ఝళంఝళరవంబు
విశ్వనాథ విహార వృషభరాజాకుంభ
కంఠ ఘుంటా ఘణంఘణనినదము
పటహారవదభంగ భాగీరథీభంగ
సంఘ ఘుమంఘుమ స్వనభరంబు
రక్షాధికార భైరవ భుజాస్తంభ గం
భీరం ఢక్కా ఢంఢ మారవంబు

---

5 కెలంకుల _ తా. 6 గనక సికతా స్థానంబులం గాననగు కానల భిల్లపల్లవాధరల _ డా
7 శశికాంత బిలాంతరంబుల _ తా. 8 తాంగాభోగులగు _ తా. 9 దత్పర్వత.

గీ. సరవి నెచ్చోట మోక్షంబు జాటు సిరుల
కాఁపురంబగు నా కాశికాపురంబుఁ
దఁజీసి మణికర్ణికాది తీర్థముల నాడి
యఖవు సేవించి యచ్చట నలరుచుండ. 70

గ్రీష్మ వర్ణనము

క. [1]కాకోలకంఠ తార్తీ
యాక విలోచనమునందు నెసఁగెడు సెగలే
పైకొనియె ననఁగ లోకం
బాకులపడఁ దోఁచె గ్రీష్మ మతిభీష్మంబై. 71

క. పటపట పగిలెం గుంభిని
తటపట పథికులమనంబు తల్లడపడియెన్
చిటచిట నెగసెన్ దవశిఖి
కటకట గ్రీష్మం బొకింత కనఁబడు నంతన్. 72

చ. బడి చనుదెంచు చాయ ధరఁ బాంథుల తాపము తీర నక్కడ
క్కడఁ దరుజాలమూలములఁ గ్రమ్మచు నిల్వఁగ దాని [2]గ్రుచ్చుకో
వడిఁ [3]గరపాళి యొత్తి దినవల్లభుఁ డల్లన సాఁగె నాఁగ నా
య్యెడ నతిదీర్ఘభావము వహించె నహంబు లహో మహోగతిన్. 73

గీ. అట్టి వేసవి బెడిదంపు వెట్టి కతన
నేల నందంద విరిసిన నెఱియలందుఁ
దరణిపాదంబు లెడనెడఁ దవుల మెల్లఁ
దివిచికొని పోవ దివసంబు దీర్ఘ మయ్యె. 74

చ. ఘనతరకీచకోత్కరముఖంబులఁ దద్గతభోగిభూత్కృతుల్
వనరఁగ నూఁది యోషధికదంబకచూర్ణముఁ గూర్చి కొండలన్
గనకము సేసెఁ దత్సమయకైతవసిద్ధుఁ డనంగ నెల్లెడన్
గనగన మించె నెంతయు నఖండదవాగ్నిశిఖాప్రకాండముల్. 75

---

1 ఆ కాశీశ్వరు తార్తీ, యైక – ఆ. 2 గూర్చికో – తా. 3 చనలేక తాను – తా.

చ. ఖరకిరణోగ్రతాపమున గ్రాగి రసాతలభూమి డాగి సా
గరములు ఁంకెనో యనుచు గైకొని చూడగ వచ్చిపోవుచుం
దిరుగు సవిద్యుదంబు[1]దతతిం దలపించగజేసె నయ్యెడన్
ధరణిధరాగ్రజాగ్రదురు[2]దావముఖోద్ధతకీలిధూమముల్. 76

ఉ. అబ్బలువేసవిన్ ఘనగుహాంతరసీమల రేవగళ్ళు మై
బ్రబ్బెడునబ్బ [3]నుబ్బఅగ బాటిలు దప్పి మొగంబు లెండగా
బెబ్బులు లొక్కపెట్టి నతిభీకరభాంకృతు లాచరించె నా
గుబ్బగ గొండ లెండవడ గొంకుచు గూతలు వెట్టినోయనన్. 77

క. సుడిగాలి ధూళి జుటుచు
వడిగా నందంద తిరిగె వలయం బగుచున్
బుడమియ ను బరజీ [4]తెఱ తిరి
గెడు కరణిం జాలె నట్టి గ్రీష్మమునందున్. (?) 78

గీ. ఊష్మలత మించ నెంతయు గ్రీష్మ[5]శాలి
చండమార్తండకిరణంపుఁగాటి మీట
నెండమావులు గదలె నుద్దండగతుల
మృగకులంబులు గని తృష్ణ దగులుకొనఁగ. 79

క. బడి బలుగు నెండమావు
నడుమ నపుడు [6]దడలిలోఁ గనంబడు మధ్య
ద్పడబాగ్ని కీలములగతి
గడు మించెన్ ధాతుపుష్పికానివహంబుల్. 80

గీ. పడగసురటుల నప్పటప్పటికి గొంత
భూతకృతులపేరి గాడ్పులు పొడముచుండ
[8]బ్రదుకఁగనె గాక భోగు లాపగిదిఁ గాక
యుండెనే నట్టి వెట్టచే నుడికివడవె? 81

---

1 గతిం_తా. 2 దావముబొందసకీలధూమముల్_తా. 3 నుబ్బఆగబాటలుదప్పి_ఆ. 4 దెరఁడిరిగెడు కీలనఁ జాల_తా. 5 సాలి_ఆ. సాది_తా. 6 సాటి_తా 7 కాలిలోఁ_ఆ. 8 బ్రదుకుఁగనె_ఆ.

క. అతటి సలిలం బెందును
బాతాళము ద్రవ్వ1గానఁబడకుండెడిచో
భీతిల్లు యోగిజనులకు
శీతలకుంభకము గలుగ జీవన మొపదెన్. (?) 82

*ఉ. చెక్కులు చంద్రఖండములు శీతమహీధరతుంగశృంగముల్
చిక్కని చన్నుదోయి సరసీజము మోము మృణాళకాండముల్
చక్కని బాహుపల్లవ చికురసంతతి శైవలపంక్తి యంచుఁ దా
రక్కునఁ జేర్చి రంగనల నబ్బలువేసవిఁ గాంతు లెంతయున్. 83

సీ. కమ్మవీడెంపు లేఁగాఁకంబు గల మోవి
కండచక్కెర పానకంబు లిచ్చి
చలువతావులు 2గల్గు కలికి లేఁబలకుఁ గ
ప్రంపుఁ బల్కులను గర్ణములఁ జొనిపి
చీనిపన్నీరు నించినయట్టి కుచకుంభ
యుగళంబు నక్కున నొత్తి యొత్తి
పాటల సుమసౌరభంబుల వెదజల్లు
సొగసుఁ బయ్యెదకొంగు సురటి విసరి

గీ. రమణు లెంతయుఁ దమతమ రమణులకును
దాపములు వాపి రొకకొంత తపనుఁ డపుడు
తనదు పంక్రైందు మూర్తుల నెనసినట్లు
కొండ లవియంగ 3గందంపు బెండ గాయ. 84

క. ఇటు లవ్వీసవి యెల్లిడ
జొటజొట నిప్పుకలు 4గురియుచో నక్కొకి
పుటభేదనంబు వెలువడి
చటుచటు మునీంద్రు లపల నవలద్గతులన్. 85

---

* ఈపద్యము పూర్వముద్రణములందు లేదు.

1 గానఁబడకుండుగతిన్—ఆ. 2 గుల్కు — ఆ. 3 గండంపు—తా. 4 కలుగుచో—ఆ.

మ. తమసానిమ్నగ దాఁట తజ్జలసముద్యద్ఫాలశై వాలజా
తమసారద్యుతితీరభూరుహ విభాధట్టంబుతోఁ గూడి సం
తమసానీకముఁబోలె నల్దిసలు నిండం జూచి యోహో మహా
తమసానీరము [1]నిండెఁ జెల్లదని చింతం జాలఁ [2]బంకింపుచున్. 86

సీ. నలువంకలకు డిగి పలువంకలకు [3]జాఱి
కొంవంకలు [4]కెలంకులను నిండ
నొండొండుఁ దీండ్రించు నుండ్రలఁ జండ్రలఁ
బొదిగొన్న పేరీఁత పొదల తుదలఁ
జదలంటఁ బెరిగినఁ జాలలోయలచాయ
జాలె యలిన లీల [5]సందు లెడల
[6]లాగిన *(కోరెంద తీఁగియల్ కొనసాఁగి)
వలయంబుఁగొన లోనఁ గలయ బలిసి

గీ. [7]బలును సెలసును వెఱుదురు వెలగ రేఁగు
గలివెయుఁ జెలంగ దిగజకరములను
జెవుడుకొన యుల్లికాధ్వని [8]జీండ్రుమనెడు
చీమదూఱని యొక వనసీమఁ గాంచి. 87

ఆ వె. మౌను లచట [9]వారి మార్కంబు గానక
వెదకివెదకి [10]యుల్ల విపినభూమి
పాపటయును బోలెఁ జూపట్టు నొక తప్పు
ద్రోవ వెంటనంటి పోవు చవల. 88

స్రగ్ధర. కనిరా మౌనీంద్రచంద్రుల్ ఘనరసవదనస్కారణాచుంచుపంచా
ననకోపాటోపచంచన్నఖర [11]కులిశభిన్నత్రుటత్తుంభిరాట్తుం
భనివేశోన్ముక్తముక్తాఫల సరవిసరోద్భాసిభిల్లీమతల్లీ
ధనురాస్ఫాలస్ఫురన్నిధ్వనిజనితమృగీభావనంబున్ వనంబున్. 89

---

1 నిండ _ తా. బల్కింపుచున్ - ఆ. 3 బాఱు _ తా. 4 కెలంకుల _ తా.
5 సందువెడల_ఆ. 6 నాఁగిన_ఆ. 7 వెదురు ములుబూర్గులురేఁగు వెలగ వేము_ఆ.
8 జీండ్రమనఁగ_ఆ. 9 హాది_తా 10 మెల్ల_తా. 11 శిఖర-తా.

క. కనుఁగొని యోహోహో యీ
వనమహిమము లేరికైన వర్ణింపంగాఁ
జనునే యటంచుఁ బలుకుచుఁ
మును లందఱు నవ్వనాంతమున నంతంతన్. 90

బోయపల్లె వర్ణనము

సీ. తోరణంబులుగ వీథుల నారఁ గట్టిన
యుప్పుగండలకు నొండొండ దిరుగు
పులుఁగుల జెక్కగాడ్పులఁ జాల నెగిరెడు
పసరంపుఁ బొలకంపు ముసురు కొనఁగఁ
బసివట్టి నలుగడఁ బఱచిన మెకముల
పచ్చితోళ్లను బండ్లఁ గ్రుచ్చి పెఱుకు
బలు జాగిలంబుల భౌభౌరవంబులఁ
గొంకి పంకములోన ఘుర్ఘురించి

గీ. పరువులిడు నూరబందుల ముటికి గవులు
చేఁప తట్టల గదురుతోఁ బెనసి [1]చుట్టఁ
గూఁతవెట్టిన జనుల వాకొలుపఁజేయ
భయము గొల్పెడు నొక బోయపల్లెఁ గాంచి. 91

క. చుట్టును బసరపు బెమ్మ్మల
తెట్టలు చూచినను మదికి దిగులయ్యెడు హా
కట్టిడి దైవం బిచ్చటి
కెట్టు మనలఁ దెచ్చె దాఁటు బెట్టొకొ [2]యచటన్. 92

క. చండాలవాటికయు నిటు
లుండునె యీ రోఁత గన్న నొక్కటఁ బ్రేవుల్
గుండెలు నిలువక [3]వాతికి
[4]నుండగిలెడుఁ గర్మఫల [5]మయో యిటులయండెన్. 93

---

1 చుట్టుఁ—తా. 2 యనుచున్—ఆ. 3 వాంతికి—ఆ. 4 నొండరిగెడు—ఆ. 5 మహో—ఆ.

క. నెఱి చెదర కరాతుల ముం
దఱనైనం బోవవచ్చు దయమాలిన యి
క్కఱకు గిరాతుల ముందఱ
వెఱవక చనఁబోల దిచట వెరవెయ్యదియో. 94

గీ. అనుచుఁ గరములు మొగముల కడ్డిడుచుఁ
గోసినటువలె మనసున రోసిరోసి
[1]క్రాసి యుమియుచు సుడియు దుర్గంధమునకు
నాసికలు మూసికొనుచు [2]సన్యాసివరులు. 95

చ. మిడిమిడి యెండ[3]పెట్టునను మేనులు పెట్టుచునుండ నేలపై
నడుగుల [4]దుమ్ము కుమ్మువలె నంటుకొనన్ వడి ఘర్మతోయముల్
జడిగొనఁగా జడల్ గడవసంబులు మోవఁగలేకపోవ న
య్యెడ నొక బోయ దాయవలె నెక్కడనుండియొ యద్భుతంబుగన్. 96

క. బడి నేఁగుదెంచి యాయమని
పిడుగుంబలె నిప్పు లురులు బెడిదపుఁ జూపుల్
కడలను జడిగొనఁ గడువడిఁ
బొడమెడు తర్జనల నడవి పులుఁగులు చెగడన్. 97

చ. కటి నటియించు నీలిబలుకాసెయు నల్లనిమేను, జిమ్మచీఁ
కటి ఘటియింపఁ జేత విలు గైకొని మేఘముపిల్లవోలె న
ట్టిటు శరపంక్తి లడ్డముగ నేయుము డాయుచు వచ్చివచ్చి య
జ్జటికులసార్వభౌములను సాఁగఁగనీకరికట్టి నిల్పుచున్. 98

క. నిలునిలువుఁడు మీ చేతన్
గల సొమ్ముల నెల్ల నిచ్చి కదలుఁడు నాతోఁ
జలపట్టిన మిము నంచఱ
బలు చుట్టలమీఁద నుత్తికిపారన్ వైతున్. 99

---

1 క్రాసీ—ఆ. 2 సన్యాసివరులు.ఆ. 6 కొట్టునను—ఆ. 7 దమ్ము—తా.

గీ. అనిన నమ్మౌను [1]లవినీతు నక్కిరాతు
బులుకు పులుకున గనుగొని పలుకకున్న
బెడుసు జూపిన గాని యే యుడుగ కుడుసు
బాపనపిసాచులకు భీతి దోప దనుచు. 100

కిరాతుడు ఋషులను బోధించుట

సీ. తొలుదొల్త గుప్పెకోలలు గొన్ని పైనేసి
యవినెట్టుపడిపోవ నోడుగలిచి
గన్నెరాకు ములుకుల్ గొన్ని సూటిగ [2]బన్ని
యవి పైకి దేల నహంకరించి
యీరేడుచిలుకుల గోరులంటగ [3]జింది
యవియు వమ్మైపోవ నదరిపదరి
పారావతమ్ములు పదియైదు నిగుడించి
యవియును దప్పిపో నాగ్రహించి

గీ. యిన్నినాళ్లకు నాచేతి యేటు దప్పె
నౌర; యీ జడదారుల కంపతప్పు
గలదు గాబోలు ననుచునుగలుకుచుకుక
జూపు [4]లదరంగ నటు వారి చుట్టువారి. 101

సీ. [5]జడలు వట్టి కుదించి మెడలపై మోచేత
గుప్పుగుప్పున సారె గుమికిగుమికి
కక్షపాలలు చించి రక్షకేలను ముంచి
జడియంగ మొగములఁ జల్లిచల్లి
సలిలంబు గళగళ [6]తలల మీదటఁ బోసి
బుఱ్ఱకాయల నెత్తి పొడిచిపొడిచి
కడవసంబులు రెమ్మి పెడమర్లగాఁ జుట్టి
గూనువో నడివీపుఁ గొట్టికొట్టి

---

1 లడిగిన నటుకిరాతుఁ _ ఆ. 2 బొన్ని _ తా. 3 జెంది _ ఆ, జెండి _ తా.
4 లదరంగనటుహని_ఆ. 5 జిడలచుట్టకుదిర్చి -ఆ. 5 కలఁచిపారఁగఁబోసి_తా.

గీ. యట్లు బాధించి శోధించి యెందునొక్క-
పచ్చపైకంబు గాన కప్పచ్చిబోయ
నేటి తెరవాటు వసలేక దాటిపోయె
నిచ్చు వెసవారి పిసమాని యవలికేగి. 102

గీ. వింటికొప్పున జేయూది విన్నబోయి
యుసురుసురటంచు గలగుచున్నవాని
చంద మీక్షించి యప్పుడా [1]శాంతమతులు
మునులు వలికిరి చేసాచి మనికితమున. 103

గీ. తాపసుల మమ్మ బసులచందమున గొట్ట
జేతు లెట్టూడె [2]నిదియేమి చేటు నీకు
[3]బాతకుడు గాగ నెన్నాళ్లు బ్రతికె దీవు
ఘాత జేసిరె [4]యోరి కిరాత నిన్ను. 104

క. ఇట మునుపు నీవు చేసిన
పటుసాహసములకు నెల్ల ఫలమగునో యీ
ఘటివరుల [5]నిటుల గొట్టితి
కటకట యికనైన దురితగతి మానవుగా. 105

క. ప్రాయము జలకల్లోల
ప్రాయము కాయంబు నస్థిర బిందులకై
రోయక దురితమె [6]తపమని
పాయక చేసెదవు నింద పరగ బుళిందా. 106

వ. అనిన నా లుబ్ధకుం డతిశుద్ధస్వభావుల(నమ్మహానుభావుల) సల్లాప యోగంబున మల్లంబునం గొంత శాంతి పల్లవింప వారల కిట్లనియె. 107

---

1 శాంతిమనులు—తా. 2 నిందేమిచేరె నీకు—తా. 3 బాతకుడ: గానయెన్నాళ్ళు—తా.
4 యేమి — తా. 5 దూలగొట్టితి—తా. 6 మతమని—తా.

ఆ.వె. బేల తపసులార యాలిబిడ్డలకుఁ గా
గాఁక నావటింప గాన 1విడిసి
విల్లు నంపకోల లెల్లను 2గైకొని
యున్న 3నాకుఁ బాప మొదవు పెట్టు. 108

వ. అనిన నత్తాపసాగ్రణు లెఱిఁగి వీని ననుగ్రహింపవలయునని మఱియు
నిట్టనిరి. 109

ఋషులు కిరాతు ననుగ్రహించుట

క. ఓరోరి నీవు చేసిన
గోరప్పఁ బాపములు నీవు కొడుకులు నాలుం
4జేరఁబడి పంచుకొందురొ
వారికిఁ బనిలేక నీక వచ్చునొ చెపుమా. 110

క. అన విని వారి మధ్యలో
కనమున జ్ఞానంబు వొడమఁగా శబరుం డో
మునులార యిట్లెఱుం గా
ని ని బిడ్డల గొబ్బునం దెలిసి యే వత్తున్. 111

క. అడె పల్లె దవ్వులే దిటఁ
గదలకుఁ డే వచ్చుదనుక గాడని యవలం
గదలిన 5నా లాగు నెఱుం
గుదురేకద యంచుఁ బలికి గొబ్బునఁ జనియెన్. 112

చ. చని మారంబున నేఱువరములఁ నేఁచంబోక లక్షించి వ
క్షినికాయంబులఁ 6గొట్టఁ గోరక మదిం జింతాభరం బెంతయున్
ఘనమై యెక్కువఁగఁ బక్కణంబునకు వేగం బోయి7 యాచక్కఁ జ
క్కని తాటింటికి నేఁగి 8ప్రేకమగు కాకన్ వెచ్చఁగా నూర్చుచున్. 113

---

1 విడిచి—తా. 2 బడవైచి—తా. 3 నాకు గాస మొదవు పెట్టు—తా. 4 బేరువడి—తా.
5 మఱి నా లాగెఱు—తా. 6 ఱట్ట—తా. 7 యేచక్క—ఆ. 8 పొంకమగు _ తా.

క. విలు నమ్ములు నటు వైచుచు
నలసత నొక జింకతోలునందున గూర్చుం
డిల ప్రాయుచు, దన పాపము,
దలపోయుచు 1నెమ్మనమున, దల్లడపడుచున్. 114

చ. కుదురుగ జంగ సాచి చనుగుబ్బలు మీటుగ, బాటుటాకు, బ
య్యెద పొడలంగ నెన్నుదు రొకింత చెపర్పగ మేచకాళి నే
ర్పు దొరల, బాడి చందనపు తోలున నేనుగుకొమ్మ రోకటన్
బ్రిదిలెడు కొప్పుతో వెదురు బియ్యము గుప్పు నిజప్రియాంగనన్. 115

క. రావేయని పిలిచిన నది
వేవేగన్ 2వదలు కొప్పు విప్పును జన్నుం
గ్రేవల వలగొను 3కెంపుం
దావళముల యొప్పు, జొప్పొదవ, జనుదెంచెన్. 116

వ. ఇట్లు చనుదెంచిన యయ్యంగనం గనుంగొని యక్కిరాతుండు. 117

కిరాత కుటుంబ సంవాదము

క. ఓ పడతి! తా నొనర్చిన
4పాపంబులు దలప నీకు, బనిగలదో నా
కే పనియె కాక చెఱిసగ
మై పరగునొ నాకు దాచ కంతయు, జెపుమా. 118

క. అన విని యచ్చెలి నగుచు
న్వీను నాయక! తలప నాకు నీదగు పాపం
బునకు, బనిలేదు నీ ప్రా
పున నెంతయు, గుడిచి కట్టి పొసగుటకన్నన్. 119

---

1 నెమ్మనంబు దల్లడవడగన్ – తా. 2 వ్రేలు – తా. 3 గురువింద – తా.
4 పాపంబుకు – తా. 5 దక్కున్ – తా.

చ. తవులగువారి కెవ్వరికతంబున [1]సాఁకెద వప్పుదీసి తె
త్తువొ కొనితెత్తువో [2]తెరువు దోఁచుచు తెత్తువొ జూదమాడి తె
త్తువొ [3]చని తెత్తువో యదియు దోసమొ పున్నెమొ నాకు నేటి కా
ఠవఠవ నీవు దెచ్చినవి దాఁచక వండఁగఁ బాడి నిచ్చలున్. 120

క. అన విని మనసు చివుక్కు-రు
మనఁ గొడుకులఁ బిలిచి యట్ల యడిగిన వారున్
జనని [4]యనినట్ల పలికిన
విని యచ్చెరువంది చాల వెడవెడ నగుచున్. 121

గీ. మోసపోయితి నిన్నాళ్లు నాసఁ దగిలి
యాలుబిడ్డలుఁ దానుఁ [5]జుట్టా లనంగ
నెవ్వరెవ్వార లేయూరి కేదిక్రోవ
వీరి కేఁ బాటువడు పెల్ల [6]వృధయ యనుచు. 122

క. దోసమునకుఁ బనిలేదట
నా సొమ్ములు వీరికిం దినం బనిగలదే?
రోసితి సంసారముఁ దెగఁ
గోసితి మొదలంట బందుగుల తగు లెల్లన్. 123

శ్రీరామ మంత్రోపదేశము

వ. అని తలంచి యన్నిషాదుండు సన్యస్త సమస్త [7]విషాదుండగుచు [8]ననాది
సుకృతవాసనావిలసితంబగు ననూనజ్ఞానామృతా[9]స్వాదంబున మోదంబు
నొందుచుఁ బుత్రమిత్రకళత్రాదిసంగమంబు మొఱంగి క్రమ్మఱ నమ్మునుల
పాలికిం జని యందంద వందనంబులు గావించి యంజలిపుటఘటితనిటల
తటుండగుచుఁ దచ్చరణరేణుసంస్పర్శనంబునం బాటిల్లి వాక్పాటవంబున
నోమునీంద్రులారా! సకలక్లికర్మసంబగు మీ సందర్శనంబునం గృతా
ర్థుండనైతి; నా జననంబు సఫలంబయ్యె; నాజవంజవభంజనస్వతంత్రం

---

1 నీవెకవప్పుదీసి - ఆ. 2 కడలదొంగిలితెత్తువొ — తా. 3 కని — తా.
4 పలికినటు పల్కిన — ఆ. 5 జుట్టలు సనంగ — తా. 6 వీరడయ్యె — తా.
7 సంసారుండగుచు — ఆ. 8 నానా — ఆ. 9 పాదనంబున — ఆ.

బగు నొక్క మంత్రంబు నా కుపదేశింపు డనుచు సంతసంబునం బునఃపునఃప్రణామంబు లాచరించిన నవ్వాచంయము లవ్వనేచరుని సమీచీన ధీచాతుర్యంబునకు నాశ్చర్యంబు నొందుచు మున్ను వీడెన్ని తపంబులు సల్పెనో యాటవికుండయ్యు సత్కర్మంబు వాటింపం దలంచె నెంతటి ధన్యుండసి సంతసించి, సర్వవర్ణధారణంబును, (వర్ణద్వయాత్మకంబును) నిఖిలమంత్రఫలదంబును, [1]లోకాపాదిదోషరహితంబును, దేశకాల[2]నియమానుపేతంబును, సత్యకామంబును, శ్రుత్యభిరామంబును, మనుసార్వభౌమంబునునగు రామనామంబకాని వీనిం బవిత్రుంజేయ వేఱొక్క యుపాయంబు[3] లే దదియు నేతాదృశులకుం బ్రతిలోమంబుగా నుపదేశింప వలయునని విచారించి యాదండ నొక్క తీర్థకుండంబున నక్కరాతు సుస్నాతుం గావించి సంభావించి. 124

పంచచామరము: కిరాత! రా తలంపు హ స్తి [4]కేవలంబు భ క్తిమై
మరామరా యటంచుఁ బల్కు మా యనుగ్రహంబునన్
బరాకు రాదటంచు రామమంత్ర మిచ్చి యంతటన్
ధరాధరాధిభూవిభూత్రిదర్శనాభిలాషులై. 125

క. చని రవ్వల నమ్మును ల
వ్వనచరుఁడును వారి బుద్ధి వదలక మదిలో
ననుదినము కందమూలా
శన మొనరింపుచును నితరసంగరహితుఁడై. 126

కిరాతుని తపము

సీ. [5]నుదుట జేగురుబొట్టు పద నింకఁ గాదని
తులసి మృత్తిక నూర్ధ్వతిలక మిడియె
నెలసువిల్లు వహించు కెలసంబు గాదని
వేణుకుండిక యొండు పాణిఁ బూనె

---

1 లోకాపార — ఆ. 2 నియమాపేతంబును — తా. 3 లేదనియు — ఆ.
4 కేవలప్రపత్తిమై — తా. 5 నుదుటిజేగురుబొట్టు నుదుటింకఁ గాదని - తా.

సొగసు నున్ననికోరసిగ సూటి గాదని
నిడుదపెన్నెఱు లెల్ల జడలు దాల్చె
నిండుగాటపునీలిదిండు గాదని కటిఁ
బలుచని నారచీరలు ధరించె

గీ. దినము తమసాతరంగిణీతీర్థమునను
స్నానమొనరించి యత్యంతశాంతి మెఱయ
మౌను లుపదేశ మిచ్చిన మంత్ర మెపుడు
[1]జయుచుపముసే నవ్వనచరవిభుండు. 127

క. ఈ సరణి వాఁడు సకల
[2]వ్యాసంగంబులను మాని వర్తిల సంతన్
వేసటచే వీఁడెక్కఁడ
[3]గాసిఁబడెనొ యచుచు వాని కలవారెల్లన్. 128

క. చెటుల పటుల గటుల
చుట్టుల నందంద పెదకి సొలయుచు నొకచో
నట్టడివిలోనఁ గదలక
చట్టుంబలె నున్నవాని చందము గనుచున్. 129

క. నట్టడివిఁ జట్టుకొడుకై
చట్టెదుటన్ మనము నిలువఁగాఁ జూడఁడు తా
[4]నిట్టటు కాఁపనదయ్యము
వట్టెనొ యీ రావినుండి బొపురె! వీనిన్. 130

క. ఇయ్యడవి వీని నే బలు
[5]దయ్యం బిటుసేసెనొక్కొ? తరలకయుండన్
దయ్యఁ దొక్కింతయు మనతోఁ
[6]గయ్యఁడు కనుదెఱువఁ డెట్టొకోయని వగలన్. 131

---

1 తపము సేయుచునక్కొఱతప్రభుండు—ఆ. 2 వ్యాసంగము మాని మౌనివర్తనుండన్ — ఆ. 3 గాసింబడెననుచు — ఆ. 4 నిట్టిటు — ఆ. దయ్యంబులు ప్రేవెనొక్కొ — ఆ. 6 గుయ్యన నొల్లంబు కన్నుఁగొన తెఱవంగన్ — ఆ.

సీ. నెమ్మిపించెపుదండ గ్రమ్మి చుట్టెడు కొప్పు
జడలు దాల్చుట కిట్లు గడలుకొనెనె
పచ్చికస్తురిబొట్టు పసమీఱు నెన్నొసల్
[1]సుద్దరేకుల జోక దిద్ది బడెనె
తడవ ల్లోకప్పుడు విడువని చేతులు
[2]ముక్కు సూపెడునట్టి పెక్కు గనెనె
యడవిలో గడువడి యుడుగని యడుగులు
గదలక యీచాయ గుదురుకొనెనె

గీ. [3]యక్కటా వీని నెవ్వఁడో మొక్కపరుప
దప్పు సుద్దుల బుద్దులు తగులుకొలిపి
బోయ జాతికి వెలిగాఁగ బాయఁ[4]జేసె
నాలుబిడ్డలు మనుమలు [5]నలిమియుండ. 132

వ. అని వానిం [6]బేరుకొని యందఱు మఱియు నిట్లనిరి. 133

కిరాత తాపసిని యాతని కుటుంబము తపమునుండి మరల్చ
యత్నించుట

ఉ. దాయలు గూడి యెవ్వరు వితా నిను మాతలగాకయుండ నీ
మాయలు పన్ని రింత చలమా తలమానిసివింట వింట నీ
వేయగ నేరవో మలల నేయెడలన్ [8]దిరుగాడ నేరవో
బోయతనంబు వీఱిడిని బోయెఁగదా [9]మగవాసి వమ్మగన్. 134

క. సాము దిగవిడిచి యొడ లిటు
సాముగ నటడవి నిదుర సవిమాని యయో
జాము దిగఁ గాళ్ళ [7]నెనిమిది
జాములు నిటులుండ మనదు జాతికిఁ దగునే? 135

---

1 సుద్దరేకలచుక్క _ ఆ. 2 మోము చూపెటునట్టి ముట్టుగనెనె _ ఆ. 3 యకట చెడి వీని నెవ్వఁడోయంకకాఁడు _ ఆ. 4 జేసి _ ఆ. 5 నలియజేసె _ ఆ. 6 జేరుకొని _ ఆ. 7 రిన్ని _ తా. 8 గరులాడ _ తా. 9 మొగడాకెవంబుగన్ _ తా.

సీ. కిన్నులు దెలివని గండబేరుండంబు
నిసువుల నెవ్వరు నేర్తు రరయ
నేనుంగుతలపొల సెవ్వరు దెత్తురు
పెంచిన సింగంపు పిల్లలకును
గవిసిన దొడిలో(గాఱెనుపెంటుల
దట్టించి యెవ్వారు గట్టి(గలరు
పులుల కూనలకు రేపును మాపు(దగునట్టి
[1]మేపుల నెవ్వరు మేప(గలరు

గ. ఇంట నీ వటు లేకున్న నిట్టి పనులు
కుఱుచ [2]బుడుతలచేనౌనె? కొలమువారు
చాల నెగింప నామము చాలి నుడుట
నుడుటులనమెల్ల మాని యిట్లు(డ(దగునె. 136

ఉ. కానకు నే(గి వింతరుచి గల్గిన పిట్టలు([3]జెట్టు జొన్నలున్
దేనెలు(జూతపప్పులును దెచ్చు(గదా యిక నంచు గూళ్లలో(
గూనలువోని నీ కొడుకు(గుట్టలు నీచనుదెంచు త్రోవ(జూ
పాన(గ నిల్తు రయ్యెడలు హా! మముబోంట్లకు(జూడవచ్చునే? 137

క. గువ్వ కటుకట్లు మెకమొ
క్రొవ్వుల బొరుగులును [4]గనుకు(గుడుములు నేయున్
నివ్వరి కూడును నింటన్
బువ్వంబున(గుడువ కీట్లు పొక్కిం దగునే. 138

ఉ. బోయమిటారి గుబ్బెతలు పున్నపు వెన్నెల బైట నీపయిం
బాయని బాళి కిన్నెరలు మాటికి మీటుచు నీ ప్రతాపముల్
హా! యని చొక్కి పాడ వినవా కనవా మనవారి(బాసి నీ
వీయెడ నొంటి నుండ(దగవే తగవే చనుదెమ్మ వీటికిన్. 139

---

1 మేపులెవ్వరు దెచ్చి మేపువారు _ ఆ. 2 బురుకల _ తా.
3 జుట్టు జొన్నలాన్ _ తా. 4 గునుకు గుములేయుటయున్ _ ఆ.

సీ. కులుకు గుబ్బలతోనె కువవింద పేరులు
గునియుచు బెనఁగొన గొండ్లి చూప
దంతంపుఁగమ్మల తనుకులు పలుచని
చెక్కుటద్దంబులఁ జికిలి సేయఁ
బఁగల రతనాల బవిరెలు పికిలిపూ
దండ కొండొండ కైదండ యొసఁగ
[1]వదలుకొప్పునఁ జుట్టుఁ జెదరిపాఱెడు మల్లె
మొగ్గలు తెలినిగ్గు ముగ్గులిడఁగ

గీ. నడవిఁ చడవిల్లు గైకొని యమ్మ దొడిగి
పొంచి మెవంచి నిను [2]నెచ్చరించి మంచి
మెకముఁ బడనేసి నిచ్చలు మెచ్చఁ జేయు
నట్టి నాయకురాలిఁ బాయంగఁ దగునె. 140

సీ. దుప్పులఁ బడనేసి యుప్పుగండలు వేసి
చప్పరింపుచునుండు చవులు మఱచి
[3]మదహస్తి నదలించి యది హస్తిరాఁ బొంచి
యెద నాటుకొన నేయు నేటు [4]విడిచి
పచ్చికస్తురి మేన మెచ్చి వాసన లీన
[5]రచ్చ సేయుచునుండు రహి దొలంగి
[6]మింటి యవ్వల నూఁకి యంటిన మల వ్రాఁకి
జుంటితేనెలు గ్రోలు సొంపు మాని

గీ. నారచీరలు గట్టి యన్నంబు వట్టి
గాలి మెసవుచు నాలిపె బాసి లేక
జపము వ్రేళ్ళను నెన్నుచు జాతి విడిచి
బాపలను గూడియుండుట [7]పాడియగునె. 141

---

1 గదలు – ఆ 2 రెచ్చరించి – ఆ. 3 మదహస్తి – తా. 4 దుడిచి – ఆ.
5 రంగులేయుచు నుండు – ఆ. 6 మింటిమ్రాకులవంటి చుంటిమ్రాకులు వ్రాకి – ఆ.
7 బాతి – ఆ.

గీ. తెల్లవారిన [1]గుండంగికోళ్ల లీల
నీళ్ల మునుఁగుచు నొడలెల్లఁ దెల్లఁబాటి
నిట్రుపాసంబులను [2]గూటి నెవ్వఁ దొడరు
వెడఁగు బాపల తగులునఁ బడితివేల. 142

క. [3]బతిచెడ్డ బీద బాపని
గతి నిట్లుండంగఁ దగునె కటకట మది [4]నే
వెత నెంచవు మన కులమగు
మత మెంచ వొకింత జాత మలచిరొ ? నిన్నున్ 143

వ. అని ఋవ్విధంబున నా వ్యాధు లెల్ల మహావ్యాధులుం బోలె బాధింప [5]నయ్య
సాధారణబోధైకనిధానుండగు శబరనాథుండును, 144

క. కనుఁదెఱిచి నవ్వి యేమియుఁ
బనిలేదని ముందు మీరు పలికితి రిపు డే
పని కీటు వచ్చితి [6]రందఱుఁ
జనుఁ డెఱుఁగుదు మీదు మాయ జరగునె యింకన్. 145

గీ. తండ్రి రాముఁడు జనకజ తల్లి [7]యట్లు
బంధులును నాకు నాస్వామిభక్తి [8]నన్న
నింతవాడను [9]నా కెందు నెదురు గలదె ?
సకల [9]జనముల నెఱుదు సుకీరసుగమ. 146

క. మీ రెవ్వరు ? మే మెవ్వరు ?
నేరము లెంచక చనుండు నిలువక యెటకే
శ్రీరఘుపతియే నాకు న
కారణబంధుండు గురుఁడు గణుతింపంగన్. 147

---

1 గుండగ్గి_ఆ. 2 గూడి - ఆ. 3 పతి _ ఆ. 4 నీ _ ఆ. 5 చయ్యన
వసాధారణాగాధబోధైక_ఆ. 6 రిందఱు _ ఆ. 7 యెల్ల - ఆ. 8 నాకిందు _ ఆ.
9 జగములు _ ఆ.

క. కటకట జననంబులు వే
రట [1]కర్మాగతగుణంబు లఖిలంబును వే
రట చనియెడు త్రోవలు వే
రట యిది యటమటపు గూటమని కనవలదా : 148

క. సతు లెవ్వారు సుతు లెవ్వారు
హితు లెవ్వా రేటి వటుద నెందే నొకచో
జతగూడిన కాష్ఠంబుల
గతి నించుక కూడి విచ్చి కదలుదు రవలన్. 149

క. అని యాశ విఱుగనాడిన
విని యందఱు జనిరి బాత వేసినగతి న
వ్వనచరుడు నంత నంత
ర్ధనతరబోధావధానరంజితు డగుచున్. 150

సీ. సరసిజాకరముల నరసి పద్మాక్షులన్
పరిపక్వములుగ నేర్పఱిచి తెచ్చి
పురుషయోగ్యములైన పూనలు పరికించి
ముఖములు ముఖములు మొనయఁజేసి
[2]యపరభాగములతో నపరభాగము లుంచి
నడుమ మేరువ్రగ రెండిడి యమర్చి
యంతరంబున గ్రంథ లచుర సూత్రంబున
నూటయెన్మిదియు బొందువడఁ గ్రుచ్చి

గీ. యట్టి యక్షసంఘఁ జేఁబట్టి తనకు
మౌను లిచ్చిన యది[3]గాఁగ మానసమున
దలఁచి [4]యంగుష్ఠమధ్యమాంగుళుల మేరు
పదము దాఁటక త్రిప్పి జపంబు సేసె. 151

---

1 గుణకర్మాదికంబు — ఆ. 2 పరభాగములతో నపరభాగములనుం — ఆ.
3 గాక — ఆ. 4 యంగుష్ఠికా ద్యంగుళులను.

సీ. దినము మరాపురా యని పల్క నంతంత
యది రామనామపర్యాయ మయ్యె
నా రామనామజపానుభావంబున
నంతర్ముఖత జూడ నల్లనల్ల
నల్లని మొగు లొండు నానాట గనుపించె
నదియు గోవండకాండాంకితమగు
సగుణభావము [1]నొందె సగుణరూపం బెల్ల
రూపింప నిర్గుణరూప మగుచు

గీ. గోటిరవిచంద్రతేజమై కొమరు[2]మిగిలె
నట్టి తేజంబునందును నంతరంగ
మిట్టటు చలింపనీయక గట్టిగాగ
బూదె గరగినగతి నేకముగ ఘటించె. 152

క. అత్తేజంబున నెంతయు
చిత్తమలయ నంతగాయసిద్ధి మెరయగా
హృత్తామరసమె సూచుచు
నుత్తమయోగులు నుతింప నుండె నచలుడై. 153

వ. అని పెద్దన విని యమ్మునిపుంగవు లనంతరకథావృత్తాంతం బడుగుట
యును, 154

శా. ఉద్దండానలచండకోపన సుబాహూచ్చండదోర్దండ భూ
ధృద్దంభోళి శిలీముఖక్షపితమారీచజ్వలద్ధామ వి
ద్యుద్దామస్ఫురదాఖుగాకులితపాథోరాశిగర్వాపచ్ఛయా
యుద్దామద్యుమణీద్యుతిప్రతినిధిప్రోద్యత్ప్రతాపోదయా. 155

---

1 నొందె - ఆ. 2 మిగిలి - ఆ.

క. సుగ్రీవభరణ [1]గుణసా
మగ్రీ హరిదంతతాంత మానితకీర్తీ!
[2]విగ్రీకృత శూర్పణఖా
వ్యగ్రీభవదమరవైరిహరణ విహరణా! 154

ఉత్సాహ. చిరమునీశ హృదయదేశ చిత్ప్రకాశరూప వి
స్ఫురణగణ్య జనశరణ్య భువనపుణ్య శోభనా
కరవిహార యమృతహార కలితసాంద్రకీర్తి సం
భరణలోల దిగధిపాల భణితశీల ఖేలనా. 155

గద్య

ఇది శ్రీరామచంద్ర సాంద్ర కరుణాకటాక్షలబ్ధసిద్ధసారస్వతవిశేష

నిరర్గళవాగ్వైభవశేష, సరససాహిత్య కళాభోజ, సత్యసంభాషిత ముఖాంభోజ, సకల సామ్రాజ్య ధౌరేయ.* (నిత్య వితీర్ణిధారాధేయ) నిరంతరాపాదితాన్నసత్ర సంపోషిత ప్రతి దివస పంచాశత్సహస్ర భూసుర, బహువారావర్తిత మహాదానవైభవాన్విత కీర్తిభాసుర నిజనామాంకితాకళంక వస్తు సమగ్ర బహుళాగ్రహార భూషిత చోళధరామండల, నిఖిలభోగ విభవ నిర్జితాఖండల, సాధిత సముద్రాంతర ద్వీప, పరనృపాలసంస్తుత ప్రతాప, నేపాళ భూపాలస్థాపనాచార్య, కర్ణాటరాజ పూజనీయ ధౌరంధర్య, రామసేతు శ్రీరంగ విజయరాఘవపుర కుంభకోణాది దివ్యస్థల ప్రతిష్ఠాపిత రామభద్ర, సర్వజన సంభావిత గాంభీర్యముద్రావినిర్జిత సముద్ర, సదాశ్రితభరణ దీక్షాదక్ష, దక్షిణ సింహాసనాధ్యక్ష, రాజాధిరాజ సన్నుతాసాధారణశౌర్య, దిగంత ప్రసిద్ధతరౌదార్య, సుజ్ఞానజనక, సతత సంసేవిత జనక, పోషిత విద్వత్కవియూథ భువనశోభితగుణసనాథ, బలవత్ప్రతిసంధి గృహీత సామంత మహీకాంత విమోచన శ్లాఘనీయ బాహాబల, మూర్తిమాంబా గర్భశుక్తిముక్తాఫల, చినచెవ్వయాచ్యుతనృపాలపుత్ర, సజ్జనస్తోత్రపాత్ర, రూపరేఖావిజిత కుసుమసాయక, సకలధర్మసంధాయక, రఘునాథనాయక ప్రణీతంబైన వాల్మీకి చరిత్రం బను మహాప్రబంధమునందు ప్రథమాశ్వాసము.

వాల్మీకి చరిత్రం బను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

---

1 గుణసా, మగ్రీజ యశస్స్ఫురణచ్ఛమత్కారవాలీ — తా. 2 విగ్రీవిత — తా.

వాల్మీకి చరిత్రము

తృతీయాశ్వాసము

క. శ్రీ జనకనందనా వ
క్షోజ ప్రవిలిప్త మసృణఘుసృణక్షోద
భ్రాజిత బాహాభ్యంతర
రాజనయకలాకలాప రఘుకులదీపా! 1

వ. అవధరింపు మప్పూర్వతుం డమ్మునుల కిట్లనియె నవ్విధంబున
నా శబరనాథుండు 2

క. బాలుని లీలన్ మత్తుని
పోలిక నితరంబు బుద్ధిఁ బొదమక యతఁడు
ద్వేలాత్మానందసిర
శీలుండై ఘోరతపము సేయుచునుండెన్. 3

క. అతని శిరంబున [1]సప్రతి,
హతహుతవహకీలజాల మద్భుతధూమ
ప్రతతులతో నుత్థితమై
యతర్కితోపప్లవంబు [2]నడరం జేసెన్. 4

వ. [3]యుగవిగమంబునందు జను బల్లములం గప్పు కల్లడంబులన్
బొగులుఁగఁ గొన్నిదిక్కులఁ గపోతకపోతసమూహధూమ్రమై
పొగయుచుఁ గొన్నిదిక్కులఁ బ్రభూతశిఖాచయమంటు మింటిపై
నెగయుచు నన్నిలోకములు నేర్చెఁ దదీయ తపోగ్ని మిక్కిలిన్. 5

1. సీప్రతి, హతపటురవవహ్నిజాల మద్భుతధూమ — ఆ. 2 లడరం—తా. 3 ఉగ
మునసంబయంచు — ఆ.

క. గుజగుజ లాడుచు వెడలిరి
గజగజ వడఁకుచును మౌని గంధర్వాదుల్
నిజవసతులు తద్ధూమ
ధ్వజకీలవ్రజము లన్నివంకలఁ బర్వన్. 6

క. ఇక్కఱణిఁ దత్తపోరణిఁ
బిక్కటిలిన వహ్ని లోకభీకరమగుచున్
గ్రక్కున దివి కెక్కిన మదిఁ
జొక్కి పురందరుఁడు బ్రహ్మపుత్త్రినితోడన్. 7

ఉ. చిత్తజవైరి పాలశిఖిచే జగమెల్లను [1]వేఁచఁ జూచెనో?
యిత్తెఱఁగంటి పట్టమున కే నిటు లుండకయుండ నెవ్వఁడే
నెత్తులు వెట్టెనో మఱియు నేకత మో వివరింపుమయ్య నా
కిత్తెఱఁగంతయుం గృతరమేశ్వరనందన! బ్రహ్మనందనా. 8

చ. [2]అన విని నారదుండు మది [3]నారసి యిట్లనె నో సురేంద్ర! భూ
మిని దమసానదీతటి సమిద్ధవిశుద్ధగుణప్రసిద్ధుఁడౌ
వనచరుఁ డొక్కరుండు రఘువల్లభుఁగూర్చి తపంబు సేయుచుం
డ నతని వేడి మిట్లు భువనంబులఁ బొక్కఁగఁజేసె నెంతెయున్. 9

వ. అక్కిరాతవరుం డనాతర సీతారమణస్మరణప్రభావంబున (విప్రభావం
బునం జెంది) యనిందితాచారుండగుచు నరవిందభవాదిపదంబు లతి
తుచ్ఛంబులుగా నెఱింగి యితరేచ్ఛలు దొఱంగి స్వచ్ఛతరస్వచ్ఛంద పర
మానందభాయంబును, సకలచ్ఛందోభిధేయంబును, మునిభాగధేయం
బుమ, భక్తజనవిధేయంబును, రామనామధేయంబును నగు నొక్క రూప
ధేయంబు నిరంతరధ్యేయంబని తలంపుచునున్నవాఁ డతనివలన నీకు
భయంబు లేదు. పురందరా! డెందంబునఁ జేయిడి సుఖంబున నుండు
మనిన నొక్కింత ప్రసన్నముఖుండగుచు శతముఖుం డమ్మునిశేఖరుం
గనుంగొని, 10

---

1 వెచ్చఁ – అ. 2 అనవుడు – తా. 3 నంతయునారసి – తా.

ఇంద్రవర్ణనము

సీ. నముచిజంభవిజృంభణము చించి మించిన
కతలు వ్రాసిన భిత్తికలు చెలంగ
సంతానమంజరీ సంతానములు గూర్చి
కనుపట్టు పట్టు మేల్కట్టు లమర
గంధర్వభామినీగాంధర్వ సంగతి
ఘుమ్మను పసిఁడి టంకులు వొసంగఁ
గడల[1]లోకముల నిల్కడలు గన్గొనవచ్చు
రమణీయ మణిజాలకములు దనర

గీ. నిర్మలప్రభ మీఱు సుధర్మయందుఁ
జుట్టు నుచితాసనంబుల సురలు మునులుఁ
గ్రమ్మికొని కొల్వ ఘనవై భవమ్ము మెఱయ
నిండుకొలువున [2]నుండి యాఖండలుండు. 11

*గీ. గురునితో నారదునితోడఁ గొంతతడవు
సరససల్లాపములఁ బ్రొద్దు జరపుచుండి
రంభ నిచటికిఁ దోడ్కొనీ రమ్మటంచు
నానతీ వేత్రహస్తులు నరిగి యపుడు. 12

రంభ ఇంద్రుని కడకు వచ్చుట

ఉ. కన్నులపండువౌ నొక యగారములో రతనాలమేడ యొ
ర న్నునుగెంపుటంచు నెలతాల మెఱుంగు టరుంగు మీఁదఁ దా
నన్నలకూబరుండును మనోహరలీలల నెత్తమాడి తే
పన్నిదమంచుఁ బంతములు వల్కచు నుండెడు రంభఁ జూచుచున్. 13

---

1 లోకములు – ఆ. 2 నుండు నాఖండలుండు – తా.

* పూర్వముద్రణమున లేదు.

గీ. నిండు కొలువుండి యమరవిభుండు నిన్ను,
బిలిచి తెమ్మనె రమ్మని పలుక రంభ
రమణు కెదండగొని యెయ్యారంబు మీఱ
జగతి [1]వ్రేల్మిడి కై సేసి సఖులు గొలువ. 14

సీ. నునుము త్తియపుదీవ పనికుట్టు కనుపట్టు
పట్టు చన్కట్టు సంభ్రమము జూప
నిండుచందురుకావి నెఱికచే రంగారు
కడవన్నె బంగారుకా నె [2]యెసగ
[3]వలిచుట్టి పూదండ వెలిచుట్టు గననొప్పు
కప్పు చిప్పిలు సామకొప్పు దనర
ఝళఝళంఝళనాద హళహళితంబైన
బిరుదువ్రజపు జల్లిపెండె మమర

గీ. మాటికిని ప్రేమ జయడిండిమంబు మొరయ
రయము భయమును నయమును బ్రియము నమర
నమరవల్లభు కొలువున కరుగుదెంచి
రంభ సన్నుతనాట్యసంరంభయగుచు. 15

వ. [4]ఇట్లరుగుదెంచి. 16

క. అమరీజనకరచాలిత
చమరీవాలానిలాభిసంచలదలక
భ్రమరీసంయుతుడై వి
భ్రమరీతి చెలంగ హరి విరాజిలుచుండన్. 17

క. కనుగొని సమ్ముఖమునకుం
జన కటు లేతెంచి వచ్చి సవినయగతులన్
మును లోచనరుచివీచిక
ల నీలములు వడచి చుట్టులన్ వైచి తగన్. 18

---

1 వేడిగ్గి—తా. 2. వొసగ—తా. 3 వెలిచట్టు—తా. 4 ఇట్లువచ్చి—తా.

క. కరకంకణనిక్వణములు
బెరయఁగఁ దగ మ్రొక్కి లేచి పీఁదికిఁ జని ని
ర్జరవల్లభ ముందటఁ జం
దురుకావి చెఱంగు కప్పుతో నటు నిల్చెన్. 19

క. నిలిచినఁ గనుఁగొని సురపతి
పలికెం గమలాస్య లాస్యపరిచితి నీకున్
దులలే రెచ్చట నచ్చర
చెలువలలో నిది జగత్ప్రసిద్ధము సుమ్మీ. 20

క. అటుగన ఘనకార్య మ్మీ
కట్టి గలిగిన దివుడు నీవు గడఁగి మనోభూ
పటుశరలక్షణమగు నీ
కటాక్షవీక్షణముచేతఁగాఁ జేయఁదగున్. 21

చ. అన విని రంభ జంభరిపునానతముం గని స్వామి! నన్నుఁ జే
సిన బహుమాన మేమనుచుఁ జెప్పఁగ[1]వచ్చు సమస్తదిక్పతుల్
విని మది [2]మెచ్చిరయ్య పదివేలు విధంబుల నట్టి నన్ను నీ
పొనరఁగఁ దిట్టినట్టి యల యూర్వశి గర్వము నొంచి రందఱున్. 22

క. మొన్నటి యుత్సాహము నే
డున్నందున నీప్రతాప మూఁతఁగఁ గొని యే
నెన్నంగ గార్యములు సి
వన్నెఁ [3]ఘటియింపలేనె? జగములు మెచ్చన్. 23

రంభ యింద్రునికిఁ దిట్టినది గర్వము చెప్పుట

ఆ.వె. [4]నిన్న మీరు నాకు మున్నించి యిచ్చిన
బిరుదు బూని యమరు లరుదుపడఁగఁ
గేళిలోనఁ జొచ్చి యే రాఁగ నూర్వశి
యుర్వశిథిలభావగర్వయగుచు. 24

---

1 నవ్వి—ఆ. 2 నెంచరయ్య—తా. 3 ఘటియింపవలెను—తా. 4 అన్న—ఆ.

క. బిగు దెవ్వ రిచ్చిరే యా
దొరకు ప్పినకు నిఁక నీ రి దొరకుంగదఁ! నా
సరిపాత్రవె నీ కెక్కుడి
బిరుదని 1యన్నుకొని నన్నుఁ బేర్కొని తిట్టెన్. 25

గీ. కొలువులో బిరుదుకా సెను నిలిచి లాస్య
కళలఁ గల మేలు చూపంగవలయుఁగాక
వా కలదటంచు నెన్నేని వదరుచుండ
శిక్ష సేయకయుంట యుపేక్షగాదె. 26

చ. భయమటి యాడె వెండియు సభ న్నిను భంగ మొనర్తు నీపయిన్
దయగలయట్టి యర్థపతినందనుఁడుం దలవంచునంచు లోఁ
బ్రియపడి యిండ్లనున్న దొరబిడ్డల నాడుదురే? సురేంద్ర! యా
పయి మఱియేమివచ్చునొ! 2యపాయము నేరఁగరాదు పిమ్మటన్. 27

గీ. కలవి లేనివి దొర సమ్ముఖమునఁ గలవ
టంచుఁ బలుకంగ వచ్చునె? యమరనాథ!
హరిణి యనియెడు తామరసాక్షి సాక్షి
నిలిచియున్నది యదియెల్లఁ 3దెలిసికొనుము. 28

క. లాలించి స్వామి బిరుదులు
పాలించితి రనుచు నపుడె 4పదరకయుంటిన్
వాళించివిడుతు గర్వము
చాలించి సనంగ దాని సరివారు నగన్. 29

క. అని యిట్లు రంభ యూర్వశి
దను నాడిన పలుకు లెల్లఁ దప్పకయుండన్
మునుకొని చెప్పిన దంతయు
విని వెడవెడ నవ్వి యమరవిభుఁ డవ్వేళన్. 30

---

1 యెన్నుకొని—ఆ. 2 యుపాయము నెన్నఁగరాదు—తా. 3 దెలిసికొనుము—ఆ.
4 వదరక—ఆ.

క. బొరా యూర్వశీ గర్వము
బీరము రంభకును మెచ్చి బిరుదిచ్చుటయే
నేరమె ? విద్యలు దెలియన్
నేరమె ? తన యాటనేర్పు నేఁదేర్పరుతున్. 31

వ. అని పలికి యూర్వశి నిచటికిఁ దోడ్కొని రమ్మని వేత్రహస్తులం
బమప వానునుం జని యొక్క హరినీలసౌధవీథికాంతరాళంబున నతి
విశాలంబగు శ్రమకూటంబున నచ్చరచెలుల కూటంబునకు నొజ్జయై నటన
పాటవంబుల గరపు నత్తెఱవం గనుంగొని నేఁడు నిందోలగంబై
యాఖండలుండు నృత్తప్రసంగంబు సేయుచు నిన్ను బిలువనంపె ననిన
నమ్మత్తకాశినియు నాననంబు ప్రకాశింప నేఁడు రంభాగర్వభంగంబును
మదీయ నాట్యవిజృంభణంబును నేర్పడుంగదా యనుచును గైసేసి
[1]యుల్లాసంబున

ఊర్వశి ఆగమనము

సీ. వలరాజు మదదంతి తలమాళిగ యనంగఁ
గలికిచన్నులఁ బిట్టుకంచె లలర
రతిచేతిజీనిసురఁటియౌనిది యనంగఁ
గనుకుబింగరువ్రాఁత కాసె మెఱయ
శృంగారఫణిఫణాభంగిఁ దాయెత్తుచుట్లఁ
గప్పు మీఱెడు సామకొప్పు దనర
నంఘ్రిపద్మము చుట్టు నతివలయంబుగా
నీలాలసరిపెణల్ నీటుసూపఁ

గీ. బసిఁడి తీఁగెకు నార్చిన పటిక వోలెఁ
జిటులు గందంబు నెమ్మేన జిగి దొలంక
నృత్తవేషంబు మిక్కిలి బిత్తరింప
వచ్చె నూర్వశి సకియ లిర్వంకఁ గొలువ. 33

---

1 యుల్లంబున—ఆ.

ఉ. వచ్చి జోహారు సేసి నిలువన్ సుతనాథుఁడు చూచి రంభతో
మచ్చర మేటికిన్ విరుదుమాటలకుం బనియేమి నీకు నీ
పెచ్చులు వల్కనేల నినుఁ బెంచినతండ్రికిఁ గీర్తి మిక్కిలిం
దెచ్చితి విద్య గల్గుటకుఁ దిట్టుటయే ఫల మింత చాలదే. 34

క. అని యిటు లింద్రుఁడు పలికిన
విని యూర్వశి కేలు మొగిచి వినయంబున నో
ఘనవాహన యెదురాడం
జన దైనను విన్నవింతు సర్వజ్ఞనిధీ. 35

క. ఇన్నాళ్ళు నన్ను మిక్కిలి
మన్ననగావించి చాల మంచిన నీవే
కన్నడుగు సేసి తేమని
విన్నప మొనరింతు నీకు విబుధాధిపతీ. 36

ఊర్వశి రంభ నదిక్షేపించుట

క. నాకాధిప! యిటు రంభన్
నాకుం బ్రతి సేయుటకు మనం బలరేఁ [1]గదున్
లోకమున నెండు గలిగినఁ
గా కరయఁగ నొకటి మేలి గానందగునే. 37

ఉ. ఏలినవారు మెచ్చి విరుదిచ్చినవార్తలు విన్నదానినై
తాళితిఁగాక తా విరుదుఁ దాల్చితినంచు [2]వహించుకొన్న నా
వేళనె యందఱుం గనఁగ వే విడదుత్ తెగఁగోసి దానిచే
వ్రాలఁగ నీడిపించుకొని వత్తుఁ జుమీ యిటకున్ సురోత్తమా! 38

సీ. శివుఁ డొక్కనాఁడు దేశికి మెచ్చి నా కిచ్చెఁ
బెద్దవ్రజపుకుచ్చు బిరుదు విటె
నాతండ్రి హరి యభినయము మేలని యిచ్చె
హరినీలముల కడియాల జోడు

---

1 దగున్—ఆ. 2 వహించెనొక్కొ...ఆ.

చతురాననుఁడు సరస్వతియు గానము మెచ్చి
యొసఁగి రంచలయంచు పసిఁడికాసె
విత్తాధిపతి తాళవిజ్ఞాన మరసి ప్రే
మఁ [1]జెలంగను జయచామరము లిచ్చె

గీ. నెన్నియేనియుఁ గలవని యెన్ని చూడఁ
బెట్టఁబెట్టఁడు చిరుదులు గట్టి పెట్టి
యున్నయవి వాని నేఁ జూడ నొక్కనాఁడు
బిరుదు లేటికి విద్యయే [2]బిరుదుగాక. 39

గీ. నాట్యసంగీతకళల నెన్నంగ నన్ను
రంభవోలుట యెంత దూరంబు చఁలప
దేవకులనాథ! నా యొద్ద దిద్దువడిన
[3]తాళదరిదానినైనను బోలఁగలదె. 40

గీ. తారతమ్య మెఱుంగనిపారియొద్ద
నుండు కంటెను నడవులఁ గొండలందు
నాకు నలమలు దిని యల్ల హరునినైన
మురహరునినైన గొల్చుట ముఖ్యవృత్తి. 41

క. వానవ నాట్యంబున నా
వాసి యెటింగియును నన్ను వంచనచేతన్
గాసిఁబడఁజేసిన నది
నీ సర్వజ్ఞతకె [4]కొదవనిలుచుం జుమ్మీ. 42

క. ఇదె పటి గటుకొని మీ
యెదుట న్నిలిచితిమి నేఁడ యిద్దరమును గొం
తడడవు నూ నాట్యంబులు
పదరక వీక్షించి వాసి పరికింపుఁ డొగిన్. 43

---

1 జెలంగి యుభయచామరములిచ్చె-ఆ. 2 బిరుదుగాదొ-ఆ. 3 బొలఁతి యెన్నటి కిని నన్నుఁ బోలఁగలదె-తా. 4 కొఱత-ఆ.

వ. అని యివ్విధంబున నూర్వశి సుపర్వసింహాసనాధ్యక్షు సమక్షంబున నది
క్షేపంబులు (పేసి) పలికి, యంత నిలువక యంతంతకుం బ్రబలు
నలుక నొక్కింతయు నణుకక పట్టునలంబునం (?) దిట్టుచుం (బుస
కొట్టుచుం) బట్టుకుబుసంబు పక్కున ద్రీల నవేలధారాళస్వేదకణ
జాలంబు (ఫాలంబునం) దరంగితంబగుచుం గురంగమదరంగత్తిల
కంబుం గరఁగింప హృదయకుహరంబు వెడలియాడు కోపభుజంగంబు
తెఱంగునం గీలుజడ యిట్టట్టు చలింప నిలింపవల్లభుం [1]జూడక యుచ్చావ
కనద్రత్నరుచిరింఛోళులు వియత్తలంబునం దెరలెత్తఁ దత్తరంబునం
దల యూఁపుచు సువర్ణ [2]సముత్కర్ణతాటంక సంకలి తారుణమణీప్రభా
డంబరంబులు [3]ప్రతిబింబితంబులై యంబరంబునం జెందిరంబుఁ జిలికిన
పోలికఁ గపోలఫలకంబులు జేవురింపఁ గెంపుగదురు లోచనంబులం జుర
చురం జూచుచుఁ గుచచూచుకంబులపయిం గొట్టువడిన హారమౌక్తిక
ఘటంబులు చుట్టునుమిట్టిపడంజలపట్టి దీనింగొట్టింపకయుంటినేనిహరిపట్టినే
యని దట్టించి కరంబున నురంబుఁ దట్టి [4]దట్టిచెఱంగురంగు నీలంపుఁ
గుచ్చులు విచ్చలవిడిం జెదరి పరవం బడరి పదరింపన్మణీపుంఖితసింహ
ముఖబిరుదనూపురంబులు బిట్టు మొరయ రయంబడర నడుగులు దాటిం
పుచు (రోషంబు వాటింపుచు) విద్యావిశేషంబులు చాటింపుచు నెడనెడం
జగడంపు జడదారిం దన దారిం జూపువఱపి యొక్కింత ప్రక్క
లెగయంజొక్కి నగుచుఁ గ్రుక్కిళ్లు క్రుంగుచు మెడ నిక్కించి కుంచె
సారించు నెపంబున నెచ్చరింప మిగుల మచ్చరింపుచు సంరంభంబున
రంభం గడిసి యిట్లనియె. 44

చ. హరిహయుఁడిచ్చినన్ బిరుదు లందుట పాడియె నీకు రంభ! నా
[5]సరసన దేశి శుద్ధ బహుచారుల నాడఁగలావె యంచు వే
సరిగ మెఱుంగుటంచు వగచందురుకావి మెఱుంగురంగు బం
గరు నునుగొంగు పట్టి సురకాంతల చెంతనె పంతమాడఁగన్. 45

---

1 జూడకయుఁ జూడఁగనద్రత్న ఆ. 2 కర్ణతాటంక-ఆ. 3 ప్రతిబింబించిన చందం
బునం జెందిరంబుఁ-ఆ. 4 తట్టి-ఆ. 5 సరిగన-ఆ. సరగన-తా.

క. పట్టిన రంభయుఁ [1]జేయిటు
[2]దట్టిపడిన్ [3]తగటుదట్టి తళుకు బెళుకు లి
ట్టట్టు మెఱుంగుల తెఱఁగునఁ
జుట్టున్ వలగొనఁగఁ దిరిగి సురపతితోడన్. 46

ఉ. దేవరయాజ్ఞకే వెఱచితిన్ సురనాయక! కొంగువట్టి న
న్నావల నొక్కఁయింతి నిలయంబునకుం జనఁజాలనయ్య! లో
చేవడ నిప్పు డూర్వశిని [4]సీయని యందఱు నవ్వఁజేయనే
[5]కావర మింక నింక ననుఁ గావుమటంచును బల్కఁ బల్కఁగన్? 47

చ. అన విని యూర్వశీరమణి యానన మింత చెమర్పఁ వాలుఁగ
న్గ్రొనలను గెంపుడా ల్గిగుడ గుబ్బమెఱుంగుమిటారిచన్ను ల
ల్లనఁ జలియింప నూర్పులు దళంబుగ [6]వేఁడిగఁ గ్రమ్మ నయ్యనం
గుని నునువాడిపువ్వు బరిగోలవిధంబున నల్కఁ బల్కఁగన్. 48

గీ. వేయుగన్నులు గలిగిన వేల్పుజేఁడు
తరము గననేర కిత్తఱి బిరుదు లిచ్చె
రంభ వాదాడు[7]నట్టి సంరంభమునను
[8]జుణుఁగనిచ్చునె యూర్వశి సుద్దు లేల? 49

క. నా జనకుఁడు హరి తత్కృప
నీ జగచండమున వెలయు నిందుల నొకచోఁ
దేజరిలు నొక్క దొరచేఁ
బూజఁ గొనిన సీదు గర్వమున కెనగలదా! 50

వ. అనిన రంభ రోషవిజృంభణసూచనలోచనకోణాంకురితశోణప్రభాక్రమేడిత
కర్ణతాటంకరత్న ప్రభాడంబరయగుచు నిట్లనియె. 51

---

1 జేయట_ఆ. 2 దట్టివగన్_తా. 3 తగులు దట్టి_ఆ. 4 నిఁజేయనియందఱు_ఆ.
5 కావరమింకె_ఆ. 6 వెండిగ_ఆ. 7 నిట్టి సంరంభమునసె_ఆ. 8 జుణుఁగుగని
యి చెయూర్వశి సుద్దులెల్ల_ఆ.

క. హరి మన్నన గలదంచును
గరువంబునఁ బలికె దీవు కనుగానక యీ
హరిమన్నన నాకుం గల
దరయఁగ నీ మహిమలెల్ల నమరు లెఱుఁగరా! 52

క. ఇతఁ డింద్రుఁ డతఁ డుపేంద్రుం
డితనికి నతనికిని వాసి యెఱుఁగఁగరాదే
పితృభక్తి నెద్ది యేనియు
నతిశయముగఁ బలికె దిది యహంకృతి యనరే. 53

సంగీత నాట్యవిద్యాప్రస్తావము

సీ. ఆదితాళము ద్వితీయక మంతరక్రీడ
[1]జయమంగళము జగజంపెలీల
[2]చాచపుటంబు [3]చచ్చత్పుటంబును షట్పి
తాపుత్రకంబు విద్యాధరంబు
రతిహంసలీల శ్రీరంగంబు రంగంబు
కంకాళ ఖండ[4]కంకాళములును
కోకిలప్రియము విలోకితంబు కుడుక్కా
డెంకి త్రిభంగి పుట్టగవిజయము

గీ. నందినందన జయసింహ నందనమును
మొదలుగాఁగల తాళముల్ మొనసి [5]పన్నె
గూడి కవచముగఁ గొని యాడితేని
విదుల [6]లిదె యిత్తు నీకు నే గిరుదటంచు. 54

ఉ. [7]పేరణి తండలాస్యమును బ్రేంఖణ కుంథరినాఁ జతుర్విధో
దారమనైన నాట్యమిల యందము లెల్ల నెఱింగి యందు [8]నిం?
పారుచునుండు మూఁడుపదులాఱునునై తగు నంగహారముల్
రా రసభావపుష్టు లలరన్ నటియించెడి మూట లేటికిన్. 55

---

1 జయమంగళమ్మును జంపెలీల—ఆ. 2 చాచపూటంబు—ఆ. 3 చర్చత్పుటంబును—తా.
4 కాకాధములును-ఆ. 5 నున్న-ఆ. 6 లిని-ఆ. 7 బేరణి తండలాస్యమును-ఆ.
8 నే, పారుచునుండ ముందు విధులాఱును—ఆ.

వ. అనిన నూర్వశి గర్వసింధుబంధురతరంగాయిత భ్రూభంగ
యగుచు 56

క. నలినాక్షుఁ డుపేంద్రుండై
బలి నడపఁగ స్వర్గమర్త్యపాతాళంబుల్
గొలువఁడె పాదత్రయి నా
యలఘుమహిమ యేరికైన నలవడఁగలదే. 57

సీ. సంయుతా సంయుత [1]సంజ్ఞకహస్తముల్
పదుమూఁడు నొకయిరువదియునాల్గు
[2]త్రింశద్గతులఁ బొల్చు నృత్తహస్తంబులు
నైదు వక్షంబులు నైదు [3]కటులు
స్కంధంబు లాఱును గంధరల్తొమ్మిది
జానువు లేడు పార్శ్వంబు [4]లైదు
నుత్తమాంగంబు లేకోనవింశతి దశ
బాహుల్ త్రికుక్షులు పదములాఱు

గీ. స్థాయిదృష్టు లెనిమిది సంచారిభావ
దృష్టు లిరువది రసదృష్టు లెనిమిదియును
బొంకముగఁ జూపి వింతకోపులు నెఱంగ
నాడఁగలిగిన గలహంసఁ బ్రోడి నీకు. 58

ఉ. అప్పుడె యేల యిప్పుడును [5]నాఁగకమానను కొంగుపట్టి ని
న్నిప్పురుహూతు ముందఱనె యుండఁగఁ జూడఁగ నీవు చూచెదేఁ
జెప్పఁగనేల యేమనిన [6]జెల్లదె విద్యలు గల్గువారికిన్
దప్పక యాడు చాలు[7] నెఱజాణియ [8]యుంకిట వింతకోపులన్. 59

క. ఆడుము నీ బిగువులు నా
నాడుము పలుకులకు నేమి యదిగాకున్నన్
బాడుము చదువుము మిన్నక
కూడునె యిటువంటి బిరుదుగొన నేనుండన్. 60

1 సంభవ—ఆ. 2 త్రింశద్గణంబున—ఆ. 3 ఘటలు—ఆ. 4 లేఘ—ఆ. 5 నాఁగక మానగకొంగుపట్టెదే—ఆ. 6 జెల్లదు—తా. 7 నెఱతాళ్మియ—ఆ. 8 యొక్కటి—ఆ.

క. అన వివి రంభ విజృంభణ
మొనరంగా బలికె నలుక నూర్వశి యౌనౌ
నినువంటి మచ్చెకంటికి
ననువగునే యిట్టులాడి యాడించుకొనన్. 61

వ. అని యిట్లు పెండియు నొండొరుల మీఱుచు సాటికిం బేటికిం
బాటిల్లు రోసంబుల నెడనెడ హాసంబు లడర మణికంకణ
ఝణంఝణాఝణితంబులు బెరయ భయంబునం గరంబులు
ద్రిప్పుచు* (మర్మంబులు దెప్పుచు) రూక్షకటాక్షవీక్షణంబులు
గ్రప్పుచు నుక్తిప్రత్యుక్తిచమత్కారంబులు మీఱ నహంకారమున: 62

క. మానివి యేకాశీతి
[1]స్థానంబుల మెఱసి నిలిచి దశమండలముల్
వూని నటియించు మెచ్చెద
మానసమున నీరసంబు మానకయున్నన్. 63

క. కరణములు నూటయెనిమిది
వరుసం గొను నీకు మెచ్చి పర మిచ్చెద నా
సరి కొంత పత్తువని స
త్కరణంబులు గలుగు నిపుడు తగ సభలోనన్. 64

గీ. కడఁగి [2] షట్త్రింశదుత్పలకరణములును
హావణు [3]గనుపించి యెనుబదియాఱు గగన
భూమిచారులు గలుగు నేర్పులును మెఱసి
శ్రమ [4]మఱఁగ నిల్చియున్న నా సాటి[5]వత్తు. 65

గీ. అబల యాంగికవాచికాహార్యసాత్వి
కములనఁగ మించు నభినయక్రమము లమర
నమరవిభుమీఁది [6]చరువులు హారువు లెల్ల
సరసముగఁ గొను విరసంపు సరణు [7]లేల? 66

---

* పూర్వముద్రణమున లేదు. 1 స్థానకములు—తా. 2 షట్త్రింశదుత్పలీకరణము
లును—తా. 3 గమకించి—ఆ. 4 మమర—ఆ. 5 వత్తి—ఆ. 6 దరుపులహారువుల్ల—ఆ

ఉ. ఇచ్చట నేల యిద్దఱము నిప్పుడ యేఁగి సభాంతరంబులన్
మెచ్చులు [1]దెత్తమే కళల మేల్పొకటింపుచు నింటఁ గెల్చి కా
రచ్చను గెల్వఁగావలయు [2]రట్టడి కాదిటువంటి సుద్ది లే
నిచ్చినఁగాని [3]లేవు చలియించుసె రంభయు [4]దంభయుక్తులన్. 67

సీ. జడధిభంగముతోడ జనియించినట్టి నీ
కే భంగమునకు నింకేలె తలఁక
జడనిధికాయికి జనియించినప్పుడే
భంగంబు నీకుఁ జొప్పడకయున్నె
దళమెత్తి యాడినంతన తల వంచెదు
రంభ యిందులకు సంరంభ మేల
దళమైన విద్యయందము చూపకుండినఁ
డలవంపు నీకెపో తలిరుఁబోఁడి

గీ. [5]యర్భపతిపటి చేపటినంతనుండి
[6]యిట్టిగర్వంబు పుట్టెనో యిది సహజమొ
యర్భవంతుల విద్యయే యతిశయించు
నర్భమూలంబు జగమెల్ల నఱఁగ వినవె ? 68

సీ. దారుసంజీవని చారుసంగీతవి
ద్యకునుండ నీ గాన మలరఁగలదె ?
కనకాంగి [7]యాంగికక్రమమె చేకొనియుండ
నీ యభినయ మింక [8]నిలువఁగలదె ?
పుంజికస్థల శబ్దములపుంజి గనుపించు
టకె పూన నీపల్కు ప్రకటమగునె ?
క్రతుళుల్కు దేశినిల్కుడల కేననిపల్కు
నీయాటపరిపాటి నెగడఁగలదె ?

---

1 దెత్తమిప్పుకలమేల్—ఆ. 2 రట్టడినాదిటువంటి—ఆ. 3 యింకఁ—ఆ. 4 వృత్తితోన్—తా. 5 యర్భపతివట్టిఁజేపట్టినట్టికతన—ఆ. 6 యింత—తా. 7 క్రమమెచేకొనియుండ నాత్రమోల—ఆ. 8 నిలుపవలదె—తా.

గీ. వెండి యొకొక్కక్క విద్యకే వేఱువేఱు
రచ్చకెక్కిన యచ్చరల్ మచ్చరించి
యుచ్చరించినమాత్ర నీ యొచ్చె మెంచ
వొచ్చియుండంగ నీ గర్వ మెంతగలదు. 69

క. అచ్చరలు నేఁడు క్రొత్తగ
వచ్చిరొ నా విద్యఁ గలుగు వగలెల్లను వా
రిచ్చల నిచ్చలు మెచ్చరొ ?
మచ్చర మింతేల తేల మాటాడుదురే. 70

క. అని యిట్లు రంభ యూర్వశి
యును గలహించంగ నింద్రుఁ డోహో నిలు రం
భ నిలువు మూర్వశి యని వా
రిని వారింపుచును డగ్గరికిఁ బిల్చి తగన్. 71

క. [1]చెలులార ! మీదు విద్యా
విలసనముల మహిమ నేఁడు వింతగఁ జూడన్
వలెనె కిరీటము వెట్టిన
తలకున్ సుళ్ళడుగఁబోవఁదగునే యెందున్. 72

ఇంద్రు నియోగము

ఉ. మానినులార ! మీ నటనమార్గములందుఁ బరస్పరాధిక
న్యూనత లెంచలేఁడు హరియుం దమసాతటి నిప్పు డుగ్రతన్
బూని తపంబు సల్పెడు తపోధనశేఖరుఁ డొక్కరుండు మీ
మీ నిపుణత్వముల్ [2]దెలియు మేకొని యమ్ముని లోనుజేసినన్ 73

---

1 చెలువగుమీదగువిద్యా—తా. 2 గనెద-తా.

సీ. లోచూపు మరలించి లోచనంబులు విచ్చి
[1]సొలసి మీ ముఖములే చూచుచుండ
మంత్రస్మరణ మాని మౌనంబు దిగఁద్రోచి
యలరి మీతోడనే పలుకుచుండఁ
బద్మాసనము వీడి భావస్థిరతఁ బాసి
మరగి మీ వెంటనే తిరుగుచుండ
ననశనస్థితి డించి యనిలపూరణ రోసి
మీ రిచ్చు ఫలములే మెసవుచుండ

గీ. [2]నమ్మహామునిఁ గాముని యలరుటంప
సోనలను ముంచి త త్తపస్స్ఫూర్తితాప
మెల్లఁ బో మెల్లనే యలయించి మీరు
చన్నుఁగొండలపై నుండఁ బన్నవలయు. 74

క. ఇద్దఱిలోపల నెవ్వతె
దద్దఱిలక యతని ధైర్యధనముఁ గొనెడు నా
ముద్దియకే యీ బిరుదుల
పద్దులు దగు నిది నిజంబు భామినులారా. 75

చ. అని సురనాథుఁ డాచెలుల కప్పుడు కల్పకసంభవంబులౌ
ఘనమణిభూషణంబులును గాంచనచంద్రకితాంచలంబులై
కనగు చంద్రకావి ననుగావులుఁ [3]గొంకని యిచ్చి వేగఁ [4]బొం
డనినఁ గరాబ్జముల్ మొగిచి యచ్చర నెచ్చెలు లిచ్చ మెచ్చగన్. 76

సీ. చెఱుకువి ల్లసదని వెఱుకుమీ యీ కొమ్మ
బొమవింట నలిమౌర్వి [5]వోతుగాని
కాలంబు గాదని కళవళపడకుమీ
కలికిపాటలఁ జూచి నిలుతుగాని
[6]యెవఁకందునను గుంది యెవఁడకుండుమీ
సకి మోముచాయనే చనుదుగాని
గందంపుఁ గొండపైఁ బొందులే దనకుమీ
చెలి యూర్పునెత్తావిఁ బొలుతుగాని

---

1 సోగమీ మొగములే-ఆ. 2 నలమహాముని దా మది యలరుటంప-ఆ. 3 గొమ్మని-ఆ,తా. 4 బొమ్మని న-ఆ-తా. 5 మోతు-ఆ. 6 యెదఁగందువనుగుంది-ఆ.

గీ. మదన మాధవ శశధర మలయపవన
యనుచు గతి చూపి శుకపికహంస భృంగ
కేకులకు సతి [1]పల్కులు గీతి నడయు
జూపు గుయలును బలభేది చూపి పనుప. 77

గీ. ఇంతమాత్రంబు మీ రానతిచ్చినపుడె
యెంత యుగ్రుండొ? యామౌని యేమియైన
నేమి నీ కృప గల్గిన స్వామి యెట్టి
కార్యమైనను సాధింపగలము సుమ్ము. 78

క. మందమరు దిందుమాధవ
కందర్పాదులను దోడుగా నిడుకొని సం
క్రందన కదలెద మేమిదె
మందాకిని దాటి నేడె మహిమండలికిన్. 79

క. అని యనిపించుకొని సురాం
గన లమ్మని నెమ్మనంబు గరగించుటకున్
గనుసన్నలనె యుపాయము
లనువుగ [2]నూహించుకొని ప్రయాణోన్ముఖులై. 80

రంభోర్వసుల ప్రయాణము

సీ. పుంజికస్థల యలంబుస మనోరమ హేమ
దారు సంజీవని చారునేత్ర
కనకాంగి ధాన్యమాలిని వపుష్మతి శుచి
స్మిత సులోచన నీల మిత్ర [3]కేశి
దేవి విద్యుద్వర్ణ దివ్య తిలోత్తమ
చిత్ర సేన ఘృతాచి చిత్రరేఖ
[4]జలజాస్య మేనక శశిరేఖ గోపాలి
ప్రమ్లోచ విశ్వాచి [5]పంచచూళ

---

1 యెలుగును-తా 2 నుహింపుమని_ఆ. 3 కేళి_ఆ 4 సహజన్య_తా.
5 పంచమాళ_ఆ.

గీ. లలిత క్రతుశుల్క కర్పూరతిలక హరిణీ
మొదలుగాఁగల యచ్చర ముదిత లెల్ల
నొనరఁ దము గొల్వ రంభయు నూర్వశీయును
నందనవనంబునకు నేఁగి యందు నిల్చి. 81

క. మందార కల్పతరు హరి
చందన సంతాన పారిజాతంబులచేఁ
బొందుగ భూలోకంబున
కుం దగిన సువస్తుతతులు గొనుచున్ వేడ్కన్. 82

క. నందనము వెడలి పయనపు
టందముగ జవాదిపూఁత [1]లలఁతి తొడవులున్
గుందనపుటంచు వగజిలు
గుం దెలి[2]సాలువులు జారుకొప్పులు నొప్పన్. 83

సోమయాజుల వర్ణనము

చ. నడచిరి యంత [3]వారి భవనంబుల నుండెడు సోమయాజు లె
క్కుడు తమిఁ బాయలేమి వడిఁ గూడఁగ [4]రండిక వాజపేయు లె
క్కడి పయనంబు వచ్చె మన కక్కము లీగతి [5]నుండ నేటికిన్
[6]జడిసెడు పొండరీకులని సారెకుఁ బల్కుచు నెండ కల్కుచున్. 84

క. పెంజెమట [7]లూర దోవతి
పింజెలు మాటికిని గాళ్ళఁ బెనఁగొనఁ గడుపుల్
గుంజెలు వెట్టఁగ వేలుపు
లంజెలఁ గూడంగఁ జని హాహాళి మెలయన్. 85

---

1 లలఁది_ఆ. 2 సాలియలు_ఆ. 3 రంభభవనంబున_ఆ. 4 రండిటు_ఆ
5 నుండె_ఆ. 6 జడిసెదరు_తా. 7 జార_ఆ.

సీ. రత్నకంబళ మతిరాత్రులు గొంచు రా
సర్వతోముఖులు వేసరఁగ నేల
తాళవృంతంబు మాపాలిది చయనులు
జగడంబు లాడక చనుడు కడకు
కపురంపుఁ బెట్టె మీ కటడ యెఱుఁగరా
సత్రయాజుల కింత చలముగలదె
ముత్యాలచౌకట్ల మూట మా మోపౌట
తెలియదే [1]వాజపేయులకు నెపుడు

గీ. నాఁడె క్రతువులు రామార్పణముగఁ జేయ
కునికి [2]నీ పాటు వాటిల్లె మనల కనుచు
సొరిదిఁ జనుదెంచు [3]యజ్వలఁ జూచి నవ్వి
యవ్వి బుధకామినులు వారి ననిచి యచట. 86

క. తగువారి వెంట రమ్మని
గగనంబున నడచి రింద్రఘనసౌధంబున్
మగుడి మగుడి చూచుచు న
మ్మగువలు మఱి వారినంటి మార్గమునందున్. 87

రంభోర్వసుల వైభవము

ఉ. పట్టుగుడారముల్ చికిలిబంగరు వ్రాఁతల చిక్కు బీగపుం
బెట్టెలుఁ బచ్చతాపలకపీటలు మేలివకాసుకుట్టు మే
ల్కట్టులుఁ గ్రొత్త నెత్తపలకల్ తెరలున్ బికదారి పారువా
పిట్టలగూండ్లుఁ గ్రొమ్మెఱుఁగు బిందెలుఁ గొందఱు దెచ్చిరయ్యెడన్. 88

సీ. దంటనీలంపు చిక్కంబెలు దంతంపు
దువ్వెనల్ కుంకుమపువ్వుఁ బఱపు
సకినెలమంచముల్ చౌకంపుహొంబట్టు
బటువులు రాచిల్క పంజరములు

---

1 పౌత్రామణులకు నెపుడు_తా. 2 మేపాటు_ఆ. 3 వనుపల_తా.

పరిమళంబుల యుబ్బు బరిణలు చంద్రకాం.
తపు కోరలు విరికుందనపు గిండ్లు
నిలువుటద్దములు వీణియలు దండియలును
తాళముల్ వేణువాద్యము లురుమలు

గీ. [1]నావజంబులు ముఖవీణ లానకములు
మద్దెల లుపాంగములు సర్వమండలములు
మొదలుగాఁగల సాధనంబులు ధరించి
కొంద అరిగిరి వెనువెంటఁ గూడి యపుడు. 89

సీ. భృంగంబు చెలిచూపు బెళుకులో నిలువుమీ
మొక్కలంబున నొంటి మొక్కపోక
చిలుక! చిల్కలకొల్కి పలుకులో మెలఁగుమీ
[2]బీరంబునను నేల బీరువోక
యంచ! యంచితయాన యడుగులో నడువుమీ
బింకంబునను మదం బింకిపోక
కోయిల! కలకంఠి కుత్తుకై యుండుమీ
మోడితోఁ జని మొగమోడిపోక

గీ. యనుచు బలముల మున్నుగా ననిచి తనకు
వెన్ను బలమయి మాధవ విధు సమీరు
లంటి నడవగఁ గదలెఁ బూవింటిజోదు
దండ నుద్దండపుంద్ర కోదండుఁ డగుచు. 90

సురాపగా వరనము

ఉ. ఇక్కరణిం బురందరపురేందుముఖుల్ చని కొంచె రెంతయున్
జక్కని చాయ నుల్లపితసారసహంసరథాంగభృంగ స
మ్యక్కలనాదమేదుర నిరంతరతుంగతరంగఘోషముల్
దిక్కుల నిండఁ బాండురుచి దేరు సురాపగ వేడుకల్ దగన్. 91

---

1 నాదజంబులు_ఆ. 2 నీరంబునను జెలి!_ఆ

గీ. కాంచి రంభోర్వసులు మదిఁ గౌతుకమున
విష్ణుపదియన సీనది వెలయుఁ జూపె
యిందు కుల్యల సాఫల్య మొందు మనము
నందనంబును దీనికి వందనంబు. 92

వ. ఆని నమస్కరించి *(తన్మహిమ విలోకించి) యయ్యండజయాన లొండొ
రులం గనుంగొని. 93

ఉ. కన్నెమిటారి బేడిసలు కన్నులచెన్ను వహింప జక్కవల్
చన్నులచంద [1]మొంద జలజాతపరాగము హత్తి ప్రత్తిపూ
వన్నియ [2]చేల లీలఁ దగ వారవిలాసినివోలె నందమై
యున్నది యిన్నదీమణి తిలోత్తమఁ చూచితె యెంత యొప్పెడున్. 94

క. అభ్రకరి జలము లోపల
నభ్రమువుం దాను గ్రీడలాడెడుఁ గంటే?
విభ్రమమున [3]నిచ్చటి మ
త్తభ్రమరము [4]లెల్ల గండతలముల నిండన్. 95

చ. పగడపుఁ జాయ ముక్కులును బాదయుగంబును బైఁడి రెక్కలున్
జిగినునుసోగ వెన్నెలలఁ జిమ్మెడు మేనులు మించ నంచ లీ
గగనతరంగిణీవికచకాంచనకంజవనీ గృహంబులన్
సొగసి [5]రమించు నింపులను చూచితె? చారుచకోరలోచనా. 96

క. అని తన్మహిమముఁ బొగడుచుఁ
జనిచని తమసాతటంబు చాయనె గగనం
బుననుండి దిగిరి నిర్జర
వనిత [6]లవనితలమున న్నవద్యుతి క్రమ్మన్. 97

---

*పూర్వముద్రణమునలేదు. 1 మొప్ప_ఆ. 2 లీలనొప్పఁగనులార విలాపివివోలె_ఆ. 3 నిచటి_ఆ. 4 లల్ల_ఆ. 5 రమించుచున్నయవి_ఆ. 6 లవనితలము నవయవద్యుతి గ్రమ్మన్_ఆ.

సీ. జలదకదంబముల్ చంద్రబింబంబులు
[1]శఫరముల్ విద్రుమసముదయములు
శంఖ [2]సంచయము కాంచనలతావలయముల్
చక్రవాకంబులు జలరుహాములు
మెఱుఁగు దీఁగియలు క్రొమ్మించు మానికము
నావర్తములు సెకతావళులును
కరికరంబులు బాలకమఠముల్ మౌక్తిక
పాళికల్ నవ్యప్రవాళములును

గీ. గగనజలనిధిలోనుండి కలసి యొక్క-
పరియ తొరిఁగెనొ యనఁగ జూపటకు దోఁచె
గాంతతరలీల గీర్వాణకాంత లెల్ల
లీవి మెఱయంగ నవనికి డిగ్గునపుడు. 98

సీ. వియదంబునిధినుండి వెడలివచ్చు ననేక
లావణ్యామయ [3]మహాలక్ష్మి లనఁగ
బ్రహ్మాండఖనిఁ బుట్టి పఱతెంచు జీవక
ళాకలితమణిశలాక లనఁగ
జలదబృందంబు లోపలనుండి దిగువకే
తెంచు కారుమెఱుంగు తీఁగె లనఁగ
మిన్నేటినుండి భూమికిఁ ద్రాలు కన్నెఁ ప్రా
యపు మేలిపసిఁడి రాయంచ లనఁగఁ

గీ. జూడఁదగి యీ మరుల్లోకసుదతు లవని
కవతరింపుచుఁ దమసొంతటాంచలమున
నిలిచి తమతమ సారస్యములు సెలంగ
మెలఁగు చుండంగ పరిచారకులు కడంగి. 99

---

1 శరభముల్_ఆ. 2 సంఘములు_ఆ. 3 మాయలక్ష్మిలనఁగ_ఆ.

క. అమ్మౌని తప మొనర్చి వ
నమ్మునకుం గట్టెదుట గనందగు బయలన్
గ్రమ్మిక్కొని పొదలు వకుళకు
లమ్మిల ఘుమ్మను సమస్థలంబున నొకచోన్. 100

చ. సమముగ మిట్టపల్లములు చక్కగ జేయుచు [1]జుట్టు నీరు వా
టము గని నాల్గువంకల గుడారము లెత్తిరి చీనిపట్టు ప
గ్గములు బిగించి గూటములు గట్టిన రాతులు గూర్చి ముందటన్
[2]గొమరగు పైడితీవపనికుట్టుల చప్పరముల్ చెలంగగన్. 101

ఉ. అక్కడి చాయ రంభయును నాత్మసఖీమణు లెల్ల గొల్వగా
డెక్కసలాడు రాచిలుక పెక్కపు మేలిగుడారునందు సొం
పెక్క వసించె నూర్వశియు నిష్టవయస్యల గూడి గండుమీన్
పెక్కియపుంగుడారమున నిల్చె బథశ్రమముల్ దొలంగగన్. 102

సాయంవర్ణనము

ఉ. అంతట నంశుమంతు డపరాంబుధి జేరె శకుంతసంతతుల్
బంతులు గట్టి గూండ్ల కెగబాఁగసాగె దిగంతసీమలన్
సంతమసంబు పేర [3]జలజంబు లుదారె రథాంగపంక్తికిన్
[4]వంతలు సేరె నుత్పలవనంబుల [5]నాడగజేరె భృంగముల్. 103

సీ. గగనాంబునిధిలోన గనుపించు మౌక్తిక
నికరంబులనగ దారకలు నిక్కె
దారకాంగన లెల్ల దమి నాడు కుందకం
దుకము చందమున జంద్రుండు దోచె
జంద్రు గన్గొని పాలసంద్రంబుపై కుబ్బి
[6]వెలసె ననంగ వెన్నెలలు గాసె
వెన్నెలబైట గర్వించి పంచశరుండు
కలువతూపులను లక్ష్యంబు లేసె

---

1 జుట్టి_ఆ. 2 గొమరుగ_తా. 3 జలజంబుముడింగె_ఆ. 4 గంతులు దీతె_ఆ. 5 నాడఁదొడంగె_తా. 6 నిండెనా బిండువెన్నెలయిగాసె_ఆ.

గీ. గలువతూపుల మర్మముల్ గాడ బెదరి
పదరి మెత్తని తలిరాకు బొన్పులందు
బల్లవుల గొగలించిరి పల్లవోష్ఠ
లలతి తెమ్మెర నెమ్మేని యలత దీర్ప. 104

చ. నిలిచిన తేటవెన్నెలల నీడలు చూచుచు గట్టి వెన్నెలన్
జిలుగుమెఱుంగు ముక్కుతుద జించి మెసంగుచు దప్పి గప్పినన్
బలుచని తియ్యవెన్నెలల బానము సేయుచు బ్రేమ డాయుచున్
మెలకువ మించనయ్యెడ రమించ దొడంగె జకోరదంపతుల్. 105

క. ఇమ్మాడ్కి జనానందక
రమ్మగ వెన్నెలలు గాయ రంభోర్వసులున్
గుమ్మెత గుడారములకడ
ఘుమ్మను కపురంబు జగతి గూర్చుండి తగన్. 106

గీ. దండియలు మీటి రహి [1]గౌణదండి చెలగ
నింద్రుమీదటి పదము లెన్నేని వింత
వర్ణములఁ బాడి యుత్పలవాసితంబు
లైన గంధోదములు గ్రోలి హాళి దేలి. 107

ఉ. చొక్కుచు నచ్చటన్ మదముసొంపున సోలుచునుండి [2]యెంతయున్
జక్కని పైడితీవపని చప్పరమంచములన్ వసించి రిం
పెక్కగ నూడిగంపు జెలు లివ్వలనవ్వల గంకణధ్వనుల్
పిక్కటిలంగ దాళగతి లీలలు హత్తి పదంబు లొత్తగన్. 108

సూర్యోదయ వర్ణనము

సీ. ఇటు లవ్వధూటులు పటగృహంబులలోన
బవళించి మౌనితపంబు జెఱుప
నెద్ది యుపాయంబొ యద్దివ్యసభయందు
మనలకు గీర్తి గల్గునొకొ ? యింక

---

1 రహిగానదంతిచెలగ_ఆ. 2 యంతటన్_ఆ.

నని పల్కఁ జొక్కింత కనుమూసిరో మాయ
కో [1]యంతలోనె తూర్పునను వేఁగుఁ
జుక్క గన్పించె నల్దిక్కులు [2]దెలుపెక్కె
నరుణోదయంబయ్యె నిరులు విరిసెఁ

గీ. గుక్కుటంబులు కొక్కొరొకో యటంచు
బ్రమోసెఁ బక్షుల కలకలంబులు సెలంగె
వనజములు మెల్ల ముకుళభావములు వదలెఁ
గదలెఁ దమ జోడుగూడి జక్కవలు వేడ్క. 109

క. ఉదయించె సూర్యుఁ డంతట
నుదయాహార్యంబు నెల్ల నుత్రసహస్రా
భ్యుదితారుణరుచి మేలిమి
యుదిరి పసిఁడికొండ పగిది నుండన్ జేయన్. 110

వ. ఆ సమయంబున, 111

క. ఉప్పవడంబై వేలుపు
కప్పురగంధులను వేడ్కఁ గై సేయుచు నేఁ
డప్పరమమౌని యుండెడు
చొప్పరయుద మనుచు నడచుచును దమలోనన్. 112

క. గ్రక్కునఁ జనరా దచటికిఁ
జిక్కఁగ గుసుమాపచయమిషంబున సొంపుల్
నిక్కంగఁ బోయి యతనిన్
జొక్కింతము మౌను లింత [3]సోకోర్వరు సూ. 113

క. అని పల్కుచుండ నంతకు
మునుపె వసంతుండు పికసమూహము వొగడన్
మనసిజుఁడు నెగడ మలయుప
వనసహితుండగుచు నచటి వనముల నిల్చెన్. 114

---

1 యంతటనె_ఆ. 2 దెలుపెక్క_ఆ. 3 సులభులీతలఁపన్_ఆ.

వసంత వర్ణనము

సీ. మోదుగుల్ చిగురించె గేదగుల్ నన లొత్తె
గురువిందలును గలిగొట్లు బూచె
మలియల్ కొనసాగె మొల మొగలుపెచె
మావులు గ్రోవులు [1]దావులెసగ
బొగడ పుప్పొడి రాల్చె బొన్న [2]తేటుల బొల్చె
నిమ్మయు గోగు దేనియలు గురిసె
సంపెగ ల్వికసించె జాజుల్ మదాళించె
గోరంట తిలకంబు గుత్తు లెత్తె

గీ. వావిలియు బ్రేంకణంబును వంజులంబు
గడిమిచెట్టులు నలరె నప్పుడు వసంత
సన్నిధి విశేషమున వనస్థలమునందు
భువియు దివియును ఘుమ్మని పొదలుచుండ. 115

వ. ఇవ్విధంబున వసంతంబు శుకపికశిలీముఖముఖరితాఖిలదిగంతం
బగుచు విజృంభించుచునుండ. 116

ఉ. చందురుకావి పావడల జాజు పిఱుందుల జిందు ద్రొక్కగా
గందు పిసాళి సాలియలు గట్టి కదంబపు బూత తావికిం
జెందిన తేటి దాటులన జెన్నగు కీలుజడల్ నటింప నా
సుందరు లందఱున్ వనము సొచ్చి చలన్మణినూపురంబుగన్. 117

ఉ. కేరుచు నవ్యధూమణులు కేలివనిన్ విహరించి [3]రొండొరున్
[4]జీఱుచు గన్నె గేదగుల [5]జెల్వగు పూబొదరిండ్లు వేడుకన్
దూరుచు రాని నెచ్చెలుల దూఱుచు గమ్మనిపువ్వు [6]లొళ్ళలో
గూరుచు సారసౌరభము గూరుచు చల్లని గాడ్పు గోరుచున్. 118

---

1 దావినెసగె—ఆ. 2 తేటల—ఆ. 3 కొందఱిం—ఆ. 4 జేరుచు—ఆ. 5 జీరుచు—ఆ.
6 తొళ్ళలో—ఆ.

పుష్పావచయము

రగడ: నిచ్చ నిచ్చగ నలరు దండలు నిండ నిండ ననుంగు జెలులకు
విచ్చ విచ్చన విడి విరుల్ గురువింద [1]విందలరించె నలులకు
గలికి కలికి లతలను దుమ్మెద గంతు గంతులు చూడు మాటికి
జిలుక చిలుకలకొల్కి పలుకుల జిక్కి జిక్కిల బెట్ట నేటికి
గంతు కంతుకము లనఁదగు నిదిగాదె గాదెకు మిగులు గుత్తువె
యింతి యింతియకాదు నీ మది నించ నించఁగ [2]బూచె దెత్తువె
చెలియ చెలియల నీకు నేనన [3]జీర జీఱఁగ దివిచి వత్తురె
చిలుప చిలుప మరందరసములఁ [4]జెట్ట చెట్ట విదల్చి మెత్తురె(?)
కన్నె కన్నెఱఁజేయనేటికి [5]గాన గానవె మల్లెమొగడలు
నన్ను నన్నున నీకు దగునటె నవ్వ నవ్వల లేవె పొగడలు
మోదు మోదుగు పువ్వు [6]దెచ్చెను మున్న [7]మున్నరకైన ముచ్చిరి
లేదులే దుండగము దీనికి లేమ లేమఱుపాట వచ్చిరి
దాడి దాడిమములకుఁ బెట్టెను తరుణి తరుణిమగర్వ మెంతన
నీడ నీడలు నిండెఁ బ్రేమము నిక్క నిక్కుడ నిల్ల మింతన
కంటె కంటె యెనర్చు నిది శుభకాంతి కాంతికి లతికజాతికి
నంటు నంటునఁ బుప్పొడుల నది నాన నానఁగఁజేసె నాతికిఁ
హాళి హాళి లికుచంబు లంటిన [8]నాలి నాలితనాన దిట్టెదు
బాళి బాలిక [9]పూవు లిడకే పల్మఁ బల్మరుఁ గోపు కట్టెదు
కలికి కలి[10]కచ యీసు నెమ్మదిఁ గ్రమ్మఁ గ్రమ్మఱి వాదు వెట్టకు
దళము దళముగ [11]రాలినది పొదదండ దండము నీకు మెట్టకు
మిప్ప యిప్పటి కింపు నింపెడు నిందు నిందునిభాస్య నిల్లమె
యప్ప యిప్పరువంపుమొగ్గల యాస యాసతివల్లఁ దెల్లమె
చామ చామనమేని యాచెలి జడను జడనుపడంగ నేసెను
[12]రామ రా మకరందఘనసుమరాజి రాజిల నదియ కోసెను

---

1 విందొనరించె_ఆ. 2 జూచె_ఆ. 3 జిరజిరఁగదిలివత్తులె_ఆ. 4 జెట్టచెట్టలవిద్య మెత్తురె_ఆ. 5 గానఁగా నవమల్లి మొగడలు_ఆ. 6 రెచ్చెను_ఆ. 7 మున్నరకైక_ఆ. 8 నాతినాతితనాన దిట్టెదు_ఆ. 9 పువ్వులేదని_ఆ. 10 కుచ_ఆ. 11 రాతిసరి_ఆ. 12 రామరామమరంద_ఆ.

మాది మాదిఫలంబు తగ దిటు మలయ మలయజగంధి ముందఱ
*(మీదు మీదు విరుల్ చనుండను మేలుమేలని వారి ముందఱ)
నవల ననలసగతులఁ గోసి చనంగ నంగన యిపుడు వచ్చెను
మనము మనమున నెపుడు నీచెలి మాటమాటగ [1]నిపుడు హెచ్చెను
చాలు [2]చాలుగఁ గంటి మీరల సరస సరసము లాడఁగూడదు
మేలుమేలు పడెన్ లతాంతము మీఁద మీఁదటి యెత్తు చూడదు
లలన లల [3]నవపుష్పగుచ్ఛలలామ [4]లామజ్జిగము గంటిరె
యలికి యలికి లతాంగి క్రొవ్విరి నంట నంట పొసంగ వింటిరె
వామ వామగతిం [5]జనా కిరువంక వంకలు చాలు నిచ్చట (?)
నేమ యేమనవచ్చు నెచ్చెలి కీర కీరము నియ్య ముచ్చట
*(వ్రాలి వ్రాలిటువల్క.....వంక వంకలు చూడు మింతలు)
రాల రాలఁగ [6]రువ్వి విరి సిగ రాఁగ రాఁ గతమేమి యింతలు
*(సరసి సరసితహంసముల కీచకిల్క చక్కిలిగింత గొలిపెడు
తరలతర లలితోర్మివాతవితతి తత్తిన్ సరివెచ్చఁ దెలిపెడు
.....లిక లెల్లను వేగి వేగిరమట్లు గోసిరి
వారువా రుత్కళిక మించఁగ వన్య వన్యంతరము డాసిరి)
యరసి యర సికతాతటస్థలియంద యందఱు వలయుఁ జేరఁగ
సరసి సరసిజములను గొనుఁడు వసంత సంతతకేళి మీఱఁగ. 119

క. అని వనిలో విహరింపుచుఁ
జనిచని చంద్రముఖి లిష్టసఖి తిరుగడలన్
గని మని కొలువఁగ నట య
మ్మునియునికికి నేఁగి యతని ముందఱ వేడ్కన్. 120

ఉ. నీయ క్రొన్నెనల్ వసిమిఁ దియ్యని తియ్యని పండ్లు చాలగాఁ
గానుకగాఁగ నించి పదకంజములన్ ప్రణమిల్లి లేచి యో
మౌనివరేణ్య పుణ్యమహిమన్ మిము గన్గొనఁగల్గె సత్కృపా
నూనకటాక్షవీక్షణము నూనఁగఁజేయము మమ్ము నిత్తఱిన్. 121

---

* పూర్వముద్రణమున లేదు. 1 నిటులు_ఆ. 2 చాలున_ఆ. 3 వద_ఆ. 4 లామజ్జిక లంటిరె-తా. 5 జెనకియిరువంకవంకటు చూడువింతలు-ఆ. 6 రుల్వెలివిరిసిగ_ఆ.

క. అని పలికి యత డొకింతయు
గను డెఱవక పలుకకున్న గని యందఱు నె
మ్మనమున నచ్చెరువందుచు
మును పెన్న డు గాన మిట్టి మని జగములలోన్. 122

క. గట్టిగను మూగదయ్యము
వట్టినదో కాక చెట్టొ బలఁతాచట్టో
యిట్టుల మన మిందఱమున్
జుట్టుం బిలువఁగ నొకింత చూడక[1]యుండెన్. 123

సీ. హరినీలములతోడ సరిసీటు పచరించు
కప్పుదేరెడు నునుగొప్పు చొప్పు
మీఱేరుపడి మంచి కోఱేరువెట్టిన
మురువు చూపట్టెడు ముక్కు పెక్కు
పాలుగారుచు జంద్రు మేలు[2]గానఁగ నొప్పు
మోహనంబగు నగుమోము గోము
వాటమౌ రత్నకవాటమౌ నిదియన
జాల శోభిలెడి వక్షంబు డంబు

గీ. తఱుకుబంగరు ముప్పిరి తఱిటువోలె
నున్నయది మేను చూడంగ మున్నితండు
విటుఁడయి చరించి కొన్నాళ్ళవెనుక దపసి
యయ్యె గాకిట్టి యంద మెంతైన గలదె ! 124

క. కనమే [3]బీరనరాల్ వా
రిన పచ్చని యొడలు జేగుఱించిన జడలున్
బెనువంక మెడలుగల య
[4]మ్మునిజడులన్ సొంపులేడ ముల్లోకములన్. 125

---

1 యున్నే-ఆ. 2 గానఁగఁజేసి-తా. 3 బీరననల్వారిన-ఆ. 4 మ్మునిజటులయిన్ సొంపు లెడల-ఆ.

క. యువతుల సంగతులం గల
చవు లెఱుఁగఁడు పుట్టుమొదలు సత్యముగాదే
నవలాల [1]చూపువలలన్
దవుఁనివాఁడుం గలాఁడె ధైర్యముతోడన్. 126

వ. అని యందఱు నన్నివిధంబులం బలుకుచుండ రంభ యిట్లనియె. 127

రంభోర్వసుల నాట్యము

క. మద్దెల సద్దున నీతని
నిద్దుర [2]మంపెల్లఁ బోవ నేర్పు మెఱయ నే
నిద్దముగ దేశిఁ గొనియెప
నొద్దికగా నుండుఁ డనుచు నొనరిచి [3]సఖులన్. 128

క. బంగరుకాసెయు ముతెపు
రంగుల చనుకట్టుఁ బూని రంభ మిగుల మై
సింగారము పెలయఁగ ముని
పుంగవు నెదుటన్ మెఱుంగు పోలిక నిలిచెన్. 129

క. నిలిచి యటు నడచి పుష్పాం
జలి చేసి యసంయుతములు సంయుతహస్తం
బులు చూపి పసి ది గజెలఁ
జెలఁగెడు చరణములు రవళి సేయుచు వేడ్కన్. 130

సీ. తరుణీమణి యొక రు తంబురా మొరయింప
వెలఁది యొక్కతె ముఖవీణె యూఁద
సరసిజాక్షి యొక ర్తు స్వరమండలము [4]వాఁచ
బోటి యొక్కతె దండె మీటి పాడ

---

1 చూపదలలన్—ఆ. 2 మబ్బెల్లఁ—ఆ. 3 సరసన్—తా. 4 వాయఁ—తా.

విమలాంగి యొక్కర్తు వీణియ వలికించ
గలికి యొక్కతె యుపాంగంబు వూనఁ
గిసలాధర యొకర్తు కిన్నర [1]మీటంగ
లోలలోచన యొర్తు తాళ మొత్త

గీ. మఱియుఁ గొందఱు సుదతులు మద్దెలయును
[2]నావజము మొదలైన వాద్యములు పట్టి
శ్రుతులు ఘుమ్మని [3]హవణించ నతివ దేశి
నృత్తవైఖరి చూపె మునీంద్రు నెదుట. 131

ఆ. వె. ఇటుల మిగులనేర్పు ఘటియిల్లఁ జూపిన
నృత్తగీతవాద్యనిపుణమార్గ
పటిమ చెవిటి మ్రోలఁ బాడిన సంకునా
ఫలము లేకపోవఁ బదరి రంభ. 132

సీ. ఒక కోపు చాలదే ఋకవామదేవుల
కైనఁ దపంబు వాయంగఁజేయ
నొకచూపు చాలదే సకల దేవతలను
మోహమహాంబుధి మునుఁగఁజేయ
నొక పాట చాలదే యుర్విలో శైలసం
ఘములు నీరుగఁ గరుఁగంగఁజేయ
నొక మాట చాలదే యుల్లోలకల్లోల
ముగఁ దేనె వంకలు నిగుడఁజేయ

గీ. బూని యిటువంటి బిరుదుకోపులుమ బెఱకుఁ
జూపులును వింతపాటలు సొగసుమాట
లు రహి నెన్ని [4]చూపిన మది గరఁగదయ్యె
దయ్య మేమని పుట్టించెనయ్య వీని. 133

---

1 మొరయింప—తా. 2 నాదజము—ఆ. 3 హవణించె—ఆ. 4 చూపినను మఱుల్గొలువదయ్యె—తా.

వ. అని మఱియు ననేక ప్రకారంబుల బలుకుచు [1]దన నటన చాతుర్యంబున [2]నతని ధైర్యంబును దన విలాసభావంబున [3]నతని జడభావంబును దేజస్తిమిరసంపర్కంబునుంబోలె [4]నొక్కింతయుం బొందువడకయున్న దెందంబునం గలంగుచు, 134

ఆ. వె. చిన్నబోయి రంభ చెక్కుట జేయిడి
యున్న జూచి యంత నూర్వశియును
నే నొకింతతడవు గానంబుచే మౌని
మనసు గరతుననుచు ననుచు వేడ్క. 135

చ. సరిగ మెఱుంగు [5]చంటికుబుసంబున జన్నవ పిక్కటిల్ల మే
ల్తరమగు [6]కావిపింజియ పదంబుల జిందులు ద్రొక్క బచ్చక
ప్పురమున హెచ్చు కుంకుమపు బూత సుగంధము చోడుముట్ట గ్రొ
వ్విరి సరులన్ సిరుల్దొలకు వేణి చలింపగ వచ్చి యచ్చటన్. 136

క. ముని కట్టెదుర నొయ్యారము
దనరగ గూర్చుండి యొక్క తరుణీమణి గ
న్గొని వీణియ దెమ్మని చ
క్కనిపలుకుల దేనెలొలుకగా బలుకుటయున్. 137

వీణావాదనము

సీ. తళుకు నీలపుటద్దములువోలె నీడలు
గానంగదగు గుబ్బకాయ లమర
రతనాల పూసల రాజిల్లెడు సిరాజి
పగడంపుమెట్టులు జిగిదొలంక

---

1 దమ 2 వతిధైర్యంబును-ఆ. 3 వతిజడభావంబును-ఆ. 4 నొక్కింతియలం-ఆ.
5 జంటకుబుసంబున-ఆ. 6 సాళి.....కా. 7 వటింపగ-తా.

బచురరాగలతాంకురములు ప్రాఁకినలీల
మెఱుఁగారు తంత్రులు మీటుచూప
ఘుమఘుమధ్వని మించు [1]క్రోవినా నపరంజి
కళుకుల యనుసుల [2]యొళుకు దనర

గీ. [3]జీవరత్నంపు మేరువు చికిలి కెంపు
బిరడలు గరుడపచ్చల కరివె ఁని
వ్రాత హొంబట్టు గవిసెన రాణఁ దనరు
వీణె యొకయింతి నిలిపెను వెలఁది యెదుట. 138

వ. ఇట్లు తెచ్చిన విపంచికి నమస్కరించి పాణియుగంబునం గైకొని. 139

సీ. గవిసెన సడలించి కరపంకజద్యుతి
గడలుకోఁ జీని [4]పావడను దుడిచి
బలితంపుమెఱుఁగు గుబ్బలమీఁదఁ జేర్చి ఘు
మ్మన నఖంబుల శ్రుతులంటి మీటి
జవ్వాదిఁ బదనిచ్చి సారణు ల్సారించి
సరసత్ర బిరడలు చక్కనొత్తి
మంద్రమధ్యమతారమహిమ మీటంగఁ ద్రి
[5]స్థానంబులును ముట్టి తాళగతుల

గీ. నతులకంకణరుణరుణత్కృతులు సెలఁగ
మాయురేయన రాగముల్ తాయములును
గీతములు ప్రబంధములు రక్తి గనుపింప
వీణె [6]మీటెను నానీలవేణి యపుడు. 140

మ. లలనారత్నము గానమాధురికి శైలంబు ల్గరంగెన్ మృగం
బులు మేపు ల్విడి చూచుచుండె నచలన్మద్గాగ్రకర్ణంబులై
చెలఁగెన్ బక్షిగణంబు ప్రేమోడులు చిగిర్చెన్ మౌని డెందంబు ని
శ్చలభావంబున నంతకంతకుఁ గడున్ [7]సంధించెఁ గాఠిన్యమున్. 141

---

1 క్రోవ్వినఁ-ఆ. 2 యొళుగు-తా. 3 జీవదంతంపు-తా. 4 పావడలు-ఆ.
5 స్థానకంబులు-తా. 6 వినుపించె-తా. 7 సాధించె ఖైరాగ్యమున్-తా.

క. అది గని యూర్వశి నవ్వుచు
నదిరా మది తొయివంటి దనియెడు పలుకుల్
జెదరె నుపమాన మొక్కటి
వెదకవలయు వీని మదికి విశ్వములోనన్. 142

శా. పొరా రాగము దాపురే యొదుగు తాయంబుల్ బళీ స్థాయిసం
చారీ[1]ప్రాప్తులు లెస్స కంపితము [2]మైచాగోహో మేలమ్మ య
య్యారే మీటు [3]కులంబు పాట దగు నాహా రక్తి యంచున్ సభా
స్తారు ల్లేరిట మెచ్చ నీజడుఁడు మెచ్చన్నేర్చునే గానమున్. 143

క. అని పొక్కి పలికి రంభం
గనుఁకొని మన తగవు దీర్చెఁగా మునితపమే
ఘనుల తపంబులు చెఱుపం
బనిచిన నిఁక జనఁగవలదు పదివేలైనన్. 144

రంభోర్వసుల తిరోగమనము

క. అప్పయుఁ జెల్లెలుబలె మన
మెప్పుడు నిఁకఁ గూడియుంద మిద్దఱమును సొం
పొప్పనని వారు పాఱియ
మప్పుడ యెత్తి వడి నరిగి రమరావతికిన్. 145

వ. ఇవ్విధంబున రంభోర్వసులు దమ యఖర్వగర్వాంధకారం
బమ్మునిలోకబాంధవు తేజఃప్రభావంబున దూరంబగుటయు
నిర్విణ్ణహృదయలై సుపర్వరాజధానికిం జనిన యనంతరంబ
యనంతశాంతగుణమణి[4]ఖనిప్రభూతతపోధనుండగు నా ఘనుం
డచ్చటికి నాయచ్చర మచ్చెకంటులు వచ్చుట పోవుట లెఱుంగక
యథంగధ్యాననిష్ఠాగరిష్ఠుండై చెలంగుచుండ. 146

---

1 ప్రాపులు_ఆ. 2 మరూఢాలుమేలమ్మ_తా. 3 కొలంబుపాడఁదగు_ఆ.
4 ఘనీభూత_ఆ.

సీ. సంచార మాచెంత నించుకంతయు లేమిఁ
జెదలు బ్రువ్వులు నేల మెదలఁ దొడఁగెఁ
జెదలుబ్రువ్వు లతనిఁ బొదుగఁ బుట్టలు వెట్టెఁ
బుట్టకోవులలోనఁ బుట్టెఁ జెట్లు
[1]చెట్లవంటనె ప్రవేశించి నాల్కలు గ్రోయు
[2]పెనుబాములనఁ దీఁగె లెనయఁ బెనఁగెఁ
దీఁగె లతంతటఁ దిరిగి గూడులు [3]గట్టి
గూడులలోనఁ బిఱులు నెలంగె

గీ. నంతరాంతరములయందు దంతిసింహ
శరభశార్దూల సంఘంబు లిరవుకొనియెఁ
బార్థివకళేబరంబులోపల [4]వెలుంగు
నంతరాత్మయుఁబలె నతఁ డందు నుండె. 147

సప్తర్షుల పునరాగమనము

క. అట సప్తర్షులు హిమవ
త్తటకవినోదములు సూచి క్రమ్మరి తమసా
తటమునకు వచ్చి యచ్చట
నటునిటుఁ గనుగొనుచు వారలందఱుఁ దమలోన్. 148

ఉ. ఋష్టవనంబు మున్నిచటఁ జూడఁగ నేఁడిదె వింతవింతలై
పుష్కరిణీరసోర్మికణ పూరితశీతలవాతపోతకా
విష్కృతపుష్పనిష్పతదవేల రసాలమరందకందళీ
[5]పుష్టిల నిర్ఝరుల్ మిగులఁ బొల్పు[6]వహించె మనోహరంబులై. 149

---

1 చెట్లయందే_ఆ, 2 పెనుబాములను దీగెలను బెనంగె_ఆ 3 గట్టి-ఆ.
వెలంగు_తా. 5 పుష్కర-ఆ. 6 వహించఁగ వంచితంబుగన్_తా.

సీ. ముందు కోరెందలే కందు [1]మెందును నిందు
నల్లానేరెడు లెన్ని యల్లుకొనియె
[2]మున్ను సన్నపుటీత [3]మొద్దులీచెంగట
సురపొన్న [4]గున్నలు జొంపమయ్యె
దొలి యంతట దంతె దొంతరలీచెంత
[5]దియ్య మామిడు లెన్ని ముయ్యె బెరిగె
మును మున్నేరపు దుమ్మె నునుగుంపు లీవంక
బలువేరుపనసలు బలిసె జాల

గీ. నాలు ఋతువుల పుష్పంబు లలరుచున్న
వెంత వింతలు మనము [6]రెండేడులయ్యె
హిమగిరికి బోయి యింతలో నెన్ని పుట్టె
దేశకాలవిశేషముల్ దెలియవశమె. 150

సీ. పులుమేపులును మాని పులులవీపులు మెట్టి
గునిసియాడెడు లేటికొదుమ లిచట
దమి నీలకంఠకంఠముల హారంబుల
బాగు జూపెడు గోడెనాగు లీడ
సింగపుగూనల జేపట్టి యాడుచు
నున్నవి యేమంగుగున్న లిందు
ముంగిసల్ మూషికంబులు నొక్క దిక్కున
జెల్లాడుచున్నవి చెంతగూడి

గీ. [7]యింత వింత దలంపగ శాంతిమంతు
డెవ్వడో యొక్క యోగి యాయెడ వసించి
తపము సలిపెడుగాబోలు నిపుడు గాక
[8]యుండునే నిట్టి మహిమంబు [9]లొనరు పెట్లు. 151

---

1 మొందునునెండు-ఆ. 2 మొన్న-తా. 3 ముద్దు-ఆ. 4 గుంపముల్-ఆ.
5 దీయుమామిడు లెన్ని మూయవెరిగె-ఆ. 6 నేడేడులయ్యె-ఆ. 7 యెంతవింతలు-తా.
8 యుండెనేనిట్టి-తా. 9 లొనరనిట్లు-తా.

వ. అని పొగడుచు మఱియును 152

క. ఇక్కడఁ గాదే మనలన్
[1]మొక్కపటిచె నొక్క బోయ మును మునుకొని వాఁ
డెక్కడఁ బోయెనో యిపు డనఁ
గ్రక్కున నాకాశవాణి గంభీరముగన్. 153

క. ఈ వల్మీకంబున నదె
శ్రీవల్లభు భక్తసులభు సీతారమణున్
భావింపుచు నున్నాఁడన
గా వారల రాక యెటిఁగి గ్రక్కున నతఁడున్. 154

కిరాతతాపసి వాల్మీకియగుట

శా. ఆ వల్మీకముఁ జించుకొంచు నుదయాహార్యాంతరాళంబునం
దావిర్భావము నొందు భాస్కరుని చాయన్ శోణకోణప్రభా
వ్యావల్గత్కిరణంబులోయన [2]జటాప్రాంతంబు శోభిల్లఁగా
వేవేగన్ జనుదెంచి యమ్మునుల సేవించెన్ ప్రియం[3]బించగన్. 155

క. సేవించి నిలిచి యంజలిఁ
గావించి మునీంద్రులార కరుణాంబుధులా
రా వినుఁడే మీవలననన్
భావనభావంబుఁ జెంది-[4]భావ్యుఁడ నైతిన్. 156

వ. అనిన విని యమ్మునీంద్రు లందఱు నానందంబున, 157

క. ఈజట లీకృష్ణాజిన
మీజపమాలికయు శాంతి యెట్లు గలిగెనో
యీ జగదొంగకు నోహో
శ్రీజాని స్మరణమహిమ చెప్పన్ వశమే. 158

---

1 మొక్కపటిచె-ఆ. 2 జటాప్రాంతంబు-ఆ 3 బిచ్చఁగన్-ఆ.
4 మాన్యుఁడనైతిన్-ఆ

సీ. ధర నెన్ని పుణ్యతీర్థములైన గలుగనీ
రామనామము సరిరావు తలఁప
నిర్మలస్థితి మించు నిధులెల్ల గలుగనీ
రామనామము సరిరావు తలఁప
నానావిధములైన దానముల్ గలుగనీ
రామనామము సరిరావు తలఁప
[1]నతిశయంబగు మహావ్రతములు గలుగనీ
రామనామము సరిరావు తలఁప

గీ. రామనామంబె సారంబు రామభద్ర
రామచంద్ర రఘూద్వహ రామ యనుచు
నసయము జపింపవలయుఁ దక్కినవి[2]యెల్ల
రామనామంబునకు సరిరావు తలఁప. 159

వ. ఇది యంతయు రామనామస్మరణ* (మహిమ)ంబకాని వేఱొక్కటి గా దెట్టి పాపిష్ఠుండైన నిష్పాగరిష్ఠుం డగుచు శ్రీరామస్మరణంబు సేయుం జేయ [3]సకలశోభనంబులు గలుగు. నిస్సంశయంబు వీఁడు పద్మహ్లాదనారద పరాశరవ్యాసపుండరీకాదులలో నొక్కఁడుగాని సామాన్యుండు గాఁడని సన్నుతింపుచు సముచితంబుగా వాని వీడుకొని యధేచ్ఛం జనిరి. వాఁడు నవ్వాల్మీకంబునం బుట్టుకతన వాల్మీకియను నామధేయంబు వహించె. అవ్వాల్మీకి మహాముని యనంతకంత కంతరంగంబున నుప్పొంగు భక్తి విశేషంబున నిరంతరజపశీలుండై యుండె; నంత నతని చిత్తశుద్ధికి మెచ్చి రామభద్రుం డొకనాఁ డతని యగ్రభాగంబున,

160

శ్రీరామచంద్ర సాక్షాత్కారము

సీ. కోర్కులపంట గల్గుటకు వ్రాలెడు మేఘ
మనఁగ విస్ఫీతకాయంబు మెఱయఁ
బ్రణతుల కాయువుల్ వ్రాయు తూలికనాఁగ
వాలికతూ పొక్కకేల నమర

---

1 నతిశయంబుగ-ఆ. 2 యేల-ఆ. 3 సకలభోగంబులు గలుగుట-ఆ.
*పూర్వముద్రణమున లేదు.

హస్తద్వైర్ఘ్యము చూపు ననువున గాంచన
ఘనకార్ముకము భుజాగ్రమున ద్రవేల
నీలాద్రిమేఖల నిండారు నీరెండ
చెలువున బంగారు వలువు దనర

గీ. మహితకరముల జిగి గండమండలమున
దాండవము చూప నుద్దండ పుండరీక
పత్రరుచి హిండనంబుల 1బాలు వెట్టు
క్రాలుగన్నుల గృప యొల్క గానుపించె. 161

సీ. పసిడిగించెంపు దుప్పటికప్పు లోహోహో
కమ్మకస్తురి తిలకమ్ము బళిర
శరచాపములు పూను సరవి యమ్మమ్మ మా
ణిక్యకోటీరంబు నీటువాపు
నిగనిగమను చిన్ననగవు లాహా మణీ
మకరకుండలముల మహిమ మేలు
తళుకుగుంకుమపు గందపుబూత యయ్యారె
హారవల్లికల యొయ్యార మౌర

గీ. 3మించెనన నెంచదగు లీల గాంచి 4మంచి
5మించు జిగిమించు నెమ్మేని మెలత గూడి
చల్లజూపుల గరుణారసంపు జల్లు
జల్లుచును నిల్చె శ్రీరామచంద్రు డెదుట. 162

గీ. జానకీజాని యిట్లు సాక్షాత్కరింప
6నత్తపస్వియు నానందమత్తచిత్త
వృత్తు డగుచును నతుల గావించి లేచి
కరయుగంబును నిటలభాగమున జేర్చి. 163

---

1 బాలువట్టు-తా. 2 వెలయ-తా. 3 మించ-ఆ. 4 సరస-తా. 5 మించి-ఆ. మెఱపు-తా. 6 నత్తపస్వియానందాంబుమత్తచిత్త-తా.

శ్రీరామచంద్రస్తుతి

సీ. జయ దశరథసుధాజలధిరాకాచంద్ర
జయ తాటకాభిధాచటులబాణ
జయ గాధినందనసవన రక్షణదక్ష
జయ సుబాహూత్సాహశమనబాహ
జయ గౌతమాంగనాశాపవిమోచన
జయ కృతానంగజిచ్ఛాపభంగ
జయ భూమికన్యకోపయమలీలాలోల
జయ వాలినిగ్రహాశ్చర్య శౌర్య

గీ. జయ పయోనిధిలంఘనజాంఘికబల
జయ దశాననఖండన చండకాండ
జయ విభీషణపోషణానక్తచిత్త
జయ యయోధ్యాభిషిక్త శ్రీజనకజాప్త. 164

ఉ. శ్రీరఘురామ భానుకులశేఖర మీ పదపద్మసేవ మం
దారనగంబు ముంగిటినిధానము తంగెటిజున్ను కొంగుబం
గారము వేల్పుమానికము కైవసమైనధనంబు చేరువౌ
మేరువు కామధేనువు సమీపసుధాంబుధి మాకు నెప్పుడున్. 165

సీ. కట్టఁ గాలువకడా కల్లోలినీభర్త
చెఱుకుఁ [1]బట్టెముగదా శివుని విల్లు
కలువరేకులజోకగద సప్తసాలముల్
పలుకుటీగియెగదా తలఁప లంక
కందుకంబుగదయ్య దుందుభికాయంబు
కాలగీటినబొమ్మగద యహల్య
సూటికంబముగదా సురవైరిదేహంబు
పెట్టుఁజెట్టుగదా విభీషణుండు

---

1 పండెము—తా.

గీ. తెరపునకు నడ్డమౌ లేఁతతీవఁ ద్రుంచు
కరణిగద కబంధభుజవిఖండనంబు
నీకు నీమహత్త్వంబు వర్ణింపఁ దరమె
ప్రకటగుణసాంద్ర దశరథరామచంద్ర.

వ. అని సన్నుతించిన సంతసించి రామభద్రుండు నిర్ద్రుతాత్పర్యంబున నమ్మునివర్యుని మస్తకంబున హస్తస్పర్శనంబు గావించి యోమునితిలక ! నీ భక్తికి మెచ్చితి. మచ్చరితంబు భవ్యంబగు కావ్యంబుగా నొనరింపుమని యానతిచ్చి చనియె. అంత నవ్వాల్మీకి మహాముని యు నాజానకీవల్లభుని భక్తసులభత్వంబుఁ గొనియాడి [1]సుధాసింధుబంధురతరంగ[2]రింగణోదారధౌరంధర్య మృదుల పదసందర్భ రసగర్భితార్థ చమత్కార [3]పారాయణంబగు రామాయణంబు పక్కాణించె. అట్టి రామాయణంబు సకల లోక ప్రసిద్ధంబగు టెఱుంగుదురేకదా ! ఇంక నేమి వినవలతురని యడిగిన నమ్మునిపుంగవు లందఱు నప్పర్వతుం [4]బూజించి నీవలన నిట్టి పుణ్యకథ [5]వినంగలిగి కృతార్థులమైతిమని సన్నుతింప వెండియుఁ దత్కథావిశేషంబు బ్రశంసించుచుండి రంత. 167

ఉ. శ్రీకరమై తగు నవ్వా
ల్మీకి చరిత్రంబు భక్తి మెఱయఁగ నెపుడున్
జేకొని చదివిన వినినన్
చేకురు వారల కభీష్టచిరశోభనముల్. 168

శా. శ్రీరంగధ్వజమధ్యవింధ్యమరరాజీకోటి కోటీరక్రో
టీరత్నవ్రజనూత్నకాంతినివహా టీకాంఘ్రిపంకేరుహా
క్షీరోదన్వదగార.....
..... 169

---

1 సుధాబిందు_ఆ. 2 రింగణాధారధౌరంధరవిదుషీణీమృదులపద_ఆ.
పారాయణంబుగా___ఆ. 4 బ్రశంసించి___తా. 5 వినఁగలిగె___ఆ.

గద్య

ఇది శ్రీరామచంద్ర సాంద్ర కరుణాకటాక్షలబ్ధసిద్ధసారస్వతవిశేషనిరర్గళ వాగ్వైభవశేష, సరససాహిత్య కళాభోజ, సత్యసంభూషిత ముఖాంభోజ, సకల సామ్రాజ్య ధురేయ, (నిత్య వితీర్ణధారాధేయ) నిరంతరాపాది తామ్రసత్ర సంపోషిత ప్రతి దివస పంచాశత్సహస్ర భూసుర, బహూనావర్తిత మహాదానవైఖానర్తిత కీర్తిభాసుర నిజనామాంకి తాకళంక వస్తు సమగ్ర బహుళాగ్రహార భూషిత చోళధరామండల, నిఖిలభోగ విభవ నిర్జితాఖండల, సాధిత సముద్రాంతర ద్వీప, పరనృపాలసంస్తుత ప్రతాప, నేపాళ భూపాలస్థాపనాచార్య, కర్ణాటరాజ పూజనీయ ధౌరంధర్య, రామసేతు శ్రీరంగ విజయరాఘవపుర కుంభకోణాది దివ్యస్థల ప్రతిష్ఠాపిత రామభద్ర, సర్వజన సంభావిత గాంభీర్యముద్రావినిర్జిత సముద్ర, సదాశ్రితభరణ దీక్షాదక్ష, దక్షిణ సింహాసనాధ్యక్ష, రాజాధిరాజ సన్ను తాసాధారణశౌర్య, దిగంతప్రసిద్ధ తరౌదార్య, సుజ్ఞానజనక, సతత సంసేవిత జనక, పోషిత విద్వత్కవియూథ భువనశోభితగుణసనాథ, బలవత్పరిపంథి గృహీత సామంత మహీకాంత విమోచన శ్లాఘనీయ బాహాబల, మూర్తిమాంబా గర్భశుక్తిముక్తాఫల, చిన చెవ్వయాచ్యుతనృపాలపుత్ర, సజ్జనస్తోత్రపాత్ర, రూపరేఖావిజిత కుసుమ సాయక, సకలధర్మ సంధాయక, రఘునాథనాయక ప్రణీతంబైన వాల్మీకి చరిత్రం బను మహా ప్రబంధమునందు తృతీయాశ్వాసము.

Blank Page

Blank Page



Check List

Book Number	G.V.P010177	Date	23/2/2021
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	CI, 110, 111		
Missing Pages	NO		
Prepared	G. Sorudin	Scanned	K. Kamarul Bahrin
BOOK SIZE	H 8.7 W 5.6	Pages	143